అవధాన శకపురుష
నాగఫణి సహస్ర-శీర్ష

దర్శనమ్
గురుసత్కార
విశిష్ట సంచిక



దర్శనమ్

ప్రచురణ





దర్శనమ్ 21 వ వార్షికోత్సవమ్

దర్శనమ్ TV

దక్షిణామ్నాయ శృంగేరీ శ్రీశారదాపీఠాధీశ్వరులు,జగద్గురు శంకరాచార్య శ్రీశ్రీశ్రీ భారతీతీర్థ మహాసన్నిధానంవారు
జగద్గురు శంకరాచార్య శ్రీశ్రీశ్రీ విధుశేఖరభారతీ సన్నిధానం వారలకు సాష్టాంగ ప్రణామములతో...
జగద్గురువుల పాదరేణువు...మరుమాముల వెంకటరమణశర్మ

అవధానశకపురుష
నాగఫణి సహస్రశీర్ష



దర్శనమ్

గురుసత్కార విశిష్ట సంచిక

అవధానశకపురుష నాగఫణి సహస్రశీర్ష

'దర్శనమ్' గురుసత్కార విశిష్ట సంచిక

'దర్శనమ్'
ఆధ్యాత్మిక వార్తా మాసపత్రిక ప్రత్యేక ప్రచురణ

ముద్రణ : ఆదివారం, 21-12-2025

ప్రచురణ విరాళం : 500

టైప్ సెట్టింగ్ : సమంత గ్రాఫిక్స్
హైదరాబాద్.
సెల్ : 98495 51462

ముద్రణ : సాయి తిరుమల ప్రింటింగ్ ప్రెస్
చిక్కడపల్లి, హైదరాబాద్.

ప్రతులకు : మరుమాముల వేంకటరమణ శర్మ
సంపాదకులు, 'దర్శనమ్'
ఆధ్యాత్మిక వార్తా మాసపత్రిక,
29-105/4/1, శ్రీరామ సిద్ధాంతి భవనం,
న్యూ విద్యానగర్ కాలనీ, నేరేడ్‌మెట్,
సికింద్రాబాద్ - 500 056.
సెల్ : 94410 15469



విషయసూచిక


దర్శనమ్ ప్రస్థానంలో సువర్ణాధ్యాయం	4
అవధాన ప్రతిభాద్యుమణి నాగఫణి	5
అవధాన దీప్తి దిగ్విజయ కీర్తి	12
మండపేట చెఱువు దగ్గర మాడుగుల నాగఫణిశర్మ	19
సరస్వతీ ఉపాసన సారస్వత ఉద్దీపన	23
'పద్మశ్రీ' కారం అవధాన జ్ఞానపీఠం	28
అవధాన సహస్రఫణికి వందన సహస్రం	30
సంగీత, సాహిత్య సమలంకృత విద్వన్మణి నాగఫణి	32
అవధాన కళకు పునర్వైభవం	34
మోద ప్రమోదః ఆనందః	35
మూర్తీభవించిన సారస్వత శిఖరం	36
శ్రీభం ప్రణామాఞ్జలిః	38
మాడుగుల నాగఫణి శర్మగారి జీవనరేఖలు	39
బ్రహ్మశ్రీ డా. మాడుగుల నాగఫణి శర్మ గారి సాహితీ ప్రస్థాన దృశ్యమాలిక	44
వివిధ సందర్భాల్లో బృహత్ ద్విసహస్రావధాని బ్రహ్మశ్రీ మాడుగుల నాగఫణి శర్మ గారిని ప్రస్తుతిస్తూ వివిధ రంగాల ప్రముఖులు పంపిన అభినందన సందేశాలు	79
'దర్శనమ్' 21వ వార్షిక ప్రత్యేక వ్యాసం	114

దర్శనం దర్శనారామ దర్శనం సమదర్శనం
దర్శనం లోక వృత్తాంతాదర్శ దర్శన్యపేక్షితమ్॥
దర్శనాంతర్ముఖ స్పర్శి సద్విమర్శావమర్శనం
దర్శన ప్రతిభాస్థానం జీయాత్ సర్వ నిదర్శనమ్॥

- అష్టకాల నరసింహరామశర్మ

'దర్శనం దర్శితం యేన దర్శితం సర్వదర్శనమ్
దర్శనం శర్మసంధాతృ దర్శనం దైవదర్శనమ్'

- అయాచితం నటేశ్వరశర్మ



యస్యాః కటాక్షో గుణ ఉన్మదానాం
యస్య స్మితం జీవనమాశ్రితానామ్ ।
యస్యాశ్చ యస్యేహ చ యుగ్మమీడే
శ్రీ భారతీతీర్థ పదాధి రూఢమ్ ॥

వేదాంతానుపబోధయన్ తదనుగాన్ శిష్యాన్ సముత్సాహయన్
వాక్యార్థంశ్చ విచారయన్ పరిణతాన్ తాన్ కోవిదాన్ మండయన్।
అగ్నీంస్తాననుపాలయన్ గృహవతస్తద్యాజినః పోషయన్
శృంగేరీశిఖరే వరే విజయతే శ్రీభారతీతీర్థవాన్ ॥

శా॥ ప్రౌఢో వామన దీప్తమూర్తి రథవా, శంభుర్యువా, శారదా
పుంరూపే వరవర్ణినీ చలతి వా, బ్రహ్మే స వై కోముఖః।
ఇత్థం తర్క వితర్కభాషణపరా విద్వజ్జనా భూతలే
తస్మిన్ శ్రీవిధుశేఖరే చరతి భూపద్మే శివే సుందరే ॥

ఉ॥ భారతమెల్ల వారి పదపద్మములందు పరీమళించగా
కీరితి విశ్వమెల్ల గమనించిన వెన్నెల తేరుగా మహా
శ్రీరమణీయమైన విధుశేఖరభారతిగా జగద్గురూ
త్తారిత ధర్మయాత్ర శతధా విజయించె "జనాభగమ్యమై"

దర్శనమ్ ప్రస్థానంలో సువర్ణాధ్యాయం

బ్రహ్మశ్రీ మాడుగుల నాగఫణి శర్మ గారు నిలువెత్తుకవి – అక్షరమైన అవధాన పుంభావ సరస్వతి. నిత్యసత్యమై వెలిగే ప్రతిభారవి. భాషలో, భావంలో, వేషధారణలో భావితరాలకు ఆదర్శంగా నిలిచే మహాకవి.

వెల్లువగోదావరికి దీటైన స్వచ్ఛమైన తెలుగు వెలుగులు విరజిమ్మే ఆశుపద్యం ఆకృతి దాల్చితే అది నాగఫణీంద్రుల కృతి.

శివజటాజూటం నుంచి అభంగతరంగిత వియద్ధునీ రసరాగరంజితమయిన సంస్కృత శ్లోకానికి ప్రాణంపోస్తే అది నాగఫణీంద్రుల హృదయం.

మసకబారిపోతున్న తెలుగు భాషకు మళ్లీ ప్రాభవం కలిగించేందుకు, తరతరాల తెలుగు పద్యానికి తరగని వన్నెచిన్నెలు దిద్దేందుకు ఏ గంధర్వుడో ఈరూపంలో దివినుండి భువికి దిగివచ్చాడేమో!! ఆయన భావనలో, భాషణంలో సమ్మోహక శక్తిగా భాషామతల్లి లాస్యం చేస్తుంది.

ఆయనస్వరంలో అమృత రసధారలు పద్యాలై, శ్లోకాలై పరవళ్ళుతొక్కుతాయి.

ఆయన కవనంలో నవనవోన్మేష జలతరంగిణులు రాగరాగిణులై నినదిస్తాయి.

ఆయన పాట, మాట, పద్యం, శ్లోకం వాగీశ్వరికి నిత్యనైవేద్యం. ఆయనహృదయమే అపురూప ఛందస్సుద్మము.

అపర శుకముఖీనమై మంత్రముగ్ధంగా సాగే శర్మ గారి అవధానం సదస్యులకు సాక్షాత్తుగా సరస్వతీ సన్నిధానం. మధురవాగ్మిగా, వాగ్గేయకారునిగా, సంస్కృతాంధ్ర భాషల్లో బృహద్విసహస్రావధానిగా, "విశ్వభారత" మహా కావ్య సంధాతగా, అవధాన సరస్వతీ పీఠాధీశ్వరులుగా, తెలుగు అధికార భాషా సంఘం పూర్వాధ్యక్షులుగా వాగీశ్వరీ సేవలో నిరంతరం నిరంతరాయంగా పరిశ్రమిస్తున్న వ్యాయ తపస్సిద్ధుడైన, పద్మశ్రీ పురస్కృతుడైన బ్రహ్మ శ్రీ మాడుగుల నాగఫణి శర్మ గారికి దర్శనమ్ ఆధ్యాత్మిక వార్తా మాసపత్రిక ఇరవై ఒకటవ వార్షికోత్సవంలో సభక్తికంగా, సప్రశ్రయంగా సమర్పించుకుంటున్న గురువందనం సందర్భంగా ఈ ప్రత్యేక సంచిక. శర్మ గారి బహుముఖీన వైదుష్యానికి అర్పించిన వైజయంతిక.



మరుమాముల వెంకటరమణశర్మ
సంపాదకులు దర్శనమ్

అవధాన ప్రతిభాద్యుమణి నాగఫణి

దర్శనమ్ గురుసత్కారం సందర్భాన అక్షరార్చన



మాడుగుల నాగఫణి శర్మ... ఆధునిక తెలుగు సాహిత్యంలో వీరి స్థానం ఎంతో విశిష్టత గలది. జగమెరిగిన విద్వత్కవి, ప్రతిభా రవి, ఆధునిక యుగానికి అవధాన వైతాళికుడు. వెల్లువ గోదావరికి దీటైన స్వచ్ఛమైన తెలుగు వెలుగులు విరజిమ్ముతుంది ఆయన ఆశుపద్యం. శివజటాజూటం నుంచి అభంగతరంగిత వియద్ధునీ రసరాగరంజితం ఆయన సంస్కృత శ్లోకం.

ఆయన స్వరంలో అమృత రసధారలు పొంగులెత్తుతాయి. ఆయన కవనంలో నవనవోన్మేష జలతరంగిణులు రాగరాగిణులౌతాయి. ఆయన పాట, మాట సహృదయ సమ్మోహనాస్త్రం. పద్యం, గేయం, శ్లోకం వాగీశ్వరికి నిత్యనైవేద్యం. ఛందస్సుందరంగా మంత్రముగ్ధంగా సాగే అవధానం సదస్యులకు సాక్షాత్తుగా సరస్వతీ సన్నిధానం. మధురవాగ్మిగా, వాగ్గేయకారునిగా, సంస్కృతాంధ్ర భాషల్లో బృహద్ద్విసహస్రావధానిగా, విశ్వభారత మహా కావ్య సంధాతగా, అవధాన సరస్వతీ పీఠం వ్యవస్థాపకులుగా, తెలుగు అధికార భాషా సంఘం పూర్వాధ్యక్షులుగా భాషామతల్లి సేవలో నిరంతరం నిరంతరాయంగా పరిశ్రమిస్తున్న వాఙ్మయ తపస్సిద్ధుడైన, పద్మశ్రీ పురస్కృతుడైన బ్రహ్మశ్రీ మాడుగుల నాగఫణి శర్మ గారికి డిసెంబర్ 21, ఆదివారం దర్శనమ్ ఆధ్యాత్మిక వార్తా మాసపత్రిక ఇరవై ఒకటవ వార్షికోత్సవంలో సభక్తికంగా, సప్రశ్రయంగా సమర్పించుకుంటున్న 'గురుసత్కారం' సందర్భంగా ఈ విశిష్ట సంచికలో అక్షరార్చన.

మాడుగుల నాగఫణిశర్మ. పేరులోని ఈ పది అక్షరాలూ లక్షల అక్షరాలతో సమానాలు. 1959 జూన్ 8. ఇందులో ఉన్న ఐదు అంకెలూ అసంఖ్యాక శక్తి సమన్వితాలు. కడవకొలనులో పుట్టిన ఆయన ఖండాంతర ప్రశస్తి అందుకున్నారు. తిరుపతి, విశాఖ, మైసూరుల్లో చదువులు. ఢిల్లీ నుంచి సంస్కృత సంస్థాన పట్టా. రాష్ట్రీయ సంస్కృత విద్యాపీఠం సంస్థకు సిద్ధాంత గ్రంథ సమర్పణ. కడపలో సంస్కృత బోధన. ఆ తర్వాత తిరుమల-తిరుపతి దేవస్థానం వారి ధర్మ ప్రచార పరిషత్ బాధ్యత.

అవధానం మొదట చేసినపుడు తన వయసు 14. మరో నాలుగేళ్లకే శతావధానం. దరిదాపు ఒకటిన్నర దశాబ్దం పాటు అవధాన సామ్రాజ్యమంతా ఆయనదే! అనేకానేక పరంపరలతో రెండేళ్ల క్రితమే స్వర్ణోత్సవ వైభవ ప్రాభవం.

మాట, పాట, బాట... ఆసాంతం విలక్షణం. చేసిన రచనలు, పాడిన పద్యాలు/శ్లోకాలు/పాటలు/ సాగించిన ప్రవచనాలు/ అందుకున్న బిరుదులు లెక్కకు మిక్కిలి. వాటి పఠనం, శ్రవణం, మననం, సమీక్షణం, వరస బెట్టి జోడించడం కూడా మనకు రోజుల తరబడి పని!

భాగ్యనగరంలోని 'అవధాన సరస్వతీ పీఠం' ఆయన కలల పంట. మూడు దశాబ్దాలుగా నిత్య నిరంతర సారస్వత సేవా వాహిని. భారతీయత, సంప్రదాయ రీతుల ప్రాచుర్య కేంద్రం. ఆ ధార్మికత, ఆధ్యాత్మికత, సనాతనతత్వ సంపద ఎందరెందరికో కనువిందు, వీనులకు పసందు. ప్రాంగణంలోనే సరస్వతీ మాత మందిరం. ఇక్కడే బాలల బంగరు భవితకు బీజాక్షర లేఖనం. అక్షరాభ్యాస క్రియల నిర్వాహకత్వం.

వ్యాఖ్యాతగా అనంత ఖ్యాతి. ఉదాహరణకు : ధూర్జటికృత శ్రీకాళహస్తీశ్వర శతకానికి సువర్ణముఖీ వ్యాఖ్యా సహిత రచనం. 'సమర్పణమ్' అంటూ తండ్రికి అంకితం చేసిన సందర్భంగా శర్మగారి పదలాలిత్యం...

'తానేర్చిన వేదశాస్త్రాది బహువిద్యా వైశద్యమును
సంగీత సాహిత్యాది సకల కళాభిజ్ఞతను
సర్వేశ్వరాంకితము చేసి, అపర ధూర్జటిగా
ఐహికాముష్మికములను పండించుకొని...'

అంటూ పితృదేవులు నాగభూషణ శర్మ చరణ కమలములకు అక్షరాశ్రుతర్పణం అర్పించారు మాడుగుల వారు.

'సమర్చనమ్' పేరిట తన గురువులు, ప్రగతి గీతా ప్రవక్త నండూరి రామకృష్ణమాచార్యుల పాదపద్మములకు సభక్తిక



నమస్సుమాంజలి సమర్పించారు. తన ఆ రచనకు కారకులు, ప్రేరకులు నండూరివారేనని కృతజ్ఞతలందించారు.

ఇదే కృతికి ఆశీస్సులిచ్చిన దివాకర్ల వేంకటావధాని మాటల్లో-

'వారింకను పెక్కు పద్య గద్య విమర్శ గ్రంథములు రచించి, ఆంధ్ర భాషా యోషకభినవాలంకృతులు చేకూర్తురని ఆశించుచున్నాను.'

(ఈ శుభాశీస్సు సందర్భం నాలుగు దశాబ్దాల కిందటిది)

వ్యాఖ్యాత అవధాని కాబట్టి, వ్యాఖ్యానం సావధానంగా సాగిందన్నది మరో ప్రశంస.

వేరొక ప్రత్యేకత 'కరుణశ్రీ' సమర్పిత పద్యమాలిక

'మంచివాడు, మంచి మాట నేరుపువాడు
మంచిగోరు మంచి మనము వాడు
మంచి శతకమునకు మంచి వ్యాఖ్య రచించి
మించినాడు/ విక్రమించినాడు/
కవిత వ్రాయగలడు, అవధానములు లెస్స
చేయగలడు, తృప్తినీయగలడు
వ్యాఖ్యములందు రసము వడబోయగలడు, మా
నాగఫణి రసజ్ఞ నాయకమణి.'

గురువరేణ్యుల ఆశీర్వాద పర్యవసానంగా ఇన్ని సంవత్సరాల్లో ఎన్నో విశిష్ట రచనలు వెలువరించారు బ్రహ్మశ్రీ నాగఫణి శర్మ.

2,700 శ్లోకాల సమాహారం 'విశ్వభారతం'. ఈ సంస్కృత మహాకావ్య ఆవిష్కర్త రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ మోహన్



భాగవత్. భారతీయ భక్తిని, సంస్కృతిని పుస్తకం ప్రతిఫలిం చిందని ప్రస్తుతించారు సభలో. రచనాంశాన్ని విద్యార్థినీ విద్యార్థుల పాఠ్యపుస్తకాల్లో చేర్చాలన్నదీ విజ్ఞాపన.

ఈ రచన ఆ సరస్వతీ మాత కటాక్షమనడం శర్మ వినమ్రత. సరస్వతీ స్తోత్ర కదంబం, అన్నవరం సత్యనారాయణ స్వామివారి సుప్రభాతం, ఓంకార గణపతి, లక్ష్మీ నరసింహ ప్రభు స్తుతి, మహర్షి వాల్మీకి రామాయణ అంశాల విశదీకరణతో సుందర కాండ, భూవరాహ స్వామిని ప్రార్థిస్తూ తెలుగులో శతాధిక కవితల సంకలనం, ఋషుల వారసత్వ నివాళిగా 'ఋషి చరిత్ర' పుస్తకం.

సొంత అవధాన సంకలనంగా 'ద్విసహస్ర శీర్ష', పంచశత అవధాన పద్య సంచిక, పంచసూక్తం గురించిన వ్యాఖ్యాన వివరణ, సంస్కృత నవల 'సత్యమేవ జయతే', తెలుగు భాష సంస్కృతులకు సంబంధించిన పురాణ 'పద్య ప్రవాహం', ప్రకృతి అంశాలకు చెందిన వందలాది కవితలతో 'పంచభూత పంచశతి', ఇంకా ఎన్నెన్నో గ్రంథాల కర్త నాగఫణి శర్మ.

అరుదైన అవధాన పద్య విద్యను వ్యాప్తి చేయడం, ధారణ శక్తిని అభివృద్ధి పరచడం, వ్యక్తిత్వ వికాసానికీ వక్తృత్వ విన్యాసానికీ ప్రోత్సాహం, పాఠశాల స్థాపనతో వేదాధ్యయనం జీవిత లక్ష్యాలుగా కృషిని కొనసాగిస్తూ వస్తున్నారాయన.

తనది సదా విజయ శిఖర అధిరోహణ. అవధానం వైపు చూపు సారించేలా చేసింది నరసిం హయ్య కవి. మాడుగులవారు ఇప్పటి వరకు చేసిన అవధానాల సంఖ్య రెండు వేలకు పైమాటే! శత, సహస్ర, ద్వి సహస్ర అవధాన క్రియలతో బృహత్, సమ్రాట్ అనిపించుకున్నారు. తెలుగు, సంస్కృత భాషలు రెండింటిలోనూ ఏకైక ద్విసహస్రావధానిగా నిలిచిన విశేష మేధానిధి.

మొట్టమొదట స్వస్థలం అనంత పురంలో నిర్వర్తించిన విభిన్న ప్రక్రియ– సంస్కృతాంధ్ర దశగుణిత అష్టావధానం. తదుపరి రెండేళ్ల లోపలే శతావధానం. అదీ సంస్కృత ఆంధ్ర భాషల్లో. సంస్కృతంలో సంపూర్ణ శతావధానాలు అనేకం. ప్రప్రథమ మహాసహస్రావ ధానము వారు నెలకొల్పినదే. తరువాత అది ఎందరో అవధాను లకు అనుసరణీయమైంది.

అదే కోవలో... నూట ఎనిమిది దేశాల పృచ్ఛకులతో ఆమనిలో అవధానం. ప్రేక్షకులంతా పృచ్ఛకులుగా అవధానం సైతం అవధాన విజయిని/రాజధాని అంటూ మరికొన్ని. ఇదంతా వాగ్వర్ధినీ విభవం.

వందల కొద్దీ గీతాలు, స్తోత్రాలు ఆ స్వరం నుంచి జాలువారుతుంటే– ప్రతీ ఒక్కరూ మంత్రముగ్ధులే. ఆదిశంకర వైభవం, గణేశ– శివ స్తోత్రం, సరస్వతీ కవచం, దేవీ స్తుతిమాల, శ్రీరాగం, శ్రీమద్భగవద్గీత, శృంగేరీ వాగ్వర్ధినీ. పోతన భాగవత

కథాగాన సుధ – మరెన్నో ప్రవచనాల వెల్లువ. జీవిత సాఫల్య బహూకృతి, వేద సాహిత్య సేవకు సద్గురు శివానందమూర్తి పురస్కారం... ఇలా జాతీయంగా మరెన్నో స్వీకరించారు.

అంతర్జాతీయంగా జాబితా పెద్దది. ప్రపంచ తెలుగు సమాఖ్య, అమెరికా తెలుగు సంఘం, ఆస్ట్రేలియా తెలుగు పలుకు, బ్రహ్మైన్, దుబాయ్, అబుదాబి దేశాల నుంచి అవార్డులు, యూనైటెడ్ కింగ్‌డమ్ అందించిన దశాబ్ద కాల అత్యుత్తమ అవధాని పురస్కృతి విశేషం, ఉత్తర అమెరికా తెలుగు అసోసియేషన్ వరసగా బహూకరించిన ఐదేళ్ల బహుకృతులు, తదితరాలు.

తరుణ తపస్వి, మేధారత్న, శ్రీకళాప్రపూర్ణ, అవధాన సహస్ర ఫణి, అవధానంతోనే మొదలయ్యే సరస్వతి, చక్రవర్తి, భారతి, శకపురుష, సార్వభౌమ, ప్రతిష్ఠాపనాచార్య, కవి అంటూ ఆరంభమయ్యే తిలక, కవిరాజ విరాజ...ఇలా లెక్కించడానికి వీలు లేనన్ని టైటిల్స్ ఆయన సొంతం.

అప్పట్లో ప్రధానమంత్రులు పీవీ నరసింహారావు, అటల్ బిహారీ వాజ్‌పేయి, నాడు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు హస్తాల మీదుగా సహస్రఫణి బిరుదము మధురాతి మధుర సందర్భాలు. శతావధాన చూడామణి అన్నారు. కళాసాహిత్య కల్పద్రుమముగా ఘనరీతిన సత్కరించారు. కనకాభిషేకాలు, స్వర్ణకంకణ ప్రదానాలు, స్వర్ణ శారదా ముద్రికలు, గండపెండేరాలు.

శృంగేరి పీఠాధీశులు, కంచి కామకోటి, కుర్తాళం పీఠాధిపతులు, దత్త పీఠాధిపతి ఆశీర్వచనాలు వరాలుగా లభించాయి. నాగఫణిశర్మ సేవానిరతి ఫలితంగా నిర్వహణ అయినవి– ఉచిత వైద్య శిబిరాలు, ఔషధాల వితరణలు, బాలబాలికలకు పద్య, శ్లోక శిక్షణలు, పోటీల ద్వారా బహుమతుల ప్రదానాలు, ఉపకార వేతనాల పంపిణీలు, పుస్తక బహూకరణలు. వీటన్నింటితో పాటు అన్నప్రసాద కార్యక్రమాలు.

ఆశ్రమ వాతావరణంలో వేద పాఠశాలలు, గోశాల నిర్వహణలు. ఎన్ని కార్యశాలలు నిర్వహించారో, స్ఫూర్తి అంశాల బోధనలు సాగించారో, వారసత్వ పరిరక్షణ పనులు చేపట్టారో ఇన్నీ అన్నీ అని లెక్కించి చెప్పలేం. అప్పుడూ ఇప్పుడూ సనాతన ధర్మ సంరక్షణ పనులే పనులు. దసరా, దీపావళి పర్వదినోత్సవాల వేళల్లో కళకళలను చూసి తీరాల్సిందే. ఎవరినైనా ఏ సమయంలోనైనా ఆదరించి, అక్కున చేర్చుకుని, విద్యా బుద్ధులు నేర్పించి, సమాజ ప్రయోజన హితంగా తీర్చిదిద్దాలన్న ఏకైక సంకల్పమే అభివ్యక్తమవుతుంటుంది.

వేదసాహిత్యం, పద్యసంగీత ఆలాపనం ఆయనకు సహజ సిద్ధం. హిందుత్వం అనే పేరు వింటేనే పొంగి పులకిస్తుంది ఆ మది. భారతీయ తత్వ చింతనలోనే మనం మమేకమవుతుంటుంది. శాస్త్రాలు, పురాణాలు, ఇతిహాసాలు. అన్నింటి మీదా సాధికారిక

సర్వజన హితుడు



వేయిపడగల సుకవితా విశ్వనాథుఁడౌ కల్పనా పదభావ పుష్టావధాని।
హాయిగాఁబాడఁగల గాణయై వెల్గొందు హృదయ చౌర్య సుకవితాతుష్టావధాని॥

పిన్న వయసునఁ బెద్ద విద్యతో భాసిల్లు శారదాతనయుఁడౌ శ్రీదేవి పౌత్రుఁడు।
ఎన్నఁదగు వరశక్తియుతుఁడౌచుఁ బ్రభలీను శంసా సుధాపాన హృష్టావధాని॥

అహరహము వాణీ పదారాధనా నిరత భక్తి సుమ మాలావినీతార్చకుండు।
బహుచమత్కారమయ రచనా విశిష్ట సత్ప్రతిభార్థ పూర్ణ స్పష్టావధాని॥



భువన మోహన రమ్యదరహాస సుముఖుఁడై, మంత్రముగ్ధులఁజేయు ఘన మాంత్రికుండు।
నవ నవరసోపేత సాహితీ సుకళా రసజ్ఞహృత్ క్షేత్ర ప్రవిష్టావధాని॥

ప్రగతి పథమునసాగి, జగతి నలరించఁగల ప్రియభాషియా సర్వజనహితుండు।
అగణిత ప్రశ్నలకు బ్రత్యుత్తరము లిచ్చి మెప్పులుగడించెడి యథేష్టావధాని॥

డా॥ పి.బి. శ్రీనివాస్

ప్రఖ్యాత చలనచిత్ర నేపథ్య గాయకుడు, సంగీత దర్శకుడు, గాన కళాసార్వభౌమ



ప్రవచనాలు చేస్తుంటే తన్మయులు కావాల్సిందే ఎందరైనా, ఎంతసేపైనా! ఎంతైనా బృహద్ద్వి సహస్రావధాని కదా. ధారణ, గ్రహణ, వ్యక్తీకరణల్లో సకల విధాలా మిన్న. తలపులో అసాధారణత్వం, పలుకులో సలక్షణ తత్వం. మహాకవి, ప్రభారవి. ఎన్ని గంటలు ప్రసంగించినా అదే శక్తి! సంవిధానం అపూర్వంగా, అపురూపంగా ఉంటుంది ఎప్పుడూ. ఆసాంత భారతీయం. ఆయన కావ్య నాయిక భారతాంబ. నాయక ధీరుడు ధర్మపురుషుడు.

వందలాది ఛందోరీతులను ఒకే కావ్యంలో ఒదిగేలా చేసిన అక్షరశిల్పి. ఆయనది అనల్ప కల్పన యుక్తి. ఎదిగేదే కానీ తరగదు ఎంత కాలమైనా! గడ చిన మూడున్నర దశాబ్దాల్లో అత్యంత చరిత్రా త్మకాలు ఐదు సహస్రావధానాలైతే, వాటిల్లో మొట్టమొదటిది మాడుగుల వారిదే! ఆ సంవత్సరం 1996. ఆ మహానగర వేదిక హైదరాబాద్.

ఇన్నేళ్లలో తను రచించిన కవితలూ శ్లోకాలూ ఇంచుమించు 33,000. ముద్రించి చదువరులకు అందించినవి పుస్తక రూపాల్లో మూడున్నర పదులకు పైమాటే. అప్పట్లో 37 రోజులు వేలాది పృచ్ఛకులతో అవధాన ప్రదర్శన చేశారంటే – సాటిలేని మేటి కదా ఆయన! తనదంతా మానవాతీత జ్ఞాపక పటిమ అనిపిస్తుంది. అదే నాటికీ నేటికీ నిరూపణ అవుతూ వస్తోంది.

అప్పటి రాష్ట్రపతి శంకర్ దయాళ్‌శర్మ సమక్షంలో చేసిన అవధాన ప్రభావాన్ని ఇప్పటికీ గుర్తుచేసుకుంటూనే ఉంటా రాయన. భారత భారతి, శతావధాన విపంచి, శతక పద్య మంజరి. ఈ విధంగా ధారావాహికంగా సాహిత్య సంగీత ప్రసంగ ఝరి తనది.

మణిద్వీప మహిమను వర్ణించినా, కార్తవీర్యార్జున స్తోత్రం చేసినా ఆయనే! సౌందర్యలహరి మాదిరిగా జగద్గురు ఆదిశంకరాచార్యులు విరచిత 'శివానందలహరి'లోని మధురిమా అంతా ఆయనదే.

ఢిల్లీలోని తెలుగు అకాడమీ, సార్వభౌమ సంస్కృత సంవర్ధన సంస్థలు ముక్తకంఠంతో జేజేలు పలికింది ఆయనకే.

ఆణిముత్యాల వరస ఇదిగో:

రుద్రం అంటేనే నమక చమకాల కలయిక. మన దేశానికి మనసు రామాయణం, బుద్ధి మహాభారతం, ఆత్మ భాగవతం. జ్ఞాపకశక్తిని పెంచి పోషించే అద్భుత కళ అవధానమే. వ్యక్తిగతంగా ఆరోగ్య భాగ్య సాధనకీ ఇది ఒక ఉపకరణ ప్రక్రియ. ఏ విధమైన అవధానమైనా తెలుగువారి శాశ్వత సొత్తు. పద్యశ్రీ, పద్మశ్రీ. అవధానమే నా జీవన గానం. ఒక మహానుభావుడు ఇచ్చిన మంత్రమే నా జీవిత గమనాన్ని మార్చింది. గొప్పతనం అంటే సనాతన హైందవ ధర్మానిదే. భాషది ప్రవాహ వేగం. ఇందులోని అర్థకల్పన అనితర సాధ్యం.

కళా సరస్వతికి నేను చేసే అక్షరాభిషేకం ప్రధానంగా పద్యంతోనే!

నాగఫణిశర్మ గురించి పద్య ప్రసూనం: (ముదివర్తి)

సీ॥ అధికార భాషా మహాసంఘనాయకుం
డాంధ్ర గీర్వాణ భాషార్ణవుండు
పండిత కవి పద్మషండ మార్తాండుండు
అవధాని మాండలి కాధిరాజు
పరమేశ్వరీ పదద్వయ భక్తిపూర్ణుండు
మంత్ర సిద్ధుండభిమానధనుడు
ఖకుబంత విశ్రాంత ఘన యశోరాజితుం
డత్యుదార చరిత్రు డకలుషుండు

తే.గీ॥ మాడుగుల నాగఫణిశర్మ మధుర వక్త
చుక్కలందు చంద్రుని భాతి సూరులందు
కొట్టవచ్చిన కైవడి గోచరించు
సొగసుకాడు రసజ్ఞుండు సుగుణరాశి!

సినారె పరిభాషలో 'ఆనందం మనిషైన వాడు.'

అవధాన సరస్వతీ ప్రశంసపరంగా: ('అవధాని రాజధాని'లోనిది)

మహితులలోన తానె గడు మాడ్గుల నాగఫణి ప్రపూజ్యుడున్/
మహికననొన్ సుధిన్ సభిక మాన్యనగాధిపు సత్కవీశునన్/
రహికలుగున్ గనన్ కవన రాజ్యలసద్వర కాంతిరూపు సత్/
స్పృహమనలోన్ మహాకవిని విజ్ఞుని గాంచిన గాంక్ష తీరుచున్/



రక్షణ, శిక్షణ, భక్షణ, ప్రోక్షణ. ఈ పదాలతో కైలాసగిరిని ప్రత్యక్షం చేయడంలోనే మహా అవధాని వాక్చతురత ప్రస్ఫుట మైన సందర్భం ఇదిగో :

హాసము, పార్వతీ మధుర హాసము, రక్షణ మీకు, మాకు-కై
లాసము నేలపై దిగిన లక్షణ శిక్షణ కల్గె నేడు, అ
భ్యాస పరోపకారి శివుడా విష భక్షణ జేసె, రాశిగా
పోసిన పుణ్యమై యతడు ప్రోక్షణ చేసె శిరస్థ గంగలన్!

మరొక సందర్భంలో– పరమేశ్వరుని తాండవం గురించి:

ఝుళిపించె, అనిపించె, వినిపించె, ప్రజ్వలించె అంటూ సభాసదుల జయజయధ్వానాలు అందుకున్నారు. జయజయ మహాదేవ, సత్యభావ అని అభివర్ణించి అందరినీ ఆకట్టుకున్నా రాయన.

శ్రీ కనకధారా స్తోత్రం, దుర్గా ఆపదుద్ధారం, లక్ష్మీ అష్టోత్తర శతనామం, శ్రీదేవి ఖడ్గమాలా స్తోత్రం, ఆదిత్య హృదయం, భజగోవిందం, పంచ నారసింహం, మహాగణపతి స్తోత్రం, వైకుంఠ వైభవం–

ఎన్నెన్నో అంశాలు ఆ గళంలో జాలువారాయి.

జగద్గురు ఆదిశంకరాచార్య స్థాపించిన చతురామ్నాయ పీఠాల్లో ఒకటి... దక్షిణామ్నాయ శృంగేరి శారదా పీఠాధీశ్వరులు శ్రీశ్రీశ్రీ విధుశేఖర భారతీస్వామివారి నాటి విజయ యాత్ర ఘట్టాన్ని అందరం తలచుకుని తీరాలి. ఆ సందర్భాన భాగ్య నగర శంకర మఠంలో మాడుగులవారిది ఉపన్యాస మాధురి. కోటి దీపోత్సవం లాంటి ధార్మిక సమ్మేళనాల్లో సాగించినది/ ప్రసంగ ధార. అనంత చతుర్దశి వేళన అనంత పద్మనాభస్వామి వ్రత నిర్వహణ. ఇవి కొన్నే, ఇంకెన్నో సమావేశ సన్నివేశాలు ఆ వాక్కులతో తరించాయి.

మరెంతో ప్రత్యేకంగా తలచుకోవాల్సింది 'పలికెడిది భాగవతమట' పద్యానికి ఆయన చేసిన సమగ్ర విశ్లేషణ. అవే మాటల్లో ఇప్పుడు వివరించాలంటే...



జంధ్యాల శరత్‌బాబు

శ్రీ తనికెళ్ల భరణి

అనుభూతి



బాసర కెళ్లినట్లుంది!
సరస్వతీ ప్రసన్నమైంది!
రెండు హంసల అమ్మవారి మీద
అవధాని చెప్పిన శ్లోకం-
జన్మంతా దాచుకోదగ్గ అనుభూతి...

అచ్చంగా మిషన్లమీదే ఆధార పడబోతున్న మానవాళికి
ఈ అవధానం "మేధకు" ఓవరాయిలింగు
ఇలాంటి సాహితీ సుమార్చనలు
లేకపోతే భవిష్యత్తరానికి
ఎక్కాలు గూడ రావు

'పోతన భాగవతంలో ఆ పద్యానికి అసలు అర్థాన్ని నాన్నగారు విపులీకరించారు. 'పలికెడిది భాగవతమట, పలికించు విభుండు రామభద్రుండట, నే పలికిన భవహర మగునట, పలికెద వేరొండు గాథ పలుకగ నేలా'. ఇదీ పద్యమంతా. అట, అట అని ఆపడం అందరికీ అలవాటు. అంతగా తెలియని విషయాన్నే కదా ఎవరైనా 'అట' అని చెప్తుంటారు! నిశ్చయార్థాన్ని అట అని చెప్పరు కదా.

అసలు రహస్యం ఏమిటంటే- 'పలికెడిది భాగవతము, అట పలికించు విభుండు రామభద్రుండు, అటనే పలికిన భవహరమగును, అట పలికెద, వేరొండు గాథ పలుకగ నేలా!'... చూశారా ఎంత ఔచిత్యముందో. పోతనగారి ఉద్దేశం ఇదే. ఇదంతా నాగఫణిశర్మ సునిశిత పరిశీలనకు ప్రతీక.

ఎప్పుడు మాట్లాడటం ఆరంభించినా 'శ్రీ మహా సరస్వత్యై నమః' అంటారాయన. గణాధిపతికి నమస్కరిస్తుంటారు. తల్లిదండ్రులకు, గురువులకు నమస్సులర్పిస్తుంటారు. అమ్మవారి కరుణా కటాక్షం అని వినయంగా చెప్తుంటారు. పద్యాలు లేకుండా ఏ ప్రసంగమూ ఉండదు. ఎంతసేపు మాట్లాడినా స్వర ధాటి తగ్గదు. వరమే అది.

ఆయనది ప్రవచన ప్రభంజనం. సదా సమయపాలనం. ఇంతటి సద్గుణ సంపత్తి నిండినందునే, గురు స్థానంలో సుప్రతిష్ఠితులయ్యారు.

గ్రాంథికంతో పాటు వచన కవిత్వంలోనూ ఆయనే మిన్న.

ఉదాహరణలు ఇన్నీ అన్నీ కావు. వాటిల్లో ఒకటి :

'నీవు నాతో పలికిస్తేనే
నేను తేనెలు చిలికిస్తాను
నీవు నాకై పలుకిస్తేనే
నేను పాటగ ప్రవహిస్తాను'

సరస్వతీదేవి ఆమె. ఆయనకి ఆరాధ్య దేవత. ఆమె తనకు ఉపాస్యం. ఆమే నిరంతర ధ్యానం. 'సర్వావస్థల సర్వముగా కొలిచెద నిన్నే' అని ఎప్పుడూ పాడుకుంటూ ఉంటారు నాగఫణిశర్మ.

గణేశ పంచచామర స్తోత్రం కర్త సుబ్రమణ్య యోగి. కష్టతరమైనా వృత్తాన్ని ఇష్టంగా మలుచుకుని జగత్తుకు అందించిన ప్రభావి. అఖండ విద్యా ప్రదాత అయిన వినాయకుని ఆ స్తోత్రాన్ని శర్మ తాను పఠించి, సభలోని అందరితోనూ పఠింపజేయడం నాటికీ నేటికీ ఏ నాటికీ ప్రాతఃస్మరణీయమే.

అవధానకళకే మొట్టమొదటి 'పద్మశ్రీ'

యాభై ఏళ్ళుగా అవధానరక్షణ - వ్యాప్తికై బ్రహ్మశ్రీ నాగఫణి శర్మ చేస్తున్న నిరంతర కృషిని గుర్తించి- మన భారతప్రభుత్వం అవధాన రంగంలోనే మొట్టమొదటి 'పద్మశ్రీ' పురస్కారం అవధాన కళలో - ఆయనకే అందించడం ఎంతో సంతోషం. ఈ అత్యున్నత భారత పౌరపురస్కారం - రాష్ట్రపతి శ్రీమతి ద్రౌపదీ ముర్ము గారి ద్వారా అందుకున్నారు.

ఆ బ్రహ్మశ్రీకి గురుసత్కారం, ధార్మికవరేణ్య అని బిరుదు ప్రదానం, జీవన సాఫల్య పురస్కార బహూకరణం.. ఇదే డిసెంబరు 21వ తేదీన. భాగ్యనగరాన రవీంద్ర భారతి ప్రాంగణాన ఆ సం'దర్శనమ్' అనుభవైక వేద్యం. పల్లకీ సేవకు తోడు స్వర్ణకంకణ సమర్పణం, పుష్పాభిషేక నిర్వహణం ఎంతెంత నేత్రానందమో!

నండూరి రామకృష్ణమాచార్య

శుభాశీస్సులు

ప్రియ శిష్య ప్రముఖుడు
పుత్ర నిర్విశేషుడు శ్రీరస్తు చిరంజీవి
బ్రహ్మశ్రీ మాడుగుల నాగఫణి శర్మకు నా శుభాశీస్సులు

సరస కవినేత అవధాన చక్రవర్తి
మేటి మేధావి కోవలో మేరు శిఖరి
మాడుగుల నాగఫణి శర్మ మధుర హృదుడు
కవితలో దిగ్విజయకీర్తి కాంచుగాత



హిమాలయాలలో గంగోత్రి వద్ద గంగానది ఒక చిన్న సెలయేరులా ఉద్గమించుచున్నది. అక్కడి నుంచి అనేక నదీనదాలను తనలో కలుపుకొని పవిత్రతను కోల్పోకుండా, నైర్మల్యం చెడకుండా చేసే ప్రయాణంలో విస్తృతమౌతూ వస్తుంది. బీడు భూములకు ప్రరోచన కల్గిస్తుంది. నీరస జీవులకు ప్రచోదన కల్గిస్తుంది. జీవనదియై జాతి అంతరాత్మగా పరిణమిస్తుంది. ప్రతిభ వ్యుత్పత్తి, అభ్యాసాలచే బీజప్రాయమైన కవిత్వాన్ని అంకురింపజేసి, ఆలంబనగా నిలచి, దోహదం గావించి మహావృక్షమై పద్య కుసుమాలను, అవధాన ఫలాలను ప్రసరింపజేసిన మహాకవి పద్మశ్రీ పురస్కృతులు డా. మాడుగుల నాగఫణిశర్మ. ఆయన దేహయష్టి గంగోత్రి వద్ద గంగానది. ఆయన కవిత్వ పుష్టి అవిముక్తక్షేత్ర భాగీరథి. గంగాజల పావిత్ర్యం ఆయన పద్యరచనా శిల్పం. గంగాజల నైర్మల్యం వారి భావచాలన వైదుష్యం. నిలువెత్తు దేశభక్తి, ఆర్ష సంస్కృతానురక్తి, ఋషి ఋణవిమోచన సంకల్పశుద్ధి, అవధాన విద్యాంతర్వాహినీసిద్ధి... వెరసి నాగఫణిశర్మ. వారి మాటల్లో మార్దవం, కంఠంలో సంగీతం, పద్యంలో పటిమ, వ్యక్తిత్వంలో గరిమ సేదతీరుతుంటాయి. ఆకర్షణీయ స్ఫురద్రూపం, తదుచిత పాండిత్యం, శారదా సమర్చన శీలం, సద్యస్ఫూర్తి, గంభీర స్వరం కలగలసిన శర్మ గారి సాహిత్య సింహావలోకనమంటే సరస్వతీ పదస్థగిత సుమగంధాన్ని ఆఘ్రాణించడమే. ఇది సమగ్రం కాదు, అలాగని అసమగ్రం కూడా కాదు, ఇదొక బిందువు... ఎదురుగా ఉన్నది సింధువు... దాని పేరే 'నాగఫణిశర్మ'.

సీ॥ ప్రతి పద్మమును నార్షపథ నిత్యగామియై
పరిధవిల్లగ జేయు పండితుండు
ప్రతి పాదమును రమ్యభారతీ చరణనై
వేద్యమ్ముగావించు సద్యశుండు
ప్రతి పద్యమును తెల్లు వాఙ్మయరసశిలా
శాసనమొనరించు సారధనుడు
ప్రతివేదికను వేదపావన సురథునీ
పావిత్ర్యముగసల్పు వావదూకు

తే.గీ. డతడు మాడ్గుల వంశసుధాకరుండు
నాగఫణిశర్మ భువిని గంధర్వుఁడనఁగ
ముదముతో బుట్టు భారతి ముద్దుబిడ్డ
తెనుగుజాతికి పద్యకేతనమతండు

పద్మశ్రీ మాడుగుల నాగఫణి శర్మ జ్యోతిషం, వాస్తు, సంగీతం, వేదాధ్యయనం నేపథ్యంగా గల కుటుంబంలో అనంతపురం జిల్లా తాడిపత్రి తాలూకా కడవకొలను గ్రామంలో నాగభూషణం శర్మ, సుశీలమ్మ పుణ్య దంపతులకు 1959 జూన్, 8వ తేదీన జన్మించారు. తిరుపతి లోని శ్రీ వేంకటేశ్వర ప్రాచ్యకళాశాలలో సాహిత్య శిరోమణి (1979), ఆంధ్రవిశ్వవిద్యాలయం నుండి పి.ఓ.ఎల్. (1982), మైసూరు విశ్వవిద్యాలయం నుండి ఎం.ఏ. (సంస్కృతం), రాష్ట్రీయ సంస్కృత సంస్థాన్, న్యూఢిల్లీ నుండి శిక్షాశాస్త్రి (బి.ఇడి) పూర్తి

చేసిన వీరు 1996లో కాళిదాసు కావ్యాలలో ధర్మతత్త్వానుశీలనం అన్న అంశంపై పరిశోధన గావించి, రాష్ట్రీయ సంస్కృత విద్యాపీఠం, తిరుపతి నుండి డాక్టరేట్ పట్టా అందుకున్నారు. తండ్రి ఉత్సంగంలో ప్రారంభమైన విద్య ఎన్.సి.వి. నరసింహాచార్యులు, నండూరి రామకృష్ణమాచార్యులు, గౌరిపెద్ది రామసుబ్బశర్మ వంటి మహామహుల మార్గనిర్దేశనంతో పరిపక్వస్థితినందుకొన్నది.

వీరు 1989-90 మధ్య కాలంలో కడప రామకృష్ణ జూనియర్ కళాశాలలో సంస్కృత ఉపన్యాసకులుగా, 1990-92 మధ్య కాలంలో తిరుమల తిరుపతి దేవస్థానములు, హిందూధర్మ ప్రచారపరిషత్ కార్యదర్శిగా, 1999-2003 మధ్య కాలంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ అధికార భాషాసంఘ అధ్యక్షులుగా ఉన్నత పదవులను నిర్వహించి ఆ పదవులపై తమ ప్రగాఢముద్రను వేశారు.

కుటుంబ నేపథ్యం, సహజాతమైన ప్రతిభ కారణంగా వీరు తన 12వ ఏట -

"పుట్టూరున కడ్డమునొక
పట్లన్ బెనుకొండయుండె పయనములోనన్
ఎట్లయినను కాల్జారిన
కట్లకు పుత్తూరె దిక్కు కదరా సుహితా!"

అంటూ ఆశువు చెప్పారు. మొదటి దశలో పద్యమే కందం కావడం, అందునా దుష్కరప్రాస, రెండవ పాదంలో 'పట్ల' పదం ప్రాసలో సమకూర్చడం, విరిగిన కాళ్ళను కట్లు కట్టే పుత్తూరు పట్ల అవగాహన ఉండటం - నల్లేరుపై బండి నడకలా పద్యం జాలువారడం - వీరి భావి అవధాన వరివస్యను ప్రస్ఫుటీకరించింది. ఆ నాల్కపై జాలువారిన ఆశువు రెండేళ్ల వ్యవధిలో గద్దెనెక్కింది. శర్మ గారు తన 14వ యేట 1972లో మొట్టమొదటి అవధానం చేసి శ్రీవాణీ పదమంజీర ధ్వనికి కంజీర వాయించారు.

తదనంతరకాలంలో శ్రీ అన్నవరం సత్యనారాయణ స్వామికి అక్షరార్చనగా సుప్రభాతాన్ని అందించారు. సుప్రభాత సాహిత్యమంతా ఒక మూసలో నడుస్తున్న కాలంలో

ప్రభాకరోను లింపతి ప్రభాం దిగంత భిత్తిషు
కరాగ్రకుంచికావరైః విచిత్ర రాగరంజితామ్!
భవాన్ ప్రబుధ్య పశ్యతీతి భీతితస్త్వరాయుతః
శుభప్రభాతమస్తు రత్నశైల శేఖరప్రభో!!

అంటూ పంచచామరసేవ చేశారు. అనిదం పూర్వ విశ్లేషణా గరిమతో ధూర్జటి శ్రీ కాళహస్తీశ్వర శతకానికి సువర్ణముఖరీ వ్యాఖ్యానం వ్రాశారు. అవధాన వైజయన్తి, సహస్రశీర్ష ద్విసహస్రశీర్ష, శతావధాన శతపత్రం, విశ్వ భారతం, పంచసూక్త





వివరణం మొదలగు గ్రంథాలను మాడుగులవారు విరచించి ప్రకటించారు. ఆర్యా శతకం, శ్రీ రాగం, పోతన భాగవత కథాగాన సుధ మొదలగు ఆడియో క్యాసెట్లును స్వీయ మాధుర్యగానంతో వెలువరించారు. చలనచిత్ర దర్శకులు కె. విశ్వనాథ్ కోరిక మేరకు సూత్రధారులు, స్వాతికిరణం, అపద్భాంధవుడు, సిరిమువ్వల సింహనాదం మొదలగు చిత్రాలకు పాటలు, పద్యాలు వ్రాశారు.

1978లో కంచి పరమాచార్యుల ఆశీస్సులు పొందిన వీరు మాచర్లలో కనకాభిషేకం, అనంతపురంలో స్వర్ణ కంకణధారణ లెక్కలేనన్ని గండ పేండారాది సత్కారాలను పొందడమేకాక అవధాన సహస్రఫణి, శతావధాని సమ్రాట్, అవధాన చూడామణి, బృహత్ ద్విసహస్రావధాని మొదలగు బిరుదులను పొందారు. 4-9-94 న మైసూరు దత్తపీఠానికి ఆస్థానకవిగా నియమితులయ్యారు.

"కవిత వ్రాయగలడు - అవధానములు లెస్స
చేయగలడు - తృప్తినీయ గలడు
వ్యాఖ్యలందు రసము వడబోయగలడు - మా
నాగఫణి రసజ్ఞ నాయకమణి"

అని కరుణశ్రీ జంధ్యాల పాపయ్య గారిచే ప్రస్తుతినందు కొన్న వీరు లెక్కకు మిక్కిలిగా అష్టావధానాలు, శతావధానాలతో పాటు 23-4-95 నుండి 27-4-95 వరకు ద్విశతావధానం, 1-2-1996 వంటి 24-2-1996 వరకు మహాసహస్రావధానం, 1997-98 సంవత్సరంలో 37 రోజులపాటు 2116 మంది పండితులలో బృహత్ ద్విసహస్రావధానం చేశారు. అవధాన ప్రక్రియలో వీరు చేయని ప్రయోగాలు. లేవు సంస్కృతాంధ్ర దశగుణిత అష్టావధానం (1985), సంపూర్ణ సంస్కృత శతావధాను, ఏకదిన శతావధానం, కేవల సంస్కృత అష్టావధానాలు (రాష్ట్రేతర ప్రాంతాల్లో), ఆమనిలో అవధానం (2001), ప్రేక్షకులంతా పృచ్ఛకులే (2002), పంచశతావధానం, అవధాన రాజధాని (న్యూఢిల్లీ-2014) మొదలగునవి అవధానంలో వీరు చేసిన అపూర్వప్రయోగాలు. అవధానాలకు విశిష్ట వైభవాన్ని సమకూర్చిన ఏకైక అవధాని వీరే. పాలకులు, పామరులు, అధికారులు, అధోజగన్నివాసులన్న భేదంలేకుండా సర్వజనరంజకమైన అవధానాలు చేసిన వారిలో వీరే కనిష్టికాధిష్ఠితులు. 6 పర్యాయాలు అమెరికా దేశాన్ని సందర్శించారు. ఇంకా బ్రిటన్, ఫ్రాన్స్, జర్మనీ,



ఆస్ట్రేలియా, సింగపూర్, బ్రహ్మైన్ వంటి దేశాలలో అవధాన జయకేతనం ఎగురవేసి తెలుగువారి మేధాశక్తిని చాటి చెప్పారు. ఆక్స్‌ఫర్డ్ విశ్వ విద్యాలయంలో అవధాన ప్రక్రియను గూర్చి ఆంగ్లంలో ప్రసంగించి శ్రోతలను మంత్రముగ్ధుల్ని చేశారు. రాష్ట్రేతర ప్రాంతాల్లో సంస్కృతంలో అవధానాలు చేస్తున్నవారు. ప్రత్యేకంగా వీరి అవధానాల్లో నృత్యపదులు, మీ ప్రశ్నకు నాపాట అన్న అంశాలను ప్రవేశపెట్టి జనరంజకం గావించారు.

అద్భుతమైన కంఠస్వరంతో, స్వర్గంగా ప్రవాహం వంటి పద్య ధారతో వీరి అవధానాలు జరుగుతున్నాయి. 'మీ ప్రశ్నకు నాపాట అంశంలో ఎన్నో పాటలు సద్యస్ఫూర్తితో, సమకాల సమాజ సమస్యల నుద్దేశించి గానం చేసిన వాగ్గేయకారులు శ్రీ శర్మగారు. "పద్యమా! తెలుగువారి సిరికి అనవద్యమా! శారదాసతికి నైవేద్యమా! పద్యమా! నువుహృద్యమా! అంటూ తెలుగు పద్య వైభవాన్ని గూర్చి, "ఉద్యమించు, ఉద్యమించు ఓ మహిళా! ఉత్క్రమించు, ఉత్తమించు ఓ మహిళా" ... అంటూ వరకట్న దురాచారాన్ని గూర్చి, బాల కార్మికులను గూర్చి వారు అప్పటికప్పుడు రాగరంజితంగా అనుప్రాసాను గుణంగా గానం చేస్తుంటే సదస్యులందరూ మంత్రముగ్ధులు కావాల్సిందే.

వీరి అవధానాలలో అనువాద అంశం ఉంటుంది. అయితే వీరి ప్రత్యేకత సంస్కృతం నుండి తెలుగులోనికి మాత్రమే కాదు. తెలుగు నుండి సంస్కృతానికి కూడా అనువాదం చేస్తారు. ఉభయభాషా. ప్రావీణ్యం మాత్రమే కాక ఉభయ భాషలందునా కవిత్వసిద్ధి కలిగిన వీరి కౌశలానికి నిదర్శనంగా పారిజాతాపహరణం లోని "మనమున ననుమానము నూనను ..." అన్న ద్వ్యక్షరపద్యాన్ని వారు ఆర్యా ఛందస్సులో –

"అనుమానం మమ మనసి న
మను మథ మునినాథ ! సపది మన్యే-హం
అనవరతం తవ చరితం
మననేన సమాశ్రయే-హమద్యైవ"

అని సంస్కృతీకరించారు. సంస్కృతంలో లేని ప్రాసను కూడా సమకూర్చడం వారి వైదుష్యానికి నికషం. అలాగే

శ్లో॥ నేదం నభోమండల మంబురాశిః
నేమాశ్చతారాః, నవఫేన ఖండాః।
నాయం శశీ, కుండలితః ఫణీంద్రః
నాయం కళంకః శయితోమురారిః॥

– అన్న శ్లోకాన్ని అంతే తూగుతో

తే॥గీ॥గగనమా? కాదు మిత్రమా ! కనగజలధి
తారలా? కావు నురఁగల సొరు చెదరె
చంద్రుడా? కాదు శేషుండు చాపఁజుట్టె
అంకమా? కాదు శయిత నారాయణుండు

అని అనువదించారు. ఇందులో నాలుగో పాదంలో అంకంలో



'అ'కు నారాయణలోని అయనలోని 'ఆ'కు యతి వేయడం వారి పాండిత్య గరిమకు ప్రతీక.

సాధారణంగా అవధానాల్లో చెప్పిన పద్యాలు ప్రేక్షకులను అలరించడంతో సరి, అంతేకాని జనబాహుళ్యంలోనికి చొచ్చుకొని వచ్చి ప్రసిద్ధికెక్కిన పద్యాలు అరుదు. అయితే మాడుగుల వారి అవధాన పద్యాలు అందుకు భిన్నమైనవి. వారి చాలా పద్యాలు ప్రజల నాల్కలపై నడయాడుతున్నాయి. దానికి కారణం వారి పదాల ఎంపిక. వారి భాషలోన ఉన్న సంగీతజ్ఞత. వారి ప్రజ్ఞకు నికషోపలంగా భాసించే పద్యాలెన్నో ఉన్నాయి.

వారికి ఒక అవధానంలో "వ్యాప్తములయ్యె నిరులు ఖరకరుడుండన్" అని సమస్య నిచ్చారు. ఇది కందపద్య పాదమేకాని మొదటి అక్షరం లుప్తమైనది. అది ఏమై ఉంటుందో ఊహించాలంటే యతిస్థానంలో ఉన్న అక్షరాన్ని చూడాలి. 'వ్యా' అనే సంయుక్తాక్షరం ప్రాసవుతుంది. సమస్యలో ఉన్న అనౌచిత్యాన్ని పరిహరించాలి. కందం శరీరం చిన్నది కనుక పాదపూరణ పదాలలో నెట్టుకు రావడం కుదరదు. ఇదంతా నిమిషంలోపు బుద్ధిలో స్మరించి మొదటి పాదం మొదలు పెట్టాలి.

మాడుగులవారు సభను ఆకట్టుకొనే సందర్భమిదే. ఏ రాగంలో ఆపద్యాన్ని గానం చేయబోతున్నారో దాని గమకాలను ముందుగా పలుకుతారు, సభ సన్మోహన స్థితిలో ఉండగా పద్యపాదాన్ని అందుకొంటారు. ఆపాతమధుర సంగీత సరస్వతిలో ఓలలాడుతున్న శ్రోత ఆలోచనామృతాన్ని ఆస్వాదిస్తాడు. 'దీవ్యద్దుర్దినమనగా' అని పద్యం మొదలయ్యింది... ఇంకేముంది? సమస్య వీగి పోయింది. దుర్దినమనగా మేఘావృతమైన దినం, మబ్బులు క్రమ్మినరోజున పగలే చీకట్లు క్రమ్ముకొంటాయి. మొదటి పాదానికే పరిష్కారం ... ఇది శర్మగారి వైదుష్యం.

కం॥ దీవ్యద్దుర్దిన మనగా
"భవ్యుండీ కరణి తరణి పటు మేఘాంత
స్సేవ్యుండై యిటు నిలిచెను
ఖవ్యాప్తములయ్యెనిరులు ఖరకరుడుండన్"

సూర్యుడు మేఘమండలాన్ని దాట గలడని స్ఫురింప జేసే ఆశావాదం కొరకు 'తరణి' పదప్రయోగం ఎంతో ఔచిత్యవంత మైనది. నాలుగో పాదంలో ఆకాశానికి ఏకాక్షర మైన 'ఖ' వాడటం వారి ప్రతిభాతిరేఖ స్ఫురణకు నిదర్శనం.

ఇటువంటి సమస్యే 'ద్రుపదరాజు పుత్రికకు నల్గురెభక్తులు నమ్మకంబు గన్' – ఇందులో మొదటి అక్షరం లోపించింది. కానీ

ఇది చంపకమాల. లోపించిన అక్షరం గురువుకారాదు, కానీ రెండవ అక్షరం సంయక్షార మైనది. ఇటువంటి చోట శాస్త్ర పరిజ్ఞానం అవసరం. గురుకులక్లిష్టులైన శ్రీ నాగఫణిశర్మగారి పూరణ ఇలా ఉన్నది.

విద్రువగ తాపమాయమ వివేక విశాల విశిష్ఠ వృత్తిచే
నద్రువము గాగఁబల్కెనని నాదృతితో బతి శాంతి మాటలన్
నెద్రిచెను తక్కు సోదరులు నెమ్మని సంధి, రణంబె మేలుగా
న, ద్రుపద రాజ పుత్రికకు నల్గురె భర్తలు నమ్మకంబుగాన్

అద్రుచు, పద్రుచు, విద్రుచు మొదలగు పదములలో ఊనిక లేనందున అ-ఏ-వి గురువులు కావని ఛందశ్శాస్త్రం చెబుతుంది.

ఆ జ్ఞానం ఉంటే దీనిని పూరించవచ్చు. ఈ పద్యాలను పలికేటప్పుడు కూడా మొదటి అక్షరంపై ఊనిక లేకుండా చదవాలి. నాగఫణి శర్మకి సంస్కృతంలో సమస్య ఇవ్వాల్సిన ప్రాశ్నికుడు 'నీపేరేమే జలజ వదనా నిత్యమున్ ముద్దునీవ' అని ఇచ్చాడు. అదేంటి తెలుగులో ఇచ్చారు అని శ్రోతలు భావించారు కాని అవధాని మందహాసంతో 'ముద్దు' లోని మహా ప్రాణాన్ని పట్టుకొన్నారు. అంతే సమస్య సంస్కృతంగా మారిపోయింది. నీపము కడిమిచెట్టు, రేమే - రముక్రీడాయాం ధాతురూపం, జలజవదనం సంబోధన, నిత్య+ముత్+ముత్+ ధునీ+ఇవ - ముత్- సంతోషం, అది ద్విగుణీకృతం - ఇదంతా బౌద్ధిక పరిశ్రమతో సాధ్యమౌతుంది. కానీ, సంస్కృతం సమస్య ఇవ్వమంటే తెలుగులో ఇస్తారా' అని పేచీ పెట్టుకుంటే సాధ్యంకాదు. ఎంతరమ్యంగా ఉంది సమస్య - అందుకే అవధాని పూరణకూడా అంత రమ్యంగానే మొదలుపెట్టారు. ఛందస్సు మంద్రాక్రాంతం మెల్లమెల్లగా ఆ శ్లోకభావం శ్రోత హృదయాన్ని ఆక్రమించుకొని వశపరచు కొనే పూరణ వెలువడింది చూడండి.

"రమ్యం రమ్యం రసమయకథా రాసలీలాభిగమ్యం
చిత్రంచిత్రం చతురసుకలా చిద్విలాసం విలాసం
గోవిందం తం సపదిసుపదం నిత్యమన్వేష్టకామా
నీపేరేమే జలజవదనా నిత్యమున్ ముద్దునీవ"

గోవిందుని కోసం కడిమి చెట్ల నడుమ వెదుకుతున్న గోపిక



పాఠకుని (శ్రోత) కళ్ళముందు ప్రత్యక్షం కాగానే రమ్యం రమ్యం అని పలవరించకుండా ఉంటాడా? మరో జయదేవుడై పాటగా మారిపోకుండా ఉండగలదా?

నాగఫణిశర్మ వ్యాకరణ వైదుష్యంతో పూరించిన "మత్పితృకు దెమ్మనె పతి మగువయుదెచ్చెన్" (అహం పితాయస్యసః మత్పితృకః - నా కొడుకును అని అర్థం) మొదలగు సమస్యలు, "ఓ సెంకీరేవడుసాయనంగ నది యిస్కిస్కిలై పోపొమ్మనెన్" వంటి గ్రామ్య పదభూయిష్ఠ సమస్యలు జ్యోతిష పరంగా పూరించిన సమస్యలు, సమకాలీనాంశాలతో పూరించిన సమస్యలు అనేకం ఉన్నాయి. అన్నిటికీ మించి అందరి నాల్కలపై నిలిచిన సమస్య ఒకటి ఉన్నది. సమస్య, పూరణ అనే విషయాలు ప్రక్కనపెడితే ఆ పద్యం శ్రోతల హృదయాన్ని శాంతరసమయం చేసేసింది.

తే॥గీ॥ "అకట కష్టాల కడలి నీకొకనికేన
సుఖసముద్రము దేలగా సఖులె అంత
నన్ను మరచితి వేమి రామన్నయనుచు
భరతుడెదిరించి రాముని భాగమడిగె"

- ఇదే ఆ పద్యం. దేశ ప్రధానిని అవధానసభకు రప్పించి అవధానం వైపుకు దేశం దృష్టిని మరల్చిన ఘనత నాగఫణి శర్మదే. ప్రధాని హోదాలో పి.వి. నరసింహారావు అడిగిన ప్రశ్నకు శర్మగారు చెప్పిన పద్యం ఇలా ఉంది.

ఆ॥వె॥ "సకలభారతమును శాసించగలరేడు
ప్రశ్నవేయకుండ ప్రశ్నవేసె
ప్రశ్నయేది నాకు ప్రశ్న సమూహాన
ప్రశ్నమిగిలెనాకు ప్రశ్నగానె"

కం॥ వందనములు గురుదేవా!
ముందుగ చంద్రునికి నూలు పోగుగ నిత్తున్
విందుగ 'పద్మశ్రీ' సిరి
చందురుడౌ మీకు పద్య సత్కృతినిపుడున్

- యం. అంజయ్య, అవధాని



నాటి ఉపరాష్ట్రపతి శంకర్‌దయాల్ శర్మ గారు చపాతి, పరోట, సాంబారు, కుర్మ అన్న పదాలనిచ్చి సంస్కృత శ్లోకం చెప్పమన్నారు. ఈ దత్తపది చాలా ప్రసిద్ధి కెక్కింది.

శ్లో॥ యశ్చపాతి జగత్సరం, యోనుకంపాపరో-టతి ।
సాంబారుద్ర స్తమాశ్రిత్య వయం కుర్మః నమశ్శతమ్ ॥

అతనికంటే ఘనుడు ఆచంటమల్లన్న అన్నట్లు ఇదే అద్భుతమనుకొంటే డా॥ చెఱువు సత్యనారాయణశాస్త్రి గారు మండపేట-పోదాం-వస్తావా-చిలకా అన్న పదాల నిచ్చి శిఖరిణీ వృత్తంలో అమ్మవారి వర్ణన కోరారు. అమ్మవారి కరుణకు నోచుకొని వారికి అది సాధ్యంకానిపని. య-మ- న-స-భ-వ అన్న గణప్రస్తారం గల ఈ శ్లోకంలో మండపేట పాదాంతంలో తప్ప ఎక్కడా ఇమడదు. ఈ స్ఫురణ కలుగక పోతే మండపేట మట్టిలో కలిసిపోతుంది. దాన్ని మొదటి పాదాంతంలో పొదిగిన అక్షర విశ్వకర్మను ఈ శ్లోకంలో మనం దర్శించవచ్చు.

శిఖరిణీ వృత్తం:

"తపోదాంతే భక్తే కురుకురు దయాం తత్ హృదయమం
డపేటత్వం నిత్యం భగవతి! శివానందలహరి
శివస్తావా నేవ త్వయిగత మహాశక్తి విభవః
వయం కేవాస్తోతుం శుభరుచి లకారార్థ విభవే"

వస్తావా అన్న పదం సంధిగతంగా తయారు కాగా, చిలకాలో లకారార్థ విభవగా అమ్మగారే ప్రత్యక్షమయ్యారు. తెలుగులో చేసిన దత్తపదులు కూడా రమ్యాతిరమ్యములే. లోకోత్తర భావనలను అలవోకగా నిక్షిప్తం చేసి శ్రీ నాగఫణి శర్మగారు వర్ణించిన పద్యాలు తెలుగు భారతికి నైవేద్యాలుగా భాసిల్లుచున్నాయి. కవితాత్మక గాంభీర్య పదగుంఫన శ్రీ శర్మ గారి జీవలక్షణం. దానికి నిదర్శనంగా తిరుపతి వెంకన్న శబ్ద బ్రహ్మంగా వర్ణించిన పద్యం ఇలా ఉన్నది.

మ॥ "తిరునామంబులు తీర్చి శేషగిరిపై దేవేరితో తేరిపై
వరశంఖంబును చక్రమున్ గలిగి దీవ్యత్కౌస్తుభోరస్కుడై
పరమామ్నాయ రహస్యమంత్రపదమా బ్రహ్మోత్సవ ప్రాభవ
స్ఫురితానేక విధాన భావశబలీ! పూర్ణాకృతీ! తిర్పతీ!

పరమామ్నాయ రహస్యమంత్ర పరమైన పరబ్రహ్మమే తేరిపై ఊరేగుతున్నాడన్న భావనలోని గాంభీర్యం నాన్యతోదృశ్యము.

అవధాన నందనవనంలో నడిచే భద్రగజం వంటిది శ్రీ నాగఫణి శర్మగారి పద్యం. మందాకినీ పావిత్ర్యం, శివ జటాజూట వినిర్గతవేతము, నవరసమాధుర్యము, సంగీత చితము నాలుగు పాదాలుగా నాలుగు కాలాలు పరిధవిల్లే పద్యాలను శ్రీ మాడుగుల నాగఫణి శర్మగారు ఆశువుగా రచిస్తున్నారు. నిరుపమాన కృషితో అవధాన సరస్వతీ పీఠం నెలకొల్పిన వీరు అవధాన సరస్వతికి నిలువనీడ నిచ్చిన నిలువెత్తు భక్తుడైనారు. పద్యానికి ప్రతిష్ఠ, గేయానికి విశిష్ఠత, అవధానానికి వైభవం వీరు సమకూర్చిన ఆభరణాలు. శ్రీ నాగఫణి శర్మగారి వాణి విస్తృతమైనది.

ఇటువంటి నాగఫణిశర్మగారికి అవధానరంగంలో అవధాన కళకే మొట్టమొదటిసారిగా భారత సర్వోన్నతపౌర పురస్కారం "పద్మశ్రీ" రావడం - అవధానులకు, అవధానకళకు వారి వల్ల ఏర్పడిన సామ్రాజ్య గౌరవం.

ఇంతపెద్ద కొండను అద్దంలో చూపే ప్రయత్నమిది. విజ్ఞులు గ్రహింతురుగాక!



ఆముదాల మురళి

మండపేట చెఱువు దగ్గర మాడుగుల నాగఫణిశర్మ



1992 మే నెల 9,10,11 తేదీలలో కాకినాడ తిరుమల తిరుపతి దేవస్థానం వారి కళ్యాణ మండపంలో "స్వర్ణ కంకణ విభూషితులు – శతావధాని సమ్రాట్ పద్మశ్రీ శ్రీ మాడుగుల నాగఫణిశర్మగారి శతావధానం జరిగింది. అందులో పృచ్ఛకులు ఇచ్చిన దత్తపదులలో "మండపేట పోదాం వస్తావా చిలకా" (అమ్మవారి ప్రార్థన) అను ఒక దత్తపది అందరి హృదయాల్లో ఒక మెరుపులా మెరిసి, సహజ లక్షణాన్ని కోల్పోయి, రసజ్ఞుల గుండెల్లో నేడు కూడా స్థిరపడింది.

ఆ దత్తపది – "మండపేట పోదాం వస్తావా చిలకా (అమ్మ వారి ప్రార్థన)

ఇచ్చిన వారు – డా. చెఱువు సత్యనారాయణ శాస్త్రి యమ్.ఎ. పిహెచ్.డి. వ్యాకరణసాహిత్య, విద్యా వాచస్పతి, అవధాన విద్యావాచస్పతి, అవధాని శేఖర – తణుకు

ఇచ్చిన దత్తపదిలోని నాలుగు పదాలతో (మండపేట ,పోదాం, వస్తావా, చిలకా) అమ్మవారిని స్తుతిస్తూ మాడుగుల నాగఫణిశర్మగారు సంస్కృత శిఖరిణీ వృత్తంలో ఇలా పూరించారు.

పూరణ శ్లోకం ఇది

తపోదాంతే భక్తే కురుగురు దయాంతత్ హృదయమం
డపేటత్వం నిత్యం భగవతి ! శివానందలహరీ
శివస్తావానేవత్వయిగత మహాశక్తి విభవః
వయం కేవాస్తోతుం శుభరుచిలకారార్థ విభవేం

భావం :- ఓ భగవతీ! నువ్వు శివునికి ఆనందలహరి వంటిదానివి (అత్యంత ప్రీతిపాత్రురాలివి). తపస్సు యొక్క కష్టాలను ఓర్చుకోగల భక్తుని హృదయమండపంలో దయతో నిత్యం నివసించు. శివుడు లాంటి గొప్పవాడే నీ వలననే మహాశక్తి వైభవాన్ని పొందాడు కదా! అలాంటి మంగళకరమైన కాంతితో, 'లం' అను బీజాక్షరానికి సంబంధించిన గొప్ప అర్థవైభవం కల నిన్ను స్తుతించడానికి మేమెంతటి వారము? (అంటే, నిన్ను స్తుతించడం మాకు సాధ్యం కాదు).

పదాల విశ్లేషణ, క్లిష్టత & పోలికలు

ఈ దత్తపది ఈ శతావధానంలోనే మిక్కిలి కష్టమైనదిగా పెద్దలచే పేర్కొనబడింది. దీనికి ప్రధాన కారణాలు

1. అర్థపరమైన చిక్కు: లౌకికం నుండి ఆధ్యాత్మికం

ఇచ్చిన వాక్యం "మండపేట పోదాం వస్తావా చిలకా" అనేది పూర్తిగా లౌకికమైన, మామూలు వ్యవహారంలో వాడే మాటల సమూహం. దీనిని అమ్మవారి స్తుతికి అన్వయం చేస్తూ పూరించడం చాలా కష్టం. ఈ లౌకిక వాక్యానికి ఆధ్యాత్మిక అర్థాన్ని ఆపాదించడం మామూలు విషయం కాదు.

2. శబ్దపరమైన చిక్కు: శిఖరిణీ వృత్తం & మండపేట

దత్తపదిని శిఖరిణీ వృత్తంలో పూర్తి చేయమని కోరడం ఈ సమస్యకు మరింత కష్టాన్ని పెంచింది.



శిఖరిణీ వృత్త లక్షణం: 17 అక్షరములు. 25 మాత్రలు. ప్రతి పాదములో య, మ, న, స, భ, వ(లగ) గణము లుంటాయి. "మండపేట" శబ్దం: దీని అక్షరాలు (మం, డ, పే, ట) వరుసగా గురువు, లఘువు, గురువు, లఘువుగా ఉంటాయి. శిఖరిణి పాదంలో మధ్యలో ఈ వరుస గణాలను (గురువు, లఘువు, గురువు) వేయడానికి అవకాశం లేదు, ఎందుకంటే శిఖరిణీ గణాల క్రమం దానికి విరుద్ధంగా ఉంది. మాడుగుల వారు ఈ క్లిష్టమైన పరిస్థితిని గుర్తించి, ఒకే మార్గాన్ని అనుసరించారు. ఛందస్సు నియమాన్ని పాటిస్తూ ఉండేలా, ఒక పాదం చివర 'మం' (గురువు) అక్షరాన్ని, రెండవ పాదం మొదట్లో 'డపేట' అనే మిగిలిన భాగాన్ని చేర్చారు.

తెలుగు పదాల సంస్కృతీకరణ

"పోదాం", "వస్తావా" అనే పదాలు కేవలం తెలుగు పదాలు మాత్రమే కాదు, అవి శుద్ధ వ్యావహారికాలు మరియు కొంతవరకు గ్రామ్యాలు కూడా. ఛందస్సు పరంగా పెద్ద కష్టం లేకపోయినా, వీటిని ఉన్నతమైన ఆధ్యాత్మిక భావంతో, ప్రసిద్ధ సంస్కృత పదాల కూర్పుతో (సంవిధానంతో) సంస్కృతీకరించడం ఎంతో కష్టమైన పని. శ్రీ మాడుగుల వారు ఈ క్లిష్టతను సాధించారు.

శ్లోకంలోని పదాల విశ్లేషణ చేద్దాం.

"భగవతీ"

భగవతీ అంటే స్త్రీ దేవత అని అర్థం. ఇది సాధారణంగా దుర్గాదేవి, లక్ష్మీదేవి, సరస్వతీదేవి లేదా ఏదైనా ఇతర శక్తి స్వరూపాన్ని



సూచించడానికి వాడే గౌరవప్రదమైన నామం.దీనికి పురుష రూపం భగవాన్ అంటే దేవుడు లేదా విష్ణువు/శివుడు.భగ శబ్దానికి యోని అనే గాక ఐశ్వర్యం, ధర్మం, వైరాగ్యం, జ్ఞానం మొదలైన చాలా అర్థాలు ఉన్నాయి. అవి కలిగినవాడు భగవంతుడు/ భగవానుడు. స్త్రీదేవత భగవతి.సాహిత్యంలో లేదా పూజలలో అమ్మవారిని ప్రార్థించేటప్పుడు, లేదా గౌరవంతో సంబోధించేటప్పుడు ఈ పదాన్ని ఉపయోగిస్తారు.

"తపోదాంతే"

"తపస్సు యొక్క కష్టాలను ఓర్చుకోగల (దాంత) భక్తుని యందు (భక్తే)..."అంటే, అమ్మవారు కష్టాలను సహించగలిగే, ఇంద్రియ నిగ్రహం కలిగిన భక్తుని హృదయమండపంలో దయతో నివసించాలని అవధాని ప్రార్థన. (పోదాం అను తెలుగు పదం త "పోదాం" లో అవధాని గారి ప్రతిభతో కలిసిపోయింది.

"హృదయమండపేటత్వం"

ఓ భగవతీ! (భగవతి), నీవు హృదయం అనే మండపంలో (హృదయమండపే) నిత్యం నివసించు (అటత్వం నిత్యం). ఈ పదాలను వాడడం ద్వారా, అవధాని గారు దత్తపదిలో ఇవ్వబడిన మండపేట అనే శబ్దంలోని చివరి అక్షరాన్ని 'టత్వం' అనే పదంగా మార్చి, దానికి "నివాసం" అనే ఉదాత్తమైన ఆధ్యాత్మిక భావాన్ని ఇచ్చి, కవితాత్మకంగా పూరణను పూర్తి చేశారు.

"శివానందలహరీ"

శివానందలహరీ అనేది ప్రసిద్ధ అద్వైత సిద్ధాంత కర్త అయిన ఆది శంకరాచార్యులు రచించిన ఒక గొప్ప స్తోత్రం (ప్రార్థనా గీతం).ఇది పరమశివుడిని కీర్తిస్తూ, ఆయన అనుగ్రహం, సంతోషం, దివ్యశక్తి గురించి చెప్పే 100 శ్లోకాల సంకలనం.. ఈ స్తోత్రాన్ని పఠించడం ద్వారా ఆ శివానందాన్ని అనుభూతి చెందుతామని నమ్మకం. దత్తపది పూరణలో ఈ పదాన్ని అమ్మవారిని సంబోధించడానికి వాడారు:ఇక్కడ శివానందలహరీ అంటే "శివుడికి ఆనంద తరంగాల వంటి దానవు" లేదా "శివుడికి పరమానందాన్ని కలిగించేదానివి" అని అర్థం.ఆదిశక్తి స్వరూపిణి అయిన అమ్మవారు (పార్వతి) శివుడికి అత్యంత ప్రీతిపాత్రురాలు, ఆయన ఆనందానికి మూలం కాబట్టి, ఈ సంబోధన ఆమె గొప్పతనాన్ని తెలియజేస్తుంది.ఇది సౌందర్యలహరి స్తోత్ర భావనకు దగ్గరగా ఉంటుంది, అక్కడ అమ్మవారు శివుడి శక్తిగా, ఆయన సంతోషానికి ఆధారంగా కీర్తించబడుతుంది. ఈ పదబంధం ద్వారా అవధానిగారు, దత్తపదిలో పూరించబడిన భగవతి (అమ్మవారు) యొక్క గొప్పతనాన్ని, ఆమె శక్తిని, శివుడితో ఆమెకున్న అనుబంధాన్ని చాలా ఉదాత్తంగా వర్ణించారు.

"శివస్తావానేవత్వయిగత మహాశక్తి విభవః"

"శివుడు (శివః) కూడా నీ యందు (త్వయి గత) మహాశక్తి (మహాశక్తి) వైభవాన్ని (విభవః) పొందినందువలననే అంతటి గొప్పవాడయ్యాడు (తావాన్ ఏవ)."అంటే, సాక్షాత్తూ పరమేశ్వరుడే తన సృష్టి, స్థితి, లయకారక శక్తిని, వైభవాన్ని నీ (అమ్మవారి) శక్తిని పొందుట ద్వారానే పొందాడు. కాబట్టి, అమ్మవారే సకల శక్తికి మూలం అని ఈ పాదం చాటి చెబుతోంది.

ఈ భావన హిందూ తత్వశాస్త్రంలో ముఖ్యంగా శక్తి ఉపాసనలో ప్రధానమైనది. ఈ పాదం యొక్క అంతరార్థం ఆది శంకరాచార్యుల సౌందర్యలహరి స్తోత్రంలోని మొదటి శ్లోక భావనతో సరిగ్గా పోలి ఉంటుంది: శివః శక్త్యా యుక్తో యది భవతి శక్తః ప్రభవితుం న చేదేవం దేవో న ఖలు కుశలః స్పందితుమపి భావం: శివుడు శక్తితో కూడి ఉంటేనే సృష్టి కార్యాలు చేయగలుగుతాడు (ప్రభవితుం). శక్తి లేకపోతే, ఆ దేవుడు కదలడానికి కూడా సమర్థుడు కాడు. అవధాని గారు కేవలం దత్తపదిని పూరించడమే కాకుండా, అమ్మవారి స్తుతికి సంబంధించిన అత్యంత ప్రామాణికమైన, ఉన్నతమైన శాస్త్ర భావనను ఇందులో ఇమిడ్చడం వారి ప్రతిభకు తార్కాణం.

"శుభరుచిలకారార్థ విభవేం"

మంగళకరమైన కాంతితో (శుభరుచి) మరియు 'లం' అనే బీజాక్షరం యొక్క గొప్ప అర్థ వైభవంతో (లకారార్థ విభవేం) కూడిన నిన్ను...



ఈ పదబంధం ద్వారా అవధాని గారు అమ్మవారిని కేవలం రూపంతోనే కాక, మంత్ర, బీజాక్షరాల శక్తితో ముడిపెట్టి స్తుతించారు. ఇది కేవలం కవితా వర్ణన మాత్రమే కాదు, తాంత్రిక మరియు శ్రీవిద్య సంప్రదాయంలోని లోతైన ఆధ్యాత్మిక భావాన్ని కూడా సూచిస్తుంది.అమ్మవారికి ఉండే పవిత్రమైన కాంతిని (శుభరుచిని) మరియు ఆమె బీజాక్షరాల (లం) ద్వారా వ్యక్తమయ్యే అనంతమైన వైభవాన్ని ఈ పదం కీర్తించింది. 'ల'కారం అంటే 'లం' అనే బీజాక్షరం . తంత్ర శాస్త్రంలో, 'లం' అనేది పృథ్వీ తత్వానికి (భూమికి) లేదా కొన్ని సందర్భాలలో లక్ష్మీదేవికి సంబంధించిన బీజాక్షరం. ఈ సందర్భంలో ఇది మూలాధార చక్రాన్ని (భూమి తత్వాన్ని) సూచించవచ్చు లేదా కేవలం బీజాక్షర శక్తిని సూచించవచ్చు.లలితా సహస్రనామం లేదా ఇతర దేవీ స్తోత్రాలలో దేవిని మంత్రరూపిణి, బీజాక్షరమయిగా వర్ణిస్తారు. ఉదాహరణకు: ''బీజరూపా, మంత్రరూపా'' తాంత్రిక సాహిత్యం ప్రకారం, ప్రతి దేవతకు ఒక బీజాక్షరం ఉంటుంది, దాని ఉచ్చారణ ద్వారా ఆ శక్తిని ఆవాహన చేయవచ్చు.ఈ విధంగా, అవధాని గారు లౌకిక దత్తపదిని కూడా అత్యుత్తమ ఆధ్యాత్మిక, శాస్త్రీయ ప్రమాణాలతో కూడిన స్తుతిగా మార్చడంలో విజయం సాధించారు.

"వయం కేవాస్తోతుం"

నిన్ను (అమ్మవారిని) స్తుతించడానికి (ఆస్తోతుం) మేము (వయం) ఎంతటి వారము (కే)?

అంతకుముందు పాదంలో శివుడే నీ శక్తి వలన గొప్ప వాడయ్యాడు అని చెప్పిన తర్వాత, చివరగా మానవులమైన మేము (వయం) ఆ శక్తి స్వరూపిణిని స్తుతించడం సాధ్యం కాదు, మేము ఎంతటి వారము? అని వినయంతో, భక్తి భావంతో ప్రశ్నించుకున్నారు.ఈ వాక్యం నిర్వేద భావాన్ని మరియు అమ్మవారి యొక్క అనంతమైన గొప్పతనాన్ని సూచిస్తుంది. గొప్పవారిని స్తుతించడానికి తాము అర్హులు కాదనే వినయ భావం ఇందులో వ్యక్తమవుతుంది. ఇటువంటి వినయభరితమైన భావన భక్తి సాహిత్యంలో సర్వసాధారణం. మహాకవులు, భక్తులు తమ దైవ స్తోత్రాన్ని ముగిస్తూ, తాము దైవం యొక్క గొప్పతనాన్ని పూర్తిగా వర్ణించలేమనే భావాన్ని వ్యక్తం చేస్తారు:సంస్కృత స్తోత్రాలలో: "న తే మహిమ్నః స్తోతారమిహ కశ్చిత్" (నిన్ను స్తుతించేవారు ఎవరూ లేరు) లాంటి వాక్యాలు కనిపిస్తాయి, అంటే నీ గొప్పతనం అంతా వర్ణించడం ఎవరికీ సాధ్యం కాదు అని అర్థం. అవధాని గారు తమ కవితా పటిమను ప్రదర్శిస్తూనే, చివరకు భక్తి యొక్క వినమ్రతను ఈ పాదంలో అద్భుతంగా పలికించారు.

ఇలా మండపేట చెఱువు దగ్గర శ్రీ మాడుగుల నాగఫణి శర్మ కవితా సముద్రమై ప్రవహించి జేజేలు అందుకొన్నారు.

పృచ్ఛకులయిన డా॥ చెఱువు సత్యనారాయణ శాస్త్రిగారిని ఇదే మండపేట దత్తపది వారి శతావధానంలో కొద్ది మార్పులతో వెంబడించింది. అవధాన వాచస్పతి చెరువు సత్యనారాయణ శాస్త్రి గారి "సంస్కృత సంపూర్ణ శతావధానం "1996 ఏప్రిల్ 5,6,7 తేదీలలో దేదీప్యమానంగా జరిగింది . ఈ శతావధానంలో పెద్దలు అవధాని శ్రీ ధూళిపాళ మహా దేవమణిగారు, మండపేట, వచ్చేశా, ఏదీ నీ సత్తా అనేపదాలిచ్చి సరస్వతీ దేవి ఆశీస్సుగా చెప్పమన్నారు. దానిని వారు మాడుగుల వారి వలె సమర్థవంతంగా పూరించారు.

ఉపసంహారం

పుంభావ సరస్వతి పద్మశ్రీ మాడుగుల నాగఫణి శర్మగారికి దర్శనం మాసపత్రిక వారు చేస్తున్న గురు సత్కారం ప్రశంస నీయమైనది. శ్రీ మారుమాముల వేంకటరమణ శర్మ గారు, ఈ సత్కృతి నిర్వాహకులు అందరూ ధన్యులు. స్వస్తి.



ఆచార్య తాడేపల్లి పతంజలి



సరస్వతీ ఉపాసన సారస్వత ఉద్దీపన

తెలుగు సాహిత్య చరిత్రలో అవధాన రంగం సమున్నతమైనది. ఈ రంగానికి గత అర్ధ దశాబ్దంగా వైభవాన్ని సంతరింపజేసిన ప్రజ్ఞాని బ్రహ్మశ్రీ మాడుగుల నాగఫణి శర్మ. అష్టావధానం నుంచి శత, సహస్రా వధానాల దాకా ఎంతో మంది అవధాన కళా ప్రదర్శనలో వెలుగొందడానికి మార్గదర్శకులు వీరే. ముఖ్యమంత్రులే కాక, దేశ ప్రధానమంత్రి సైతం వీరి అవధాన కళను ప్రశంసించి గౌరవించడం తెలుగులో అవధాన విద్య ప్రాభవానికి నిదర్శనం. మాడుగుల వారి సాహిత్య ప్రస్థానం భవిష్యత్ తరాలకు ఒక దిక్సూచి.

30 ఏళ్లనాటి మాట. నేను కడప ఆకాశవాణి డైరెక్టరుగా 1993-95 మధ్య పనిచేశాను. అప్పుడు అక్కడ ప్రతిష్ఠాత్మకమైన రామకృష్ణా జూనియర్ కాలేజిని న్యాయవాది ఆర్. రంగనాథం సమర్థవంతంగా నడిపేవారు. ఆ విద్యాసంస్థలో ప్రముఖ పండితులు డా. పుట్టపర్తి నారాయణాచార్యులు కొంతకాలం బోధించారు. అదే విద్యాసంస్థలో మాడుగుల నాగఫణి అధ్యాపకులుగా చేరారు. మేమిద్దరం తరచూ కలిసి సాహిత్య చర్యలు చేసేవారం. అవధానిగా ఆయన అప్పటికే లబ్ధ ప్రతిష్ఠులు.

నాగఫణి శర్మ తిరుపతి శ్రీ వేంకటేశ్వర ప్రాచ్య కళాశాలలో చేసిన విద్యాభ్యాస పునాదులు పటిష్ఠంగా ఉన్నాయి. స్వయంగా అష్టావధాని అయిన గౌరీపెద్ది రామ సుబ్బశర్మ శిష్యరికం ఆయనకు పాండితీ ప్రకర్షను చేకూర్చింది. అక్కడే వాగ్దేవీ పాద మంజీరాల ఘలంఘలలు శర్మ మస్తిష్కంలో నినదించాయి. ప్రతిభా వ్యుత్పత్తులు జన్మతః సిద్ధించిన వ్యక్తి కావడం వల్ల భవిష్యత్ కాలంలో ఆయన అవధాన పాండితికి ఆదిభూషణాలు అయినాయి. తాను జన్మించిన అనంతపురం జిల్లా తాడిపత్రిలోని భగవంతుని కృపాకటాక్ష వీక్షణాలు ప్రసరించాయి.

"ప్రపేదిరే ప్రాక్తన జన్మవిద్యాః" అన్న రీతిలో నాగఫణి శర్మ 14వ ఏటనే అతి చిన్నవయసులో తొలి అష్టావధాన ప్రదర్శన విజయవంతంగా నిర్వహించిన ధీమణి. తాను తిరుపతిలో చదివిన సాహిత్య శిరోమణి డిగ్రీ అవధాన శిరోమణిని చేసింది. ఆపైన ఆంధ్ర విశ్వవిద్యాలయం నుండి పి.ఓ.యల్. పూర్తి చేశారు.

ఆయన నిరంతర విద్యార్థి అనడానికి నిదర్శనం – మైసూరు విశ్వవిద్యాలయం నుండి సంస్కృత ఎం.ఏలో నెగ్గారు. ఢిల్లీలోని రాష్ట్రీయ సంస్కృత సంస్థానం నుండి 'శిక్షాశాస్త్రి' పట్టా లభించింది. విజ్ఞాన తృష్ణతో తిరుపతి రాష్ట్రీయ సంస్కృత విద్యాపీఠం వారికి సమర్పించిన సిద్ధాంత వ్యాసానికి డాక్టరేట్ లభించింది అలా విద్యాసుగంధాలు వెల్లివిరిశాయి.

తిరుమలేశుని సన్నిధిలో ... : భగవంతుని లీలలు అనేక రకాలు. తిరుమల తిరుపతి దేవస్థానం వారు నాగఫణిశర్మను

హిందూధర్మ ప్రచార పరిషత్‌లో అదనపు కార్యదర్శిగా 1990లో నియమించారు. టీటీడీ కార్యనిర్వహణాధికారి యం.వి.యస్. ప్రసాద్ ప్రత్యేక చొరవతో నాగఫణి శర్మ ధార్మిక ప్రసంగాల ద్వారా ధర్మప్రచారం గావించారు. స్వతంత్ర భావాలుగల శర్మ, రెండేళ్ళు ఆ పదవిలో కొనసాగి విరమించుకొన్నారు.

మహాసహస్రావధానం : నాగఫణిశర్మ అవధాన జైత్రయాత్రలో సువర్ణాధ్యాయం ప్రధానమంత్రి పి.వి. నరసింహారావు 1996లో ముఖ్య అతిథిగా పాల్గొనడం. సాహితీప్రియుడు, బహుభాషావేత్త మూర్తీభవించిన పాండిత్య స్ఫూర్తిగల పి.వి. హైదరాబాదులోని లలితకళా తోరణంలో జరిగిన అవధానసభలో మాట్లాడారు. అవధానంలోని క్లిష్టతను పేర్కొంటూ నాగఫణిశర్మ ప్రతిభా వ్యుత్పత్తులను బహుధా ప్రశంసించారు. 24 రోజులపాటు 1116 మంది పృచ్ఛకులతో వైభవంగా జరిగిన అవధాన ప్రదర్శన అది. దేశ ప్రధాని పాల్గొనడం విశేషమైతే తానూ పృచ్ఛకుడిగా పాల్గొన్నారు. "తాను సమయాభావబాధితుడిననీ, తాను చేస్తున్నదీ అవధానమన్నారు. తెలుగులో భావంతో పాటు, పాండిత్యము, శబ్దాధిపత్యము అవసరమన్నారు. నన్నయకాలం నుండి నేటివరకు తెలుగు సాహిత్య విశిష్టత అలానే కొనసాగుతోంది. రాఘవ పాండవీయము, యాదవ రాఘవపాండవీయం వంటి ద్వ్యర్థి త్ర్యర్థికావ్యాలు ఇతర భాషలలో లేవు. తెలుగులో, దక్షిణభాషలవారికీ అవధానాలు ప్రత్యేకత. ధారణ అనేది అవధానంలో ప్రముఖం. వందల సంవత్సరాలుగా అవధానులు తెలుగునాట విలసిల్లారు. పార్లమెంటులో జవాబులు చెప్పినట్లు చెప్పాలి. దీనికి జీవితకాల సాధన అవసరం. ఈ అవధాన ప్రక్రియ అంతరించి పోకుండా చూడవలసిన బాధ్యతవుంది. శర్మ కొందరు యువకులకు ఈ విద్యలో శిక్షణ ఇవ్వాలి. ధారణాశక్తిని, పద్యరచనను నేర్పించాలి. దీనినొక శాస్త్రంగా, ఆర్ట్‌గా అభివృద్ధి చెయ్యాలి. ఈయన "హ్యూమన్ కంప్యూటర్ అని అభినందించారు పి.వి." సభలో పద్మభూషణ్ డా.సి. నారాయణరెడ్డి విశిష్ట అతిథి.

పృచ్ఛకుడిగా పి.వి. చమత్కార సంషభాషణ చేశారు. "గడ్డివాములో సూది వెదికినట్లుగా వుంటుంది" అన్నారు పి.వి. "సకలభారతమును శాసించగలవారేడు ప్రశ్న వేయకుండ ప్రశ్నవేసె" అని నాగఫణిశర్మ ఆశువుగా సమాధాన పద్యరచన చేశారు. అదొక చరిత్రాత్మక సన్నివేశం.

అవధాన ప్రదర్శనా వైదుష్యం... జైత్రయాత్రలు : 1985లో అనంతపురంలో 80 మంది పృచ్ఛకులలో తొలిసారిగా సంస్కృతాంధ్ర దశగుణితాష్టావధాన ప్రదర్శన పండితలోకాన్ని మెప్పించేలా నాగఫణిశర్మ చేశారు. ఉభయ భాషలలోను ఆయన పాండితీ ప్రతిభకు అది నిదర్శనం.



1987లో నన్నయ భారతాంధ్రీకరణ చేసిన రాజ మహేంద్రవరంలో 116 మంది పృచ్ఛకులలో సంస్కృతాంధ్ర శతావధానం నిర్వహించారు. అదొక చారిత్రక సంఘటన.

1989లో హైదరాబాదులోని నల్లకుంట శంకర మఠంలో పూజ్యశ్రీ జగద్గురు శ్రీశ్రీశ్రీ భారతీతీర్థ స్వామి శృంగేరీ పీఠాధిపతి సమక్షంలో సంపూర్ణ సంస్కృత శతావధానం నిర్వహించి సత్కృతులయ్యారు.

1990లో 108 మంది పృచ్ఛకులతో వరంగల్‌లో సంస్కృతాంధ్ర శతావధానము, 1991లో రాష్ట్రపతి శంకర దయాళ్‌శర్మ సమక్షంలో తిరుపతిలో సంస్కృతాష్టావధానము, 1992లో కాకినాడలో 112 మంది పృచ్ఛకులతో సంస్కృతాంధ్ర శతావధానము, 1994లో విశాఖపట్నంలో 153 మందిలో మహాశతావధానం, 1995లో ముఖ్య మంత్రి నందమూరి తారకరామారావు సమక్షంలో 225 మందితో ద్విశతావధానము, 1996లో ప్రధాని సమక్షంలో మహా సహస్రావధానం, 1997-98 మధ్య ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ముఖ్య అతిథిగా హైదరాబాదులో 2116 మందితో బృహత్ ద్విసాహస్రావధానము, 1999లో అమెరికాలోని న్యూజెర్సీలో ఏకదినశతావధానం, 2000 సంవత్సరం న్యూఢిల్లీలో ప్రధాని అటల్ బిహారీ వాజపేయి ప్రశంసలతో 'తరుణ తపస్వి - బిరుద సత్కారము, అదే సంవత్సరం వారణాసిలోని సంపూర్ణానంద



సంస్కృత విశ్వవిద్యాలయంలో సంస్కృత శతావధానం, 2001లో హైదరాబాదులో అవధాన సరస్వతీ పీఠంలో 225 మందితో "ఆమనిలో అవధానం" 2002లో ప్రేక్షకులంతా పృచ్ఛకులే ప్రదర్శన అమెరికాలో. 2003లో హైదరాబాదులో పంచశతావధానం, 2005-2006 మధ్య అమెరికాలోని పలు రాష్ట్రాలలో శతావధానాలు, 2008, 2009లో సంస్కృతాంధ్ర శతావధానాలు (హైదరాబాదు); 2013లో అవధాన విజయిని; 2014లో ఢిల్లీలో, శృంగేరీలో, 2015లో అనంతపురంలో సంస్కృతాంధ్ర దశగుణితాష్టావధానం; 2019లో శృంగేరీలో, 2021 శ్రీకాళహస్తిలో, 2023లో తిరుపతి జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయంలో - ఇలా ఎన్నెన్నో అవధాన జైత్రయాత్రలు కొనసాగించారు బహుముఖ ప్రజ్ఞాశాలి నాగఫణిశర్మ.

ఆంధ్రప్రదేశ్ అధికారభాషాసంఘ అధ్యక్షులుగా రాష్ట్రవ్యాప్తంగా పర్యటించారు. ఆర్.టి.సి. బస్సు ప్లేట్లపై తెలుగు సంఖ్యలు ముద్రించే స్థితి నెలకొల్పారు.

అవధాన సరస్వతీపీఠం : పితృపాదులు నాగభూషణశర్మ (కడవకొలను గ్రామం, తాడిపత్రి, అనంతపురం జిల్లా) వద్ద వేద విద్యలనభ్యసించిన నాగఫణిశర్మ పురాణేతిహాసాలను చిన్నతనంలోనే ఔపోశన పట్టారు. ఆంధ్రదేశంలో అవధాన విద్యావికాసానికి నడుం కట్టారు. తిరుమల తిరుపతి దేవస్థానం వారు ప్రచురించిన శ్రీ మద్భాగవత ప్రాజెక్టులో పరిశోధనలు కొనసాగించారు. 1995లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సౌజన్యంతో భాగ్యనగరం నడిబొడ్డున మాదాపూర్‌లో సువిశాల ప్రాంగణంలో అవధాన సరస్వతీపీఠం నెలకొల్పారు. అక్కడ సరస్వతీమాత సుందర విగ్రహానికి నిత్యం వేద పండితులచే అర్చనలు కొనసాగుతున్నాయి. భక్తజనులు పర్వదినాలలో విశేషంగా సందర్శించి సరస్వతీ మాత అనుగ్రహ పాత్రులవుతున్నారు. ఆధ్యాత్మిక జిజ్ఞాసువులకిది పర్యాటక కేంద్రమైంది. అరుదైన అవధాన విద్యను యువతలో వ్యాప్తి చేయడానికి అన్ని వర్గాల వారిని ప్రోత్సహించడం వీరి లక్ష్యం. వేదపాఠశాలలో వేదా ధ్యయనము, గోశాలలో నిత్య గోపూజ, సక్రమంగా జరుగుతున్నాయి.

గతంలో శ్రీ కుప్పా కృష్ణమూర్తి (దత్తపీఠం, మైసూరు, వేద పాఠశాల) హైదరాబాదులో వేదగణిత ప్రాశస్త్య పరిశోధనలపై ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైంటిఫిక్ రీసర్చ్ ఆన్ వేదాస్ - స్థాపించారు. వారు మైసూరు దత్తపీఠంలో వేదపాఠ నిర్వహణకై మకాం మార్చారు.



ఆ సందర్భంలో ఆ సంస్థ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించగల నాగఫణిశర్మకు అప్పగించారు. అవధాన సాహిత్య పీఠంతోబాటు I Serve బాధ్యతలు కూడా శర్మ చేపట్టారు.

నవరాత్రులలో మూలానక్షత్రం నాడు పీఠంలో శర్మ బాలబాలికలకు నాలుకపై బీజాక్షరాలను లిఖిస్తారు. అదే రీతిలో అక్షరాభ్యాస కార్యక్రమాలను తల్లిదండ్రుల సమక్షంలో నిర్వహిస్తారు. అదొక పండుగ. నవరాత్రులలో సరస్వతీమాతకు, పదిరోజులు విశేషాలంకారాలు సమకూరుస్తారు. అప్పుడు ఆయన ప్రవచనాలు వినడానికి నలుమూలల నుండి జనం విచ్చేస్తారు.

భక్తులు కూర్చొని ఆలకించేందుకు విశాలమైన ఆడిటోరియం నిర్మించారు. శ్రీ పంచమి పర్వదినాన బాసర సరస్వతీ క్షేత్రంలో జరిగే విధంగా ఇక్కడి సరస్వతీ పీఠంలో అక్షరాభ్యాసం నిర్వహిస్తారు. మారుమాముల దత్తాత్రేయశర్మ, వెంకటరమణ శర్మ సోదరులు నిర్వహిస్తున్న అవధాన విద్యావికాస పరిషత్ కార్యక్రమాలను నాగఫణిశర్మ ప్రోత్సహిస్తున్నారు.

విశ్వభారతం – సంస్కృత మహాకావ్యం : 'నానృషిః కురుతేకావ్యం' అన్నారు పెద్దలు. ఋషి కాని వాడు మహాకావ్య నిర్మాణం చేయలేడు. సంస్కృతంలో అపార పాండిత్యప్రకర్షగల నాగఫణిశర్మ కరోనా సమయంలో 2021లో దీక్షాదక్షతలతో 'విశ్వభారతం' సంస్కృత మహాకావ్యం నిర్మించారు. అష్టాదశ కల్పనలతో, అష్టాదశ ప్రకరణాలలో 350 ఛందోరీతులలో 2700 శ్లోకాలలో కావ్యసృష్టి జరిగింది. 'మేరాభారత్ మహాన్' అనే నినాదంతో భారతమాత ఘనకీర్తిని కావ్యస్థం చేశారు. భారతీయ సంస్కృతీ సంప్రదాయాలకు అద్దం పట్టారు.

ఈ మహాకావ్య నాయకుడు ధర్మపురుషుడు. నాయిక పరమపూజ్య భారతాంబ. వివిధ సంస్కృతులను, ప్రాంతాలను బహుధా వర్ణించారు. సమస్త విషయాలను కథా సంవిధానంలో భాగంగా కవి సుప్రతిష్ఠితం చేయగలిగారు. ఈ గ్రంథాన్ని రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ సర్‌సంఘ్ చాలక్ మోహన్ భగవత్ హైదరాబాదులో జరిగిన సభలో ఆవిష్కరించి నాగఫణి శర్మ పాండిత్యాన్ని బహుధా ప్రశంసించారు.



హిందూత్వం అన్నా, భారతీయత అన్నా నాగఫణి శర్మ పులకిత గాత్రులవుతారు. ఈ కావ్యాన్ని హైదరాబాదు కేంద్రీయ విశ్వవిద్యాలయ పూర్వ ఆచార్యులు వై.వి. రమణారావు హిందీలోకి అనువదించారు.

నవీన – అవధాన యుగకర్త : నాగఫణి : 1990 నాటికే అవధానిగా ఎంతో లబ్ధప్రతిష్ఠులైన మాడుగుల నాగఫణిశర్మ 1995 ఏప్రిల్‌లో సంస్కృతాంధ్ర భాషలలో "ద్విశతావధానం" చేశారు. అంతవరకూ ఎవరూ ఊహ కూడా చేయని ఈ అపూర్వ ప్రయోగానికి నాటి ముఖ్యమంత్రి – ఎన్.టి. రామారావు ప్రోత్సాహం ఎంతో లభించింది. డా॥ కె.వి. రమణాచారి వంటి వారు ఈ సభానిర్వహణ సారథులైనారు. హైదరా బాదు రవీంద్రభారతిలో సాగిన ఈ సభకు మొదటి రోజు సభా ప్రారంభానికి వచ్చిన ముఖ్యమంత్రి మళ్ళీ ఐదవ రోజు శర్మని సత్కరించడానికి స్వయంగా విచ్చేశారు. "అవధాన సహస్రఫణి" బిరుదుతో శర్మగారిని సత్కరిస్తున్నపుడు– "ఇక మీకు కనకాభిషేకాలు జరగాలి" అని ఆకాంక్షిస్తూ – "మీరు సహస్రావధానం చెయ్యాలి, మేము చూడాలి" అని రామారావు అనడం – శ్రీ గణపతి సచ్చిదానందస్వామి వారు ఆసీనులై ఆశీర్వ దించడం – ఇదంతా అవధాన యుగానికి ఒక వైభవశ్రీకారం. తిరుపతి వేంకటకవులు ఎలా అయితే నాటి అవధాన యుగ ప్రారంభకర్తలో అలా ఈ "ద్విశతావధానం" అవధానసారస్వత చరిత్రకు నూతన యుగ ప్రారంభం చేసింది. ఈ నవీన అవధానయుగ ప్రారంభకర్త నిర్ద్వంద్వంగా నాగఫణిశర్మ.

"మహాసహస్రావధానం" అన్నమాట నాగఫణిశర్మ మొట్టమొదట ప్రారంభించారు. వారు ప్రారంభించాక ఎందరో అవధానులు యథాక్షరంగా అనుసరించారు. నాగఫణిశర్మ ప్రభావం అవధానాలపై – తెలుగు సంస్కృతాల ప్రపంచంపై ఎంత ఉందీ అంటే – ఈనాటికీ ప్రతీ అవధానీ తానెన్ని అవధానాలు చేసినా శిఖరాయమానంగా – ద్విశతావధానం – ఆపై మహాసహస్రావధానం చెయ్యాలని తహతలాడుతుం టాడు. అదే నాగఫణిశర్మ యుగ ప్రభావం. అందుకే మహాసహస్రావధానం – ఒక చారిత్రక సన్నివేశం అంటున్నాను.

బృహత్ – ద్విసహస్రావధానం : అదేవిధంగా అవధానసారస్వత చరిత్రలో 2116 మంది పృచ్ఛకులతో హైదరాబాద్ లలిత కళాతోరణంలో 37 రోజులపాటు సంస్కృతాంధ్రాలలో సాగిన ఈ అవధానం మరొక అపూర్వ చారిత్రిక ఘట్టం.

అవధాన కళకు 'పద్మశ్రీ' : ఐదు దశాబ్దాలుగా నాగఫణి శర్మ అవధానం కోసం చేస్తున్న కృషి వలన నేడు భారత ప్రభుత్వం అవధాన కళను గుర్తించి ఈ రంగంలోనే 'పద్మశ్రీ' పురస్కారం వారికి ఇవ్వడం ఎంతో సమంజసం. నాగఫణిశర్మ ప్రతిభా వ్యుత్పత్తులను మెచ్చుకొన్న శృంగేరీ శారదా పీఠాధీశులు, కంచి కామకోటి పీఠాధిపతులు, దత్త పీఠాధిపతులు, ఆశీస్సులందించి సత్కరించారు. భారతదేశంలోనే కాక, ఖండాంతర ఖ్యాతిగల మాడుగుల నాగఫణి శర్మకు గురుసత్కారం సమర్పించడం అద్వితీయం. హిందూధర్మ పరిరక్షణకు నడుం కట్టుకొన్న దర్శనమ్ మాసపత్రిక రెండు దశాబ్దాలు మనుగడ సాగించి ముందుకు నడుస్తోంది. జయతుజయతు.



డా॥ రేవూరి అనంత పద్మనాభరావు



'పద్మశ్రీ'కారం అవధాన జ్ఞానపీఠం

"భారతీయ కళాస్వరూపమైన 'అవధాన విద్య'కు పునరు జ్జీవనం, విప్లవాత్మకమైన పునశ్చైతన్యం, ప్రభావాత్మక ప్రచారం, ప్రసారం ప్రభవింపజేసిన ప్రఖ్యాత సంస్కృతాంధ్రకవి డాక్టర్ మాడుగుల నాగఫణిశర్మకు 'పద్మశ్రీ' పురస్కారం సమర్పిస్తు న్నాము".. అని 'పద్మ' పురస్కార ప్రదాన మహోత్సవ శుభ వేళలలో భారత రాష్ట్రపతి శ్రీమతి ద్రౌపది ముర్ము భారత ప్రభుత్వ పక్షాన ప్రకటించారు.

అంతేకాదు! తన సుమధుర స్వరంతో, సుస్వర గానంతో, సృజనాత్మక విన్యాసాలతో, ఆధ్యాత్మిక జ్ఞానజ్యోతులను పంచుతూ అవధాన కళాస్వరూపాన్ని అఖండంగా అసంఖ్యాకులకు అందంగా అందించిన అద్వితీయమైన ఘనత, చరిత కూడా ఆయనదేనని భారత రాష్ట్రపతి 'కితాబు' ఇచ్చారు.

అవధానాల చరిత్రలో ఇది అద్భుతమైన, అపూర్వమైన సందర్భం, సంరంభం! అవధాన ప్రపంచంలో, భారతీయ భాషలలో, తెలుగుదే పైచెయ్యి, తెలుగువారిదే పైచెయ్యి! 'వేదావధానం'తో మొదలై, 'సాహిత్యావధానం' ప్రత్యేక విద్యగా నిర్మాణమై, కళగా విస్తరించిన చరిత్రలో సంస్కృతాంధ్ర భాషలలో అవధానములు నిర్వహించి శభాష్! అనిపించుకున్న చరిత్ర మనది.

ఆ చరిత్రను పునః లిఖించిన నేటి మేటి అవధానకవి మాడుగుల నాగఫణిశర్మ. తన అవధాన కళ ఉత్తరాదివారిని సైతం ఊపేసింది, దక్షిణాదివారిని దడదడలాడించింది, భారతేతరులను ప్రకంపితులను చేసింది.

వెరసి! రసిక సమూహాలను రంజింపజేసింది. 'హ్యూమన్ కంప్యూటర్!' అంటూ పీవీ నరసింహారావు వంటి బహుభాషా విదుడు, 'అపరచాణుక్యుడు' ప్రశంసలు కురిపించారు. 'తరుణ తపస్వి' అంటూ 'సుకవి' వాజ్‌పెయి తలలూచి తన్మయుడయ్యారు. 'విశ్వవిఖ్యాత నటసార్వభౌమ' నందమూరి తారకరామారావు 'అవధాన సహస్రఫణి' అంటూ బిరుదములు సమర్పించారు. ఇలా ఎందరో పెద్దలు నాగఫణిశర్మగారి 'అవధాన సరస్వతి'కి ఆరతులు పట్టారు.

పండితపామర రంజకంగా అవధానాలు నిర్వహించే ప్రజ్ఞ ఒకనాడు తిరుపతి వేంకటకవులలో పెద్దవారు చెళ్ళపిళ్ళ వేంకటశాస్త్రిగారికి ఉండేది, ఆ ప్రతిభ మళ్ళీ నాగఫణిశర్మకి వచ్చింది. పరమ ఆకర్షణా స్వరూపమైన రూపము, కవితా ద్వీపము కొప్పరపు సోదరకవులలో అగ్రజులు వేంకట సుబ్బరాయ కవిగారిది. ఆ ప్రకాశం మళ్ళీ మాడుగులవారికి దక్కింది. ఇది వేలజన్మల పుణ్యఫలం, కోటి రూపముల తపోబలం! పదునాలుగేళ్లు నిండకమున్నే అవధాన విద్యాప్రదర్శనలకు శ్రీకారం చుట్టిన 'అవధాన'శ్రీ'నాథుడు' నాగఫణిశర్మ. అష్ట, శత, సహస్ర, అనంత రూపాలలో వినూత్న విన్నాణాలు చూపించిన అవధాన ప్రయోగశాలి, పద్య, శ్లోక, గీత, నృత్య సంయుక్త సంపూజిత సరణి శ్రీ నాగఫణి.

"సుందరం సుందరం" అన్నట్లుగా మాడుగులవారి అవధాన ప్రస్థానమంతా సుందరం సుందరం! బహు సారస్వత బంధురం. తెలుగు పద్యానికి ఇంత ఆకర్షణ వుంటుందని, అవధానంలో అంత అందం, ఆనందం వుంటాయని ఈ తరాలవారికి చాటిచెప్పిన జగజ్జెట్టి నాగఫణి! ఒక చేత్తో అవధానాలు, మరో చేత్తో మహాకావ్యాలు, ఒక చోట ప్రవచనం, మరో చోట ప్రబోధ గీతం.. ఇలా సర్వాంగ సుందరంగా సాగుతున్న సహస్రఫణి శ్రీ నాగఫణి. ఇంతటితో ఆగక, పూర్వ 'కవిఋణం', 'ఋషి ఋణం' తీర్చుకుంటున్న ధన్యచరితులు కూడా. ధూర్జటి మహాకవి 'శ్రీ



కాళహస్తీశ్వర శతకం', కొప్పరపు కవుల 'దైవసంకల్పం కావ్యం' మాడుగుల నాగఫణిశర్మ వ్యాఖ్యాన వనంలో విరిసిన కల్పవృక్షాలు.

అవధాన సరస్వతికి కోటి దీపాల ప్రభలు కట్టిన ప్రతిభా భాస్వంతుడు. మాడుగుల నాగఫణిశర్మగారి సభలంటే వేలమంది ప్రజలు తండోపతండాలుగా తరలి వస్తారు. అతిరథ మహారథులు ఆత్మీయస్పర్శతో కదలివస్తారు. ఎందుకంటే? వారు కవితా ప్రదర్శనకై చేయెత్తగానే శబ్దార్థాలు "నేనే వచ్చెద నేనె వచ్చెద.. నేనే నేనే" అంటూ వచ్చి మీద పడతాయి! వచ్చి వూరుకుంటాయా? ఆనందతాండవం చేస్తాయి! నాగఫణిశర్మ వేల పద్యాల సృష్టి చేశారు, కోట్లమందికి రసానందాన్ని, జ్ఞానానందాన్ని, బ్రహ్మానందాన్ని పంచిపెట్టారు, పెడుతూనే వున్నారు. వీరి వంటివారి అవసరం ఈ జాతికి ఎంతో వుంది. వీరి నుంచి ఇంకా ఎన్నో రావాలి, వీరికీ ఎన్నో రావాలి. మాడుగుల నాగఫణిశర్మగారి మణిమకుటంలో ఎన్నో 'పద్మాలు' వచ్చి చేరాలి. వీరి 'అవధాన సరస్వతీ పీఠం' 'జ్ఞానపీఠ'మై అనంతంగా అఖండ జ్యోతులు వెలిగించాలి, 'తెలుగు' వెలుగై నిలవాలి.





మా శర్మ



తెలుగు వారికి స్వంతము, ప్రత్యేకము, తెలుగు సాహిత్యంలో విశిష్టము అయిన ప్రక్రియ అవధానం. ఇతర భాషలలో అంటే, హిందీ, సంస్కృతం వంటి భాషలలో చేసినా చేసిన వారు తెలుగువారే. అటువంటి అవధాన ప్రక్రియకు పట్టాభిషేకం చేసి, రాజవీధులలో ఊరేగించిన వారు తిరుపతి వెంకట కవులు. కాలక్రమంలో దాని ప్రాభవం మసక బారినా, తిరిగి వైభవాన్ని తీసుకు రావటానికి కృషి చేసిన వారు శ్రీ మరుమాముల దత్తాత్రేయ శర్మ గారు, సోదరులు శ్రీ వెంకట రమణ శర్మ గారు, శ్రీ జి. ఏం. రామశర్మ గారు మొదలయిన వారు. అవధానానికి తిరిగి మర్యాదని, గౌరవాన్ని తీసుకు వచ్చి, ఆకర్షణీయంగా తీర్చిదిద్దిన వారు పద్మశ్రీ డా. మాడుగుల నాగఫణి శర్మ గారు. అవధాన ప్రక్రియతో పేరు ప్రఖ్యాతులే కాదు ఒక సామ్రాజ్యాన్నే స్థాపించవచ్చు అని నిరూపించారు అవధాన సరస్వతీ పీఠాన్ని స్థాపించి. ఆది అంత తేలికైన విషయం కాదు. ప్రతిభ, వ్యుత్పత్తి, ధారణ మొదలైనవి అందరూ చెప్పే అంశాలు. "వస్త్రేణ, వపుషా, వాచా, విద్యా, వినయేన" మనిషి గౌరవార్హుడు అవుతాడు అని చెప్పిన అంశాలు అన్నీ ఉండటంతో పాటు అవధానికి ఉపాసనా బలం కూడా అవసరం. ఇటువంటి లక్షణాలకి తోడు, సంగీత పరిజ్ఞానం, కమ్మని గొంతు సామాన్యులని కూడా ఆకర్షిస్తాయి. ఇవన్నీ ఒక చోట చేరితే ఆ రూపం శ్రీ నాగఫణి శర్మగారు అవుతుంది. ఆకర్షణీయమైన రూపం, మధురమైన గాత్రం, సంగీత పరిజ్ఞానం, పాండిత్యం, భావుకత, సృజనాత్మకత, సద్యస్ఫూర్తి, లోకవ్యవహార నైపుణ్యం .. ఇలా ఎన్నో అంశాలు ఒక్కచోట సమకూరినప్పుడే ప్రతిభకు పట్టాభిషేకం జరుగుతుంది. మామూలు కాదు, గజాధిరోహణాదులు సామాన్య విషయాలలాగా అలవోకగా జరిగిపోయాయి. మరీ, 14 ఏళ్ల ప్రాయం లోనే అవధానం చేసి, భారతదేశంలో అతి చిన్న అవధానిగా పేరు పొంది, ఆ ప్రస్థానాన్ని అర్ధ శతాబ్దం కొనసాగించటం సామాన్యమైన విషయం కాదు.

భారతదేశ ప్రధాన మంత్రులు మాననీయ శ్రీ అటల్ బిహారీ వాజ్‌పేయి గారు, మాననీయ శ్రీ పి. వి నరసింహా రావు గారు, ప్రస్తుత ప్రధాని మాననీయ శ్రీ నరేంద్ర మోడి గారు, శ్రీ నాగఫణి శర్మ గారి ని అభినందించారు. సంస్కృతంలో కూడా పాండిత్యం, కవిత్వం చెప్పగల సామర్థ్యం ఆంధ్రేతరులను కూడా అలరించటానికి కారణం అయింది. అది శ్లోకాలు చెప్పటం వరకే పరిమితం కాలేదు. సంస్కృతంలో "విశ్వభారతం" అనే మహాకావ్యాన్ని కూడా రచించారు. దానిని శ్రీ పరమపూజ్య సర్ సంఘ చాలక్ శ్రీ మోహన్ భగవత్ గారు ఆవిష్కరించారు.

కేంద్ర మంత్రి శ్రీ అమిత్ షా గారు, శ్రీ కిషన్ రెడ్డి గారు, శ్రీ బండి సంజయ్ గారు తెలంగాణా రాష్ట్ర ముఖ్య మంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారు, శ్రీ కె. లక్ష్మణ్ గారు, రాష్ట్ర గవర్నర్ శ్రీమతి డా. తమిళసై సుందరరాజన్ గారు, అప్పటి ముఖ్య మంత్రి శ్రీ. కె. చంద్ర శేఖర్ రావు గారు, కేరళ గవర్నర్ శ్రీ ఆసిఫ్ మహమ్మద్ ఖాన్ గారు శ్రీ నాగఫణి శర్మ గారి ఆశీర్వాదాన్ని తీసుకున్నారు.





ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు గారు, శ్రీ కిషన్ రెడ్డి గారు శ్రీ నాగఫణిశర్మగారి అవధానాలలో పాల్గొన్నారు.

అష్టావధానం నుండి, మహాసహస్రావధానం, బృహత్ ద్విసహస్రావధానం చేసి అవధాన రంగంలో తనదైన స్థానాన్ని స్థిరపరచుకున్నారు. ఇవి కాక ఎన్నో భిన్న రంగాలకి సంబంధించి, చిత్ర విచిత్రమైన అవధానాలు చేసి ఆయా రంగాలలో తనకు ఉన్న ప్రావీణ్యాన్ని నిరూపించుకున్నారు.

సాహిత్యకృషిని అవధానాలకి మాత్రమే పరిమితం చేయ లేదు. అన్నీ ప్రక్రియల లోనూ రచనలు చేశారు. వేలాది పద్యాలు, శ్లోకాలు, పాటలు, నృత్యనాటికలు, నవలలు వీరి కలం నుండి, గళం నుండి (ఆడియోలు) జాలువారాయి, ఉపన్యాసాలు, ప్రవచనాలు పండితుల నుండి పామరుల వరకు అందరినీ ఆకట్టుకుంటాయి.

ఎన్నో విద్యాసంస్థలు, విశ్వవిద్యాలయాల నుండి డాక్టరేట్ తో పాటు బిరుదాలు పట్టాలు పొందారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో అధికారభాషా సంఘ అధ్యక్షులుగా పదవీ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించి, సాహితీవేత్తలు పరిపాలన కూడా బాగా చేయగలరు అని నిరూపించారు.

సనాతన ధర్మావలంబిగా, ధర్మరక్షణలో భాగంగా వేదపాఠశాల, గోశాల నిర్వహిస్తున్నారు. సమాజసేవలో భాగంగా పుస్తకాలు, ఉపకార వేతనాలు ఇచ్చి విద్యార్థిలోకానికి సేవ చేస్తున్నారు. దేశవిదేశాలలలో పర్యటించి, సనాతన ధర్మం, తెలుగు సాహిత్య వైభవాలను ప్రపంచం నలుమూలల చాటారు.

శ్రీ నాగ ఫణి శర్మ గారు చేసిన సాహిత్య, సమాజ, ఆధ్యాత్మిక సేవలకు వారిని ఎన్నో బిరుదాలు వరించాయి. పొందిన సన్మానాలకు లెక్క లేదు. వాటిని పేర్కొంటే ఒక గ్రంథం అవుతుంది. ఉదాహరణకు కొన్ని: తెలుగు విశ్వవిద్యాలయం వారి పురస్కారం, సద్గురు శివానంద మూర్తి గారి సనాతన ఛారిటబుల్ ట్రస్ట్ ఏమినెన్స్ అవార్డ్, భారత ప్రధాని శ్రీ అటల్ బిహారీ వాజపేయ్ గారిచే "తరుణ తపస్వి" బిరుదం, ప్రధాన మంత్రి శ్రీ పి. వి, నరసింహారావు గారి చే "హ్యూమన్ కంప్యూటర్" బిరుదం, ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావు గారి చే "అవధాన సహస్ర ఫణి" బిరుదం, . .. ఇలా పట్టిక కొనసాగుతుంది.

గురుస్థానం లో ఉండి ఎంతోమందిని తీర్చిదిద్దుతున్న డా. మాడుగుల నాగఫణి శర్మ గారికి గురువందనం చేస్తున్న దర్శనం పత్రికకి, శ్రీ మరుమామూల వెంకట రమణ శర్మ గారికి అభినందనలు.



డా॥ ఎన్. అనంతలక్ష్మి



"ఈ కవిగాయకుడు, సంగీత కళానిధి. సంగీతమునకు, కవిత్వమునకు గల పొత్తును ఇతని వలె మరి యేకవియూ గ్రహించలేదు. ఇతని పద్యములన్నియు లయగమకములు కలవి. కీర్తనల వలె పాడదాగినవి.." రామరాజ భూషణుడు గురించి ఆచార్య పింగళి లక్ష్మీకాంతంగారు అన్నమాటలివి.

ఈ మాటలు మాడుగుల నాగఫణిశర్మగారికి కూడా పూర్తిగా వర్తిస్తాయి. రామరాజ భూషణుడు కూడా ఆశుకవి, అవధాని. "సాహిత్య రసపోషణ రామరాజభూషణ" అని చెప్పుకున్నవాడు. అంతేకాదు! 'శతలేఖినీ పద్య సంధాన ధౌరేయుడు' అని వారికి బిరుదము కూడా కలదు. 'శతావధాన చరిత్ర'ను గమనిస్తే ఆ విద్యకు ఆద్యులైన పూర్వ మహాకవులలో రామరాజభూషణుడు ప్రథమ శ్రేణీయుడు. సంగీతసాహిత్యాలలో రసపోషణాధురీణుడు. నేటి నాగఫణిగారిది కూడా అదే శ్రేణి, అదే వాణి! "వాక్యం రసాత్మకం కావ్యం" అన్నారు కదా! రసాత్మకత ఆత్మగా ఈ ఇరువురి కవితాలత వేయిపూవులు పూయించింది, వేల వెన్నెలలు కురిపించింది.

ఆశువుగా కవిత్వం వినిపించినా, అవధాన పద్యసుగంధాలు పంచినా అవి సంగీతమయమై కళాప్రియులను ఓలలాడిస్తాయి. ఈ ప్రతిభ! వీరిద్దరి పురాకృత ప్రభ! ఆపాత మధురమైన సంగీతం, ఆలోచనాత్మకమైన అమృత సాహిత్యం వీరి సారస్వత సంపద. సంస్కృత, ఆంధ్రములలో ఏకకాలంలో అవధానాలు చేసినవారి సంఖ్య అరుదు. చేసి పండితులను ఒప్పించి మెప్పించినవారు ఇంకా అరుదు. ఈ అరుదైన ప్రజ్ఞవున్నవారిలో మాడుగుల నాగఫణిశర్మగారు ఎన్నోవిధాల ఎన్నదగినవారు. రూపం, గాత్రం, గానం, కవితాస్వరూపం పరమ రమణీయం! అచ్చతెలుగు పద్యాలలో "అచ్చపు జుంటి తేనియలు, గోర్వెచ్చని పాలమీగడలు మచ్చరికించు మధుర మంజుల మోహన ముగ్ధ శైలి" నేర్చిన సొగసరి, ధారాశుద్ధి, ధారణాధికత కల్గిన సంస్కృత సమాస చాలనం, ఖేలనం చేయగలిగిన గడసరి శ్రీ నాగఫణి! "అమ్మను నమ్ముకొంటిని - అహమ్ము ఇహమ్మును మాని పూనికన్ - అమ్మలగన్న యట్టి ముగురమ్మల మూలపుటమ్మనున్.." అని సుదీర్ఘమైన సుందరతరమైన ఆశుజనితమైన సుకవితా బంధురజటిలమైన మాలికను చదివిననాడు కాళోజియే కాదు, ఈ కవితాలోకమ్ము ఊగిపోయింది.

ఆ అమ్మలగన్నయమ్మ, మురిసిపోయింది, అన్న 'పెద్దన్న' పోతన్న హృదయమ్ము ఆనంద జలనిధిలో తడిసిపోయింది. "తిరునామంబును తీర్చి దివ్యగిరిపై దేవేరితో తేరిపై.." అంటూ మాడుగులవారు 'తిరుమల బ్రహ్మోత్సవ వైభవస్వామి' ప్రాభవాన్ని ఆనంద పారవశ్యంతో ఆశువుగా వర్ణిస్తూ వుంటే.. అన్నన్నా! అంటూ అన్నమయ్య ఆశీర్వదించాడు. మాడుగులవారి మహావధాన మహనీయ ప్రస్థానంలో ఎన్నో వర్ణనలు, ఎన్నెన్నో దత్త పదులు, మరెన్నో సమస్యా పూరణలు సోదాహరణగా చెప్పవచ్చు. చర్వితచర్వణములైనా ఆ చరణములు సరస్వతీ పదసంజనిత కిరణములు! 1992లో జరిగిన కాకినాడ సంస్కృతాంధ్ర శతావధానంలోని కొన్ని అంశాలను చూద్దాం. 'ఉపన్యాస కళానిధి'గా పేరుగాంచిన ఆచార్య ప్రభాకర శ్రీకృష్ణ భగవానులు ఒక సమస్య యిచ్చారు.

సమస్య:

"భార్యకు మీసముల్ మొలిచె బాపురె! భర్తకు గర్భమయ్యెడిన్". భార్యకు మీసాలు మొలిచాయట! భర్తకు గర్భమయ్యిందట! ఏంటి

ఈ విద్వూరం? ఓ మీసాల పిల్లా! అనే చిరంజీవి సినిమాలోని పాట ఈ మధ్య

తెగ వినపడుతోంది.. సరే! ఈ కాకినాడ మీసాలపిల్ల గురించి తెలుసుకుందాం..

పూరణ:

ఉ॥ నిర్యదమంద సత్ప్రణయ నీరధిలో తల మున్నలైచనన్
కార్యముకాదుకాని తమకా మరి సంతతి లేదటన్న యా
శ్చర్యము వీడిపోయినది చాలును చూలును నిల్చె చూడుమీ
భార్యకు మీసముల్ మొలిచె బావురె! భర్తకు, గర్భమయ్యెడిన్ –

ఇట్లా ఉత్పలమాలికలో మంచి ఊపులో పద్యమొచ్చింది. మరి! సమస్య ఎట్లా పరిష్కారమైందో చూద్దాం.. నిరంతరం నిత్యం ప్రణయ సముద్రంలో తలమున్కలు వేస్తున్నా సంతతి కలగడం లేదట ఆ జంటకు! ఒకరోజు, ఆ ఆశ్చర్యం వీగి పోయింది.భార్యకు చూలు నిల్చింది.భర్తకు మీసం మొలిచింది. ఇద్దరికీ కడుపు పండింది, నిండింది. "చూలును నిల్చె చూడుమీ భార్యకు – మీసముల్ మొలిచె బావురె! భర్తకు" ఈ విరుపులతో సమస్య పరిష్కారమైంది, చప్పట్లతో సభ మెరుపులు మెరిసింది! డాక్టర్ నందుల గోపాలకృష్ణమూర్తిగారు ఇచ్చిన 'దత్తపది'కి మరో అద్భుతమైన పద్యం దత్తమైంది.

దత్తపది:

గండ–మిండ–రండ–ముండ పద్యపూరణము:

ఉ॥ గండము లైదునేండ్లకవి గట్టిగ నెంచుచు వచ్చినప్డ తా
మిండని ఓటుకై యడిగి యిచ్చిన పిమ్మట నేగి చూడరా
రండని కూడ చెప్పరట రాక్షస తామస రాజకీయ మే
ముండగ నొక్కి చెప్పగల నోటును గూర్చి విశేష వైఖరిన్ –

తాత్పర్యం:

ఐదు సంవత్సరాల వరకూ ఎన్నికల గండం ఉండదని రాజకీయ నాయకులకు తెలుసు.ఒకసారి కాళ్ళావేళ్ళా పడినా పర్వాలేదనుకుంటూ ప్రజలను ఓటు వెయ్యమని అడుక్కుంటారు. ఎన్నికలైపోయి గెలిచిన తర్వాత కనీసం ఆ ఓటరు ముఖం కూడా చూడరు. కలుద్దామని వెళ్లినవారికి కూడా ఎటువంటి దర్శనం ఉండదు. అటువంటి రాక్షస తమోగుణ సముదాయం రాజకీయం! ఇటువంటి వాతావరణం అలుముకున్న ఈ కలికాలంలో 'ఓటు విలువ' గురించి ఏమి చెప్పగలం? ఇదీ పద్య భావం. తాము + ఇండు (తా మిండు), రండు + అని (రండని), ఏమి+ఉండగ (ముండగ) అంటూ పద సంయోజన, విభజన ఖేలనంతో రక్తికట్టించి, 'దత్తపది'ని అవధాని రసాప్లావితం చేశారు. పండితుడైన కందుకూరి శ్రీకృష్ణమూర్తిగారు ఇచ్చిన 'వర్ణనాంశము' ఎట్లు శుభప్రదమైనదో చూద్దామా? రండి.. పద్య ప్రాంగణంలోకి వెళదాం..



వర్ణన అంశము:

"పండితుడు ప్రధానమంత్రియైతే! ఈ దేశం ఎలా ఉంటుంది?"

పూరణ:

ఉ॥ గుండియ నొచ్చుకోని దెస కూర్మిని పంచి మహాప్రజాళికిన్
వెండియు వెల్గు కల్గగ సువిస్ఫురణ స్థితి చెన్ను మీరగాన్
పండితుడే ప్రధానియయి భాగ్యము భోగ్యము సంతరింపగా
పండిన పాలవెన్నెలలు పర్వము పర్వమునన్ చెలంగెడిన్ –

భావం:

పండితుడు ఈ దేశాన్ని పాలిస్తే,ఆ రోజులు వస్తే ప్రజల మనసులు ఏమాత్రం నొచ్చుకోని విధంగా ప్రేమలు పంచుచూ, వారి జీవితాల్లో వెలుగులు వెన్నెలలు నింపుతూ,జ్ఞానమును పెంపొందించుచూ, భోగభాగ్యాలను కలిగిస్తూ, సర్వము పర్వముగా సుఖశాంతులు నిండే పాలన అందిస్తాడని సారాంశం. పండుగలు ప్రతిరోజూ వస్తాయని సద్భావనం!

శ్రీ నాగఫణి అవధానవాణిలో ఎన్నియో వీణలు వున్నాయి. ఆ ప్రవీణత అప్రతిమానం! ముచ్చటగా మూడు పద్యాలనే నేడు మీ ముందుంచాను. ముచ్చటైన పద్యాలెన్నెన్నో ఆ అచ్చపు తెలివిలో వెలుగుచూశాయి, స్వచ్ఛపు కాంతిని అందించాయి,అవధాన జ్యోతులను అఖండంగా వెలిగించాయి. నాడు రామరాజ భూషణుడు నేడు నాగఫణి కవిరాయడు ఇరువురూ మన భారతీ భూషణులు.

మా శర్మ
జర్నలిస్ట్, టీవీ హోస్ట్
కొప్పరపు కవుల మనుమడు

అవధాన కళకు పునర్వైభవం

భారతీయ జ్ఞాన పరంపరకు ప్రతీకగా నిలిచే మహామహుల వరుసలో పద్మశ్రీ గ్రహీత బ్రహ్మశ్రీ మాడుగుల నాగఫణి శర్మ గారు ముందువరుసలో ఉంటారు. సాహితీ, శాస్త్రీయ, ఆధ్యాత్మిక పరంపరలో సర్వతోముఖంగా ప్రావీణ్యం సంపాదించి, సరస్వతీ కటాక్షం పొందిన సరస్వతీ పుత్రులు. విస్తృతమైన శాస్త్రాధ్యయనం, మేధోకాంతి, అపూర్వమైన జ్ఞాపకశక్తి – ఈ మూడింటి సమన్వయంతో శర్మగారు అనేక శతావధానాలు, సహస్రావధానాలు నిర్వహించి తెలుగు, సంస్కృత సాహిత్యరంగాల్లో అపూర్వమైన ముద్ర వేశారు.

ఆధ్యాత్మికత, ధర్మసూత్రాలు, ఇతిహాస-పురాణాలు-ఇవన్నీ ఆయనలో భాగమైపోయినట్లు అనిపిస్తుంది. జ్ఞానాన్ని జీవన విధానంగా మార్చుకున్న తపస్వి. రాష్ట్రపతులు, ప్రధానమంత్రులు, గవర్నర్లు, ముఖ్యమంత్రుల చేత సన్మానించబడిన అరుదైన సాహిత్యమూర్తి. ఆయన నిర్మించిన అవధాన సరస్వతీ పీఠం ఈ అవధాన కళను కొత్త శిఖరాలకు తీసుకువెళ్లడంలో ఇతోధికంగా దోహదపడుతుంది.

1999లో శర్మగారితో పరిచయం ఏర్పడిన తొలి నాటి నుండే, వారు చెప్పే ప్రతి మాటలో ఒక దివ్యానుభూతి, ఆత్మీయతను నేను పొందాను. వారి ప్రవచనాల ప్రభావంతోనే నా ఇద్దరు పిల్లలను బర్కత్ పురలోని వారి కేంద్రానికి పంపాను. శ్లోకాల సాధన అనేది జ్ఞాపకశక్తి, మానసిక వికాసానికి ఎలా తోడ్పడుతుందో వారు అసాధారణమైన పద్ధతుల్లో బోధించేవారు. వారి సాన్నిధ్యంలో పిల్లలు అలవర్చుకున్న సంస్కారం, శ్రద్ధ, శీలం ఇప్పటికీ నా స్మృతుల్లో స్థిరంగా నిలిచిపోయాయి.

ఢిల్లీ అవధానం – మరపురాని ఘట్టం : నేను కేంద్రమంత్రిగా ఉన్న సమయంలో వారు ఢిల్లీలో అవధానం నిర్వహించాలన్న సంకల్పంతో నన్ను సంప్రదించారు. అక్కడ జరిగిన ఆ అవధానం సంస్కృత-తెలుగు భాషల సౌరభంతో ఢిల్లీ సాహిత్యవేత్తలను ఆకట్టుకుని, అవధాన కళ యొక్క వైభవాన్ని దేశరాజధానికి పరిచయం చేసింది.


ఆ సందర్భంలో ఒక పృచ్ఛకుడు ఇచ్చిన సమస్య : "రంభా చుంబతి వాజపేయ మనఘం శ్రీఖండలేపాన్వితం" ఈ క్లిష్ట సమస్యను శర్మగారు అసాధారణమైన చాతుర్యంతో పూరించారు. తరువాత నేను శర్మగారిని అటల్ బిహారీ వాజపేయి గారి వద్దకు మర్యాదపూర్వకంగా తీసుకువెళ్లినప్పుడు, శర్మగారు ఈ సమస్యను వివరించగా వాజపేయి గారు చమత్కారంగా –

"నేను రంభను ఎప్పుడూ ఎలా చుంబించానని మీరు పూరించారు?"

అని ప్రశ్నించగా, శర్మగారు అంతకంటే చమత్కారమైన సమాధానమిచ్చారు: "వాజపేయిజీ! ఇక్కడ 'రంభ' అంటే కాశ్మీర్ అనే సుందరి రంభ. మీరు స్నేహబంధం అనే చందనం పూసుకొని లాహోర్ వరకు బస్సు ప్రయాణం చేసినా-కాశ్మీర్ రంభ సమస్య ఇంకా పరిష్కారంకాలేదు! అందుకే ఆమె ఉద్వేగంతో చుంబిస్తూ మీ సమస్యను గుర్తుచేస్తోంది" వాజపేయి గారు ఆ పూరణ విని చిరునవ్వులు చిందిస్తూ, శర్మ గారిని మెచ్చుకొని, "దత్తాత్రేయ! నేడు నన్ను పసందైన సాహిత్య విందుతో ఆనందింపజేశావయ్య!" అని నన్ను కూడా అభినందించారు.

సంస్కృతి సేవలో అవధాన సరస్వతి : దేశ-విదేశాల్లో లక్షలాది మందిని శర్మగారి అవధానాలు, ప్రవచనాలు, ఉపన్యాసాలు, భారతీయ సంస్కృతి వైభవం, భారతీయ మూలాలు, మనవైన విలువల వైపుకు మళ్లించాయి. ఆయన ప్రవచనాల్లో కేవలం శాస్త్రజ్ఞానం మాత్రమే కాదు; లోకానుభవం, దార్శనికత, జాతీయత, మానవతల సమాహారం.

హైదరాబాద్‌లో స్థాపించిన అవధాన పీఠం ద్వారా అనేక మంది పండితులు, వేదపండితులు, సాహితీవేత్తలుగా తీర్చిదిద్దబడుతూ సాహిత్యరంగానికి సరికొత్త జవసత్వాలు తీసుకువస్తున్నారు. అవధాన సంప్రదాయానికి శర్మగారు నూతన వ్యవస్థీకృత రూపాన్నిచ్చారని చెప్పడం అతిశయోక్తి కాదు. శర్మగారు తెలుగు సంస్కృత భాషలకు చేసిన సేవలు, భారతీయ జ్ఞానసంపదను సమాజానికి అందించిన విధానం, అవధాన కళకు ఇచ్చిన పునర్జీవనం – ఇవి అన్నీ శతాబ్దాలపాటు స్మరించదగినవే.



బండారు దత్తాత్రేయ
మాజీ గవర్నర్







ఓమ్ శ్రీ గురుభ్యోనమః

॥ శ్రీ శంకరభగవత్పాదాః విజయన్తే ॥

మోద ప్రమోదః ఆనందః

నీలకంఠ దీక్షితులు తమ శివలీలార్ణవకావ్యపు ఆరంభంలో సంగీతసాహిత్యాలకున్న భేదాన్ని ప్రస్తావిస్తూ కావ్యాలు రచించుటకు గానీ, కావ్యాలశైలిని విమర్శించుటకు గాని యోగ్యత కలవారు లోకంలో చాలా అరుదుగా ఉంటారని అంటాడు.

గాయంతి వీణా అపి వేణవోఽపి జానంతి
బాలాః పశవోఽపి చేదమ్ ।
కావ్యాని కర్తుం చ పరీక్షితుంచ ద్విత్రా భవేయుః
న తు వా భవేయుః॥

అటువంటి అత్యంత అరుదైన వ్యక్తులలో విశిష్టులు అసమానప్రతిభాసంపన్నులు, మహాకవి, అవధానచక్రవర్తి, పద్మశ్రీవిభూషితులు బ్రహ్మశ్రీ మాడుగుల నాగఫణి శర్మ గారు. మరుగున పడిపోతున్న అవధానకళకు ప్రపంచఖ్యాతి తెచ్చిపెట్టిన వారిలో అగ్రగణ్యులు.

ఒక కావ్యంలోని రచనాసౌందర్యం అనేది అనేక అంశాల మీద ఆధారపడి ఉంటుంది. ఆ కావ్యంలో ఉపయోగించిన భాష, సమయానుకూలంగా ఆ భాషలో చూపిన మార్పులు, ఛందో విచ్ఛిత్తి, అపారమైన వర్ణనావైశిష్ట్యము, శబ్దాలంకారవిన్యాసము, అర్థాలంకార నైపుణ్యము విశేషపదప్రయోగ చాతుర్యము వంటివి కావ్యంయొక్క రామణీయతను ఇనుమడింపజేస్తాయి. వీటన్నింటిని అత్యద్భుతంగా నిర్వహించగల కవులలో అపూర్వమైన సామర్థ్యం కలిగిన మహాకవి బ్రహ్మశ్రీ నాగఫణి శర్మగారు. ఆనందవర్ధనుడు "యేన అస్మిన్ అతివిచిత్ర కవిపరమ్పరావాహిని సంసారే కాళిదాసప్రభృతయః ద్విత్రాః పంచషా వా మహాకవయ ఇతి గణ్యంతే" అని చెప్పినట్లుగా ఆ కాలంలో కాళిదాసువంటి వారు ఇద్దరు-ముగ్గురు, నల్గురైదుగురు లోకంలో ఉండి ఉంటారని చెప్పడం చదువుకున్నాం, ఇప్పుడు తమ కావ్యరచనాప్రతిభతో, సుమధురమైన గానకళతో, వివిధమైన రాగాలతో, అపూర్వమైన ఛందశ్శాస్త్రవైదుష్యంతో వేలాదిమంది సహృదయులను మంత్రముగ్ధుల్ని చేస్తున్న మహాకవులలో శ్రీ నాగఫణి శర్మ గారి వంటి వారు లోకంలో ఒకరిద్దరుండవచ్చునేమో అనుటలో ఏ మాత్రం సందేహం లేదు.

వారిమధ్యలో రచించిన **"విశ్వభారతమ్ మహాకావ్యం"** వారి అనుపమానరచనాశక్తికి నిదర్శనం. నాకు ఈ కావ్యంలో వేంకటాధ్వరి పండితులు రచించిన విశ్వగుణాదర్శచంపువులోని మహత్తరమైన లోకవర్ణనా వైశారద్యం కనపడింది. ఆ కావ్యం ఇద్దరిమధ్య నడిచే సంభాషణంతో సాగుతుంది. మంచి చెడులను రెండింటితో పాఠకులకు ఇబ్బంది కలిగిస్తుందేమో అన్నట్లుంటుంది. అయితే దానికంటే కూడ ప్రతిభావంతమైనది నాగఫణి వారి **విశ్వభారతమ్**. దీనిలో శ్రీనాగఫణివారి ఛందశ్శాస్త్రవైశారద్యం వర్ణనాతీతం. ఈ కావ్యంలో సమస్తభారతావనిని చూపించారు వారు. దీనిలో భారతదేశచరిత్ర ఉంది, సంస్కృతి ఉంది, మన సనాతనధర్మవైశిష్ట్యం ఉంది, ఒకరకంగా ఈ మహాకావ్యం ఇప్పుడు లోకంలో అందరూ అనుకుంటున్న సమస్తభారతీయ విజ్ఞానపరంపరకు మార్గదర్శకం. కొందరు కావ్యాలు రచిస్తూనే ఉంటారు, కొందరు కేవలం అవధానవిద్యతో సహృదయులకు ఆనందం కలిగిస్తారు, కొందరు కవితాప్రతిభతో పాటు ప్రవచనాకౌశలంతో ముగ్ధుల్ని జేస్తారు కాని ఈ నరన్వతీపుత్రుడు వీటన్నింటితో పాటు నిరంతరం సామాజికసేవాతత్పరులై జనులలో సామాజికచైతన్యాన్ని కలిగించే మార్గదర్శి. వారికి **"దర్శనం" ఆధ్యాత్మిక మాసపత్రిక** పక్షాన చేస్తున్న గురుసత్కార మహోత్సవ సందర్భాన నమస్సుమాంజలులు, శుభాభినందనలు. అస్మాదృశానాం కృతే మోద ప్రమోద ఆనందః.



ఆచార్యో నీలకంఠః
పూర్వనిదేశకులు, సంస్కృత అకాడమి,
పూర్వాధ్యక్షులు, సంస్కృత విభాగము
ఉస్మానియా విశ్వవిద్యాలము.

మూర్తీభవించిన సారస్వతశిఖరం

కైషా సుందరవాగ్దేవీ మూర్తిరస్తి ధరాతలే ।
యయా సమ్మోహితం విశ్వం కృతా చ మధురా ధరా ॥

సుధా వాచి స్థితా మూర్తౌ రమ్యాయాం కావ్యసంపది ।
యదీయాయామియం నూనం మూర్తిర్లోకే సుధామయీ ॥

అవధానవిద్యా సముపాసకానాం
హితమార్గబోధే స్వయమాస్థితానామ్ ।
హృదయే సమేషాం సదయం స్థితానాం
విజయో గురూణాం భవతాత్ సదైవ ॥

ఈశ్వరసృష్టిలో ఒక్కోచోట ఒక్కో ఈశ్వరీయగుణం వ్యక్తమవడం ఆ ఈశ్వరుని లీల. అనంతమైన ఈ విశ్వంలో తేలియాడుతున్న ఈ భూమిపైన మనమంతా ఇలా శరీరాలు ధరించి కొంతకాలం ఇలా జీవించడమనే లీలలో, మనుషులు అనే సమాజానికి చెందిన మనకు "భాష" అనే ఒక గొప్ప వరం లభించింది. ఈ భాషను ఒక ఆయుధంగా కొందరు, కళగా కొందరు, విలాసవస్తువుగా కొందరు ఉపయోగిస్తూ జీవిస్తుండగా, కొందరేమో వైఖరీరూపంలోని భాషనే కాక దానివెనుక ఉన్న వాక్తత్త్వాన్ని గ్రహించి దానినే ఉపాసిస్తూ ఒక జాతినే ప్రభావితం చేయగలగడం మనం చూస్తూనే ఉన్నాం.

ఇలా మనజీవితంలో అత్యంతప్రభావం గల వాక్కును దాని శక్తిని గ్రహించిన పెద్దలు వాక్కును దేవిగా భావించి "వాగ్దేవి" అన్నారు. ఏది సృష్టిలో ముందునుంచే ఉంటూ మన జీవితంలో మనకు చాలా ఉపయోగపడుతున్నదో, జీవితాన్ని ప్రభావితం చేయగల గొప్ప శక్తి గలదో దాన్ని దేవుడు, దేవత అని మన పెద్దలు గ్రహించారు. ఇలా మన చుట్టూ ఉన్నవి, మనతో ఉన్నవి, మనలో ఉన్నవి –ఇవి అన్నీ దేవతాతత్త్వాలే అనే గొప్ప సత్యాన్ని తెలిపి, జీవితాన్ని సఫలం చేసుకొవడానికి వాటిని ఉపాసించమని వైదికసంప్రదాయం మనకు బోధిస్తుంది. "ఉపాసన" అంటే ఒక తత్త్వాన్ని తెలిసి దానినే జీవితంగా నిలుపుకొని చివరిశ్వాస వరకు జీవించడం.

వాగ్దేవీ సముపాసకులలో అగ్రగణ్యులు, సరస్వతీమూర్తులు మన గురువుగారు బ్రహ్మశ్రీ నాగఫణిశర్మగారు. బ్రహ్మతేజస్సు, మంచి వర్చస్సు, చక్కని నగుమోము, సమ్మోహింపజేసే గాత్రం, అద్భుతమైన కవిత్వం, అనర్గళమైన వాగ్ధాటి, సభను కట్టిపడేసే వాక్చాతుర్యం, గుండెనిండా ప్రేమ, అసాధారణమైన ధారణాశక్తి, ఆశు కవిత్వసామర్థ్యం, ప్రాచీనాన్ని ఆధునికాన్ని మేళవించగల ప్రజ్ఞ, తన ఉపాసనాబలాన్ని అందరికీ పంచాలనే తపన – వెరసి గురువుగారు.



సమాజంలో ఏదో ఒక భాషలో సాధారణకవులుంటారు. మహాకవులుంటారు. విశేషకృషి చేసిన అష్టావధానులుంటారు, శతావధానులుంటారు. సహస్రావాధానులు కూడా ఉంటారు. కానీ, సంస్కృతాంధ్రాలలో అనితరసాధారణమైన ప్రతిభతో కేవలం అష్టావధానం కాదు, కేవలం శతావధానం కాదు, కేవలం సహస్రావధానం కాదు వీటన్నిటినీ మించి మరొకరు కనీసం ఊహించలేని విధంగా అవధానవిద్యను ప్రపంచానికి పరిచయం చేసి అవధానాన్ని విద్యగా, కళగానే గాక ఒక శాస్త్రంగా మనముందు నిలిపిన మహనీయులు గురువుగారు. వీరే మొదటిసారి అవధానంలో మధురమైన గానాన్ని జోడించి అవధానాన్ని ఎవరూ అందుకోలేని గొప్ప శిఖరానికి చేర్చారు.

ఈ ప్రపంచంలో ప్రతిభావంతులైన గురువులు ఎందరో ఉండవచ్చు. కానీ, వారిలో చాలామంది ధిషణాహంకారం వల్ల ఇతరులకు అదృష్యులే తప్ప అభిగమ్యులు కారు. మన గురువుగారైతే మూర్తీభవించిన అమృతం. వీరు ఎప్పుడూ అభిగమ్యులే!

వీరి హృదయంనిండా నిండిన మాధుర్యం వీరి పలుకులలో, వీరి చిరునవ్వులో వీరి కవిత్వంలో తొణికిసలాడుతుంది. అందుకే ఎవరైనా భాగ్యవశాత్తు ఒక్కసారి వీరిని చూసినా విన్నా వారికి సరస్వతీ కటాక్షం కలగుతుందనడంలో అతిశయోక్తి లేదు. అందుకే వీరు మనమధ్య పురుష రూపంలో మసలుతున్న సరస్వతీదేవి అని నిక్కచ్చిగా చెప్పవచ్చు.

భారతరత్న పీ.వీ. నరసింహారావుగారి వంటి ఎందరో ప్రధానమంత్రులు, నటరత్న రామారావుగారి వంటి ఎందరో ముఖ్యమంత్రులు, అలాగే మంత్రులు, గవర్నర్లు మొదలైన గొప్పవారు వీరి అవధానవిద్యను ఆస్వాదించడమే గాక స్వయంగా వీరిని సన్మానించారు. ప్రపంచంలోని ఎన్నో దేశాలలో వీరి అవధానవిద్య ప్రదర్శింపబడి అందరి మన్ననలందుకున్నదని మనందరికీ తెలుసు.

వీరు నిరంతర తపస్వులు, ఋషులు, వాచస్పతులు. అందుకే అనుష్ఠానతీవ్రత ఉన్నా, అవధానవిద్య ప్రదర్శనలున్నా తమ అసాధారణమైన కవితాశక్తిని రంగరించి గొప్ప కావ్యాన్ని 'విశ్వభారతంగా' లోకానికందించారు. ఇది ఒక అద్భుతమని జ్ఞానపీఠ పురస్కారగ్రహీత శ్రీ. సత్యవతశాస్త్రి గారు కొనియాడారు. ఇందులో సుమారు మూడువేల శ్లోకాలలో భారతదేశ వైభవాన్ని, కాశ్మీరాన్ని మళ్ళీ పూర్వవైభవానికి చేర్చడానికి ప్రభుత్వం చేసిన ప్రయత్నాల ఫలితాన్ని, వేల సంవత్సరాల దేశచరితను మనోహరంగా వర్ణించారు గురువుగారు. జాతికి వారందించిన గొప్ప కానుక ఇది.

సుమారు వంద కొత్త వృత్తాలు ప్రయోగించబడడం ఈ మహాకావ్యంలోని విశేషం. కేవలం ఆశువుగా తోచిన వృత్తాలను ప్రయోగించడమే కాక, వాటికి శాస్త్రీయంగా లక్షణాలను కూర్చి చివరలో అనుబంధంగా చేర్చడం మరొక విశేషం.

గురువుగారి అవధానం హైదరాబాదులో జరిగినప్పుడు పృచ్ఛకుడిగా పాల్గొనగలిగిన భాగ్యం పొందిన వారిలో నేనూ ఒకడిని. అపుడు వారి గాత్రపాతం (శక్తిపాతంలాగా) వల్ల నాలో కవిత్వధోరణి పెల్లుబికి వివిధవృత్తాలలో శ్లోకాలు రచించగల సామర్థ్యం కొంత కలిగింది. క్రమంగా తరువాతి కాలంలో మూడు మహాకావ్యాలు, పది లఘుకావ్యాలు రచించే అదృష్టం నాకు కలిగింది. అలా రచించిన ఒక మహాకావ్యానికి కేంద్రీయ సాహిత్య అకాడమీ పురస్కారం, గౌరవ డాక్టరేట్ కూడా లభించింది. ఇదంతా వారి కారణంగానేనని నా దృఢవిశ్వాసం.

పద్మశ్రీ పురస్కారం ఒక ప్రారంభం మాత్రమే. గురువుగారికి ఈ పురస్కారం లభించినందువల్ల ఎందరో చాలా ఆనందించారు. మన తెలుగుజాతికి గర్వకారణమైన ఈ సరస్వతీమూర్తికి జ్ఞానపీఠ పురస్కారం లభిస్తే, ఆ పురస్కారానికే వన్నె వచ్చినట్లని ఎందరో పెద్దలు అనుకోవడం నాకు తెలుసు. మనందరి శుభాశంసనలతో అది త్వరలో నెరవేరి మనకు మరొక ఉత్సవం చేసుకునే అదృష్టం కలుగుతుందని నా భావన!

పద్మశ్రీ పురస్కారం లభించిన ఈ శుభసందర్భంగా "దర్శనం" పత్రిక ఆధ్వర్యంలో చక్కటి గ్రంథాన్ని వెలువరించబూనడం చక్కని సత్కారం. దీనికై బ్రహ్మశ్రీ మరుమాముల వేంకటరమణశర్మ వారికి ధన్యవాదాలు, అభివందనాలు.

బ్రహ్మశ్రీ నాగఫణిశర్మ గారిని గురించి నేనేమని వ్రాయగలను? వీరిని గురించి ఇంతమాత్రం చెప్పగలను –

"చంద్రమాः నిష్ప్రభः సాక్షాత్ యత్పురశ్చండ దీధితేः ।
వరాకస్తత్ర ఖద్యోత స్తేజోగర్వం కథం వహేత్ ॥"



ఆచార్య పెన్నా మధుసూదన శర్మ
డైరెక్టర్
సంస్కృత అకాడమీ, హైదరాబాద్

KISS UNIVERSITY
KALINGA INSTITUTE OF SOCIAL SCIENCES
(DEEMED UNIVERSITY)
Bhubaneswar, ODISHA - 751 024.

Prof. Harekrishna Satapathy
Vice-Chancellor

आचार्य हरेकृष्ण शतपथी
कुलपतिः

तुभ्यं प्रणामाञ्जलिः

श्रीनागफणिशर्माणं पद्मश्रीमणिभूषणनम्
ब्रह्मश्रीगुरुकर्माणं वन्दे शिष्यैकपोषणम् ।।१।।

पद्मश्रीर्विभुपादपद्मयुगले चित्ते निवेश्यादरात्
कार्य्यं शाश्वतमेव यो विहितवान् सारस्वते भारते।
सोऽसौ तीक्ष्णमतिर्गिरामधिपतिः विद्यापतिः श्रीपति-
र्विद्वान् नागफणिर्मणिर्मतिमतां राराजतां भूतले ।।२।।

वाग्देवी यस्य कण्ठे विलसति नितरां पद्मसद्मा निवासे
सौहार्दं सौख्यसिक्तं निवसति हृदये माधुरी काव्यजाले।
साश्चर्य्यं योऽवधानी शतशतविषये लोकशास्त्रप्रवाहः
सोऽसौ श्रीनागशर्मा जगति विजयतां विश्वकर्मा सुधर्मा ।।३।।

ब्रह्मश्रीः ब्रह्मतत्त्वे विहरति भगवत्सच्चिदानन्दकन्दे
नन्दे स्पन्दे च यस्य प्रणयविगलितं चित्तमास्तेऽभिषिक्तम्।
काव्ये साहित्यशास्त्रे नवरसरुचिरे वेदवेदान्तरम्ये
हर्म्ये यस्यास्तिवासो भवति सुमहान् नागशर्मा नमस्यः ।।४।।

विश्वं मङ्गलदायकं मधुमयं पीयूषपूर्णं गृहं
तस्मिन् भारतवर्षमस्ति सरसं सौन्दर्य्यसम्मोहनम्।
तद् वैशिष्ट्यमहो विलोक्य हि भवान् हे पद्मसद्भोद्भव!
काव्यं विश्वसुभारतं रचितवान्; तुभ्यं प्रणामाञ्जलिः ।।५।।

भाषाभावविचारकौशलकला; तच्चावधानं स्मृतं
तस्मिन् सूक्ष्मविवेचने भुवि भवान् सस्रावधानी स्वयम्।
भूत्वा भौतिकभव्यसृष्टिवलये विश्वप्रमोदाकरः
भो भोः। नागफणे! त्वदीयचरणे ह्येषः प्रणामाञ्जलिः ।।६।।

काव्यानां रचने समाजघटने चारोग्यसम्पादने
विद्यानामवने गिरां प्रवचने नित्यं कथावाचने।
हे मान्याः भवतां विभाति हि यथा लोकाहृतं कौशलं
तस्मात् त्वं भुवनेऽत्र नन्दनवने लक्षावधानी भव ।।७।।

गोसेवा लोकसेवा विभुपदयुगले नित्यसेवाऽथवा सा।
वाणीसेवा च देवालयघटनपरा या च सेवाऽद्वितीया।।
ताः सर्वाः नित्यभाव्या इह तव भुवने भव्यभव्या विभान्ति।
तस्मात् हे दिव्यदेव्याः प्रियतमतनयाः! त्वत्पदाब्जे प्रणामाः ।।८।।

वेदे विज्ञानमास्ते इतिविषयविधौ शोधकार्य्यं विधातुं
संस्थामेकां प्रसिद्धां बुधजनलसितामेव संस्थाप्य काले।
योऽसावाजीवनं वै रचयति मधुरां मौलिकीं ज्ञानधारां
सोऽस्माकं पूज्यपादः गुरुरिह सततं नागशर्मा नमस्यः ।।९।।

संस्कारस्य वशादनन्तकलया सम्भूषितः भोः! भवान्
प्राप्ता तीक्ष्णतमा मतिः स्मृतिरहो लोकोत्तरा भास्वरा।
शक्तिः सा प्रतिभा सदा नवनवा दैवीकृपाभासिता
सोऽसौ नागफणिर्मणिश्च विदुषां विश्वस्य वन्द्योऽधुना ।।१०।।

नत्वा नागफणिं तदीयसरणिं स्मृत्वा पठित्वाऽनिशं
काव्यं तस्य रसान्वितं मधुमयं कोवाऽस्ति नो विस्मितः?
हे विश्वस्य गुरोऽतिविस्मयकवे नागेन्द्र! शर्मोज्जवल
पादाब्जं तव नौमि नम्रशिरसा; तुभ्यं प्रणामाञ्जलिः ।।११।।



पूर्वतनकुलपतिः, राष्ट्रियसंस्कृतविश्वविद्यालयः; तिरुपतिः
किस् विश्वविद्यालयः, भुवनेश्वर
श्रीजगन्नाथसंस्कृविश्वविद्यालयः, पुरी

Formerly VICE-CHANCELLOR- NATIONAL SANSKRIT UNIVERSITY, TIRUPATI & S.J.S. UNIVERSITY, PURI
Presently- ADJUNCT PROFESSOR IIT, BHUBANESWAR & CONVENOR, SAHITYA AKADEMI, DELHI
FLAT NO- 308, ROCK POOL HEIGHT APARTMENT, KISS UNIVERSITY ROAD BHUBANESWAR-24, Mob - 8763706695



మాడుగుల నాగఫణి శర్మగారి జీవనరేఖలు

జననం	:	1958 జూన్ 8
జన్మస్థలం	:	కడవకల్లు గ్రామం, పుట్లూరు మండలం, అనంతపురం జిల్లా, ఆం.ప్ర.
తల్లిదండ్రులు	:	శ్రీమతి మాడుగుల సుశీలమ్మ - శ్రీ నాగభూషణశర్మ గార్లు
విద్యాభ్యాసం	:	సాహిత్యశిరోమణి - పి.ఓ.ఎల్., ఎం.ఏ., పిహెచ్.డి.
గురువులు	:	శ్రీమాన్ నరసింహయ్యగారు శ్రీమాన్ గౌరిపెద్ది రామసుబ్బశర్మగారు శ్రీమాన్ ఎన్.సి.వి. నరసింహాచార్యులుగారు శ్రీమాన్ ప్రగతిగీతాప్రవక్త డా॥ నండూరి రామకృష్ణమాచార్యులుగారు

ఉద్యోగం :

- 1981 నుండి 1984 వరకు తిరుపతిలోని టిటిడిలో భాగవతం క్రిటికల్ ఎడిషన్ ప్రాజెక్ట్‌లో స్కాలర్ అసిస్టెంట్‌గా పనిచేశారు.
- 1984 నుండి 1990 వరకు కడపలోని రామకృష్ణ జూనియర్ కళాశాలలో సంస్కృత ఉపాధ్యాయుడిగా పనిచేశారు.
- 1990 నుండి 1992 వరకు టిటిడిలోని ధర్మ ప్రచార పరిషత్ అదనపు కార్యదర్శిగా పనిచేశారు.
- 1999 నుండి 2002 వరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ అధికార భాషా సంఘం అధ్యక్షులుగా పనిచేశారు.

తొలి అవధానం : 1972లో తాడిపత్రిలోని కన్యకా పరమేశ్వరీ ఆలయంలో అష్టావధానం

ఇప్పటికి:

- 2200కు పైగా సంస్కృతాంధ్ర అష్టావధానాలు
- 2 సంపూర్ణ సంస్కృత శతావధానాలు
- 1 సంస్కృతాంధ్ర దశగుణిత అష్టావధానం
- 2 మహాశతావధానాలు 126 మంది పృచ్ఛకులతో *(అపూర్వములు-అప్పటికెవరూ చేయనిది)*
- 1 ద్విశతావధానం - సంస్కృతాంధ్రాలలో 225 మంది పండితులతో *(అపూర్వం-అప్పటికెవరూ చేయనిది)*
- 2 పంచశతావధానాలు *(అపూర్వములు-ఇప్పటికీ ఎవరూ చేయనవి)*
- 1 మహా సహస్రావధానం - సంస్కృతాంధ్రాలలో అపూర్వం. అప్పటికి ఎవరూ చేయనిది, ఆ తరువాత ఇతరావధానులచే అనుసరింపబడినది. 1116 మంది పండిత ప్రకాండుల (పృచ్ఛకుల)తో *(అపూర్వం-అప్పటికెవరూ చేయనిది)*
- 2 బృహత్ ద్విసహస్రావధానం - సంస్కృతాంధ్రభాషలలో అపూర్వం - అప్పటికీ ఇప్పటికీ ఈ అవధాని మాత్రమే చేసినది. 2116 మంది పండిత ప్రకాండుల (పృచ్ఛకుల)తో *(అపూర్వం-అప్పటికెవరూ చేయనిది)*

అవధాన ప్రస్థానం:

బ్రహ్మశ్రీ డా. మాడుగుల నాగఫణిశర్మ (అవధాన మార్గదర్శి)

ఆంధ్రప్రదేశ్‌లోని తాడిపత్రి సమీపంలో ఉన్న కడవకొలను గ్రామానికి చెందిన బ్రహ్మశ్రీ డా. మాడుగుల నాగఫణి శర్మగారు వేద పండితులు, కవులకు ప్రసిద్ధి చెందిన కుటుంబంలో జన్మించారు. చిన్నప్పటి నుంచే ఆయనకు వేద సాహిత్యం, కవిత్వం మరియు సంగీతం పట్ల మక్కువ. తన తండ్రి మార్గదర్శకత్వంలో, ఆయన వేదం, తత్వశాస్త్రం, పురాణాలు, ఇతిహాసాలు మరియు ఆధ్యాత్మిక జ్ఞానంలో వేగంగా నైపుణ్యం సాధించారు. కేవలం 14 సంవత్సరాల వయస్సులోనే ఆయన తన మొదటి అవధానాన్ని పూర్తి చేసి, దేశంలోనే అతి చిన్న వయస్కుడైన అవధానిగా నిలిచారు.

53 ఏళ్లకు పైగా సాహిత్యం మరియు అవధానం రంగాలకు చేస్తున్నసేవ

గురువుగారు బ్రహ్మశ్రీ డా. మాడుగుల నాగఫణి శర్మగారి సాహిత్యం మరియు అవధాన రంగంలో అద్భుతమైన ప్రయాణం ఒక ముఖ్యమైన మైలురాయిని చేరుకుంది. ఆయన ఈ ప్రాచీన కళారూపంలో 53 సంవత్సరాలకు పైగా సాటిలేని ప్రయాణాన్ని పూర్తి చేశారు. అవధానం ఒక అరుదైన మరియు ఎంతో మేధస్సు ప్రసరించే సాహిత్య కళారూపం. ఇది గురువుగారి అభిరుచి మరియు జీవిత లక్ష్యం.

తమ అద్భుతమైన ప్రయాణంలో, గురువుగారు అవధానంలో సాటిలేని నైపుణ్యాలను ప్రదర్శించారు, ఏకకాలంలో అనేకమంది పృచ్ఛకులకు సమాధానం చెప్పే సామర్థ్యంతో ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశారు. వివిధ విభాగాలపై ఆయనకున్న పట్టు, భాషా నైపుణ్యం మరియు త్వరిత-మేధస్సు ఈ కళలో కొత్త ప్రమాణాలను నెలకొల్పాయి. ఆయన ప్రయత్నాలు అవధానానికి అపారమైన కీర్తిని మరియు వైభవాన్ని తీసుకురావడమే కాక, ఈ పండిత కళను సాధారణ ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చి, భవిష్యత్ తరాలను అవధానం, కవిత్వం, సాహిత్యం మరియు భారతీయ సంస్కృతి వైపు ప్రేరేపించారు.

రచనలు :

బ్రహ్మశ్రీ డా. శర్మగారు 35000పైగా పద్యాలు మరియు శ్లోకాలను రచించారు మరియు 3000 పాటలను రూపొందించారు. ఆయనకు 40కి పైగా గ్రంథాలు, మహాకావ్యాలు, పద్యాల సంకలనాలు, శ్లోకాలు, నవలలు, సంకలనాలు మరియు నృత్య – గేయరూపకాలకు ఘనత దక్కింది. ఆయన ముఖ్యమైన రచనలలో కొన్ని కింద ఇవ్వబడ్డాయి:

- **"సరస్వతీ స్తోత్ర కదంబం"** – సరస్వతీ స్తోత్రాల సంకలనం, ప్రచురించబడింది.
- **"స్వర్ణముఖి"** – గొప్పకవి ధూర్జటి రచించిన ప్రాచీన గ్రంథం "కాళహస్తీశ్వర శతకం"పై అద్భుతమైన వ్యాఖ్యానం చేశారు. ఈ పుస్తకం పండితులు మరియు సాధారణ ప్రజల నుండి విస్తృతమైన ప్రశంసలు అందుకుంది మరియు తిరుమల తిరుపతి దేవస్థానం సహకారంతో ప్రచురించబడింది.
- **"శ్రీ మణిద్వీప మహిమ"** – మణిద్వీప మహిమపై వ్యాఖ్యానం.
- **"దైవసంకల్పం"** – కొప్పరపు కవుల కావ్యానికి వివరణాత్మక వ్యాఖ్యానం.
- **"శ్రీ సత్యనారాయణస్వామి పూజ"** – సత్యనారాయణ స్వామి వ్రతకథ మరియు విధానాన్ని వివరిస్తూ ప్రచురించారు.
- **"పంచ సూక్త వివరణం"** – తిరుమల తిరుపతి దేవస్థానం ప్రచురించిన పంచ సూక్తంపై తెలుగులో డా. శర్మగారి వ్యాఖ్యానం. (ఇందులో శ్రీ, భూ, నీళా, పురుష, మన్యు సూక్తాలు తెలుగులో సరళమైన భాషలో వివరింపబడ్డాయి.)
- **"సుందరకాండ"** – మహర్షి వాల్మీకి రామాయణంపై డా. శర్మగారి వ్యాఖ్యానం.
- **"పద్య ప్రవాహం"** – తెలుగు భాషలో పూర్వ మహాకవుల పద్యాలు, సాహిత్యం యొక్క పురాణ కవితలను సంగ్రహించే పద్యాల సంకలనాన్ని సవరించి, ప్రచురించారు.
- **"పుష్కరగోదావరి"** – తెలుగు సంగీత నృత్యరూపకం.
- **"కాళిదాస కావ్యేషు ధర్మతత్త్వానుశీలనమ్" పిహెచ్.డీ.,** – సంస్కృతంలో పరిశోధన గ్రంథం.

స్వతంత్ర రచనలు :

- **"అవధాన వైజయన్తి"** – సంస్కృతాంధ్ర దశగుణిత అష్టావధానం.
- **"శతావధాన శతపత్రము"** – సంపూర్ణ సంస్కృతాంధ్రములలో.
- **"ఋషి చరిత్రం"** – మన పూర్వీకులైన ఋషుల వారసత్వానికి నివాళిగా 400 కంటే ఎక్కువ పద్యాల మహాకావ్యం
- **"లక్ష్మీ నరసింహ ప్రభూ!"** మకుటంతో – లక్ష్మీ నరసింహస్వామికి భక్తితో తెలుగులో 108 పద్యాల శతకం.
- **"సత్యమేవ జయతే"** – సంస్కృత నవల.
- **"శ్రీ భూవరాహం భజే"** మకుటంతో – భూవరాహ స్వామిపై భక్తితో సంస్కృతంలో అత్యద్భుత కవితాధారతో 108 శ్లోకాల శతకం.
- **"రైతే రాజు"** – మన దేశంలోనే రైతు గురించి మొట్ట మొదటి తెలుగు మహాకావ్యం.
- **"పంచ భూత పంచ శతి"** – భూమి, నీరు, గాలి, ఆకాశం మరియు అగ్ని అనే ఐదు అంశాలపై తెలుగులో 500 పద్యాల మహాకావ్యం.



- **"ఓంకార గణపతి"** – తెలుగులో ఒక సంగీత నృత్యరూపకం.
- **"భీష్మ ప్రతిజ్ఞ"** – తెలుగులో ఒక సంగీత నృత్యరూపకం.
- **"శ్రీ అన్నవరం సత్యనారాయణస్వామి సుప్రభాతం"** – "శ్రీ వేంకటేశ్వరవిభో! తవసుప్రభాతం" అంటూ అంతవరకూ ఒకమూసలో సాగే రచనలకు భిన్నంగా క్రొత్తగా ఈయన సుప్రభాతం రచించారు, ఇది అన్నవరం దేవాలయంలో ప్రతిరోజూ వేకువ జామున శ్రీ సత్యనారాయణ స్వామివారి సేవలో వినిపిస్తుంది. ఈ శాశ్వతమైన సృష్టిని రూపొందించినందుకు ఆయన అదృష్టవంతులు.
- **"విశ్వభారతం"** – 2700 శ్లోకాలతో కూడిన సంస్కృత మహాకావ్యం. ఇది మన దేశం, సంస్కృతి మరియు వారసత్వం యొక్క గొప్పతనం గురించి మాట్లాడే ఒక అద్భుత కళాఖండంగా ప్రశంసలు అందుకుంది.
- **"ద్విశతావధాన పద్య సంచిక"** – ద్విశతావధాన పద్య కవిత్వ సంకలనం.
- **"పంచశతావధాన పద్య సంచిక"** – పంచశతావధాన పద్య కవిత్వ సంకలనం.
- **"సహస్రశీర్ష"** – మహా సహస్రావధాన పద్యశ్లోకాలు తాత్పర్య సహితంగా అవధాన కవిత్వ సంకలనం.
- **"ద్విసహస్రశీర్ష"** – బృహత్ ద్విసహస్రావధాన పద్యశ్లోకాలు తాత్పర్య సహితంగా అవధాన కవిత్వ సంకలనం.
- **నేనెవరు?** – కవితా సంపుటి.
- ప్రబోధగీతావళి.
- **శ్రీవేంకటేశా!** – పాటలు.
- **శతసహస్రదళ పద్మిని!** – పాటలు.

కం॥ గురుదేవుని చరణంబుల
చిరుమువ్వగ వెలుగుచున్న శిష్యుడనయ్యా
మరుమాముల విషయమ్మును
మరువక వినిపించినారు మా గురుపూజన్.

– యం. అంజయ్య, అవధాని

పురస్కారాలు :

అవధాన కళకు ప్రప్రథమ పద్మశ్రీ పురస్కారం

- డా. మాడుగుల నాగఫణిశర్మగారు అరుదైన భారతీయ అవధాన కళకు ఐదు దశాబ్దాలకు పైగా చేసిన నిరంతర, నిరుపమాన కృషి ఫలితంగా, భారత ప్రభుత్వం ఈ కళను గుర్తించి, ఈ కళకుగాను ప్రప్రథమ **"పద్మశ్రీ"** అవార్డును ఆయనకు అందించింది.

రాష్ట్రస్థాయి పురస్కారాలు :

- వేద, సంస్కృత మరియు తెలుగు సాహిత్యం రంగాలలో చేసిన విశేష కృషికిగాను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం నుండి మూడుసార్లు ఉగాది పురస్కారం అందుకున్నారు.
- అవధాన కళకు చేసిన అత్యుత్తమ కృషికిగాను పి.ఎస్. తెలుగు విశ్వవిద్యాలయం నుండి ఉత్తమ అవధాని పురస్కారం అందుకున్నారు.
- తెలుగు సాహిత్యానికి చేసిన గణనీయమైన కృషికిగాను రామినేని ఫౌండేషన్ పురస్కారం అందుకున్నారు.
- వేదాలు మరియు కవిత్వం రంగాలలో ఆయన చేసిన విశేష కృషికిగాను సద్గురు శివానంద మూర్తి ఎమినెంట్స్ పురస్కారం అందుకున్నారు.

జాతీయస్థాయి పురస్కారాలు

- సాహిత్యం రంగంలో అత్యుత్తమ కృషికిగాను ఢిల్లీలోని తెలుగు అకాడమీ నుండి జీవితకాల సాఫల్య పురస్కారం అందుకున్నారు.
- అవధాన కళకు సాటిలేని కృషికి గాను కొప్పరపు కవుల జాతీయ పురస్కారం అందుకున్నారు.
- సంస్కృత సాహిత్యానికి అత్యుత్తమ కృషికి గాను న్యూ ఢిల్లీలోని సార్వ భౌమ సంస్కృత సంవర్ధన సంస్థ నుండి స్వస్తి వాచనం పురస్కారం అందుకున్నారు.

అంతర్జాతీయ పురస్కారాలు

- 1992లో ప్రపంచ తెలుగు ఫెడరేషన్ నుండి జీవితకాల సాఫల్య పురస్కారం.
- అవధానం అనే ప్రత్యేకమైన తెలుగు సంప్రదాయాన్ని ప్రాచుర్యం చేయడంలో ఆయన విశేష శక్తి మరియు పాత్రకు గాను, 1998లో ఒక ప్రత్యేక పురస్కారం తో సత్కరించబడ్డారు.

- తెలుగు భాష ను పరిరక్షించడం, ప్రోత్సహించడం మరియు ప్రాచుర్యం చేయడంలో ఆయన చేసిన విశేష కృషికి గాను అమెరికన్ అసోసియేషన్ ఆఫ్ తెలుగు బ్రాహ్మిన్స్ నుండి గుర్తింపు పొందారు.
- తెలుగు సాహిత్య చరిత్రలో అవధానం యొక్క అత్యంత అరుదైన సాహిత్య లక్షణాలకు గుర్తింపుగా తెలుగు అసోసియేషన్ ఆఫ్ నార్త్ టెక్సాస్ నుండి 2006లో గుర్తింపు పొందారు.
- అమెరికన్ తెలుగు అసోసియేషన్ నుండి 1995, 97, 99 & 2001 సంవత్సరాలలో ఎమినెంట్ అవధాని పురస్కారం అందుకున్నారు.
- అవధాన సాహిత్య రంగంలో విశేష కృషికి గాను అమెరికన్ తెలుగు అసోసియేషన్ నుండి 2004లో జీవితకాల సాఫల్య పురస్కారం అందుకున్నారు.
- ఉత్తర అమెరికాలోని తెలుగు అసోసియేషన్ నుండి 1996, 1998, 2000, 2002, 2003 సంవత్సరాలలో ఉత్తమ అవధాని పురస్కారం అందుకున్నారు.
- అవధాన సాహిత్య రంగంలో విశేష కృషికి గాను ఉత్తర అమెరికాలోని తెలుగు అసోసియేషన్ నుండి 2005లో ఉత్తమ కృషి పురస్కారం అందుకున్నారు.
- 2004లో మెట్రో అట్లాంటా లోని తెలుగు అసోసియేషన్ నుండి ఎక్సలెన్స్ అవార్డు అందుకున్నారు.
- 2002లో ఉత్తర అమెరికా, SAPNAలోని శ్రీ అన్నమాచార్య ప్రాజెక్ట్ నుండి శ్రీ కళాపూర్ణ పురస్కారం అందుకున్నారు.
- ఆస్ట్రేలియాలోని "తెలుగు పలుకు" నుండి జీవితకాల సాఫల్య పురస్కారం అందుకున్నారు.
- యు.కె., న్యూ సౌత్ వేల్స్ లోని తెలుగు అసోసియేషన్ నుండి ఉత్తమ అవధాని ఆఫ్ ది డెకేడ్ అవార్డు అందుకున్నారు.
- 1997లో బహ్రెయిన్ నుండి ఉత్తమ అవధాని పురస్కారం అందుకున్నారు.
- 2014లో అబుదాబిలోని శ్రీ ఫౌండేషన్ నుండి జీవితకాల సాఫల్య పురస్కారం అందుకున్నారు.
- 2016లో దుబాయ్‌లోని సంస్కృతి ఫౌండేషన్ నుండి జీవితకాల సాఫల్య పురస్కారం అందుకున్నారు.

సత్కారాలు : అనేక కనకాభిషేకాలు, తులాభారములు, స్వర్ణ కంకణాలు, అందోళికాభోగం (పల్లకీ సేవ) గండపెండేరాలు, గజారోహణములు, అశ్వారోహణములు మొ॥

విశేష కార్యక్రమాలు:

ధార్మిక మరియు ఆధ్యాత్మిక కార్యకలాపాలు

- వేద సిద్ధాంతాన్ని బలంగా సమర్థించే గురువుగారు సమాజానికి సహాయపడటానికి మానవ ప్రయత్నాలతో పాటు, దైవ శక్తి అనుగ్రహాన్ని కోరడం కూడా ముఖ్యమని నమ్ముతారు. ఈ లక్ష్యంతో, ఆయన అనేక మహాయజ్ఞాలు మరియు సారూప్య కార్యక్రమాలను చేపట్టారు. దేశాన్ని రక్షించే సైనికుల విజయాలు, రైతులకు సమృద్ధిగా వర్షపాతం, కోవిడ్ సమయంలో ప్రజలందరి ఆరోగ్యం, భద్రత, మరియు శ్రేయస్సు కోసం ఆయన దైవ ఆశీస్సులను కోరుతూ వచ్చారు. ఈ ప్రయత్నాల ద్వారా, ఆయన అందరి శ్రేయస్సు కోసం దైవిక జోక్యంతో మానవ ప్రయత్నాన్ని మిళితం చేయడానికి ప్రయత్నిస్తారు.
- పద్య శిక్షణ మరియు జ్ఞాపకశక్తి తరగతులు

నిర్వహిస్తున్న సంస్థలు:

- **అవధాన సరస్వతీ పీఠం, ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైంటిఫిక్ రిసెర్చ్ ఆన్ వేదాస్**
- **గోసేవ :** గురువుగారు డా. శర్మగారు అవధాన సరస్వతీ పీఠంలో గోశాలను నెలకొల్పారు. ఆ గోశాలలో దాదాపు 100 దేశీయ ఆవులకు ఆశ్రయం మరియు రక్షణ కల్పిస్తున్నారు, వాటి సంక్షేమం మరియు సంరక్షణను భక్తిశ్రద్ధలతో తన కర్తవ్యంగా నిర్వహిస్తున్నారు.
- **వేద పాఠశాల:** గురువుగారు డా. శర్మగారి మార్గదర్శకత్వంలో, అనేక మంది విద్యార్థులు వేద పాఠశాలలో శిక్షణ పొందారు. వారు ప్రస్తుతం భారతదేశంలో మరియు విదేశాలలో ఉన్న దేవాలయాలలో అర్చక మరియు వేదవిద్యా సేవ చేస్తున్నారు.

సంతానం : నలుగురు కుమార్తెలు



"పద్మశ్రీ" పురస్కారగ్రహీత,

మహాకవి - ద్విసహస్రావధాని - ఆచార్య - కులపతి

బ్రహ్మశ్రీ డా. మాడుగుల నాగఫణి శర్మ, M.A., Ph.D.,

పీఠాధిపతి, అవధాన సరస్వతీ పీఠం

ప్రాచీన భారతీయ సంస్కృతి, విద్యా వ్యవస్థ, అవధాన విద్య రక్షణ మరియు వ్యాప్తి.

ఇన్స్టిట్యూట్ అఫ్ సైంటిఫిక్ రీసెర్చ్ ఆన్ వేదాస్

వేద పరిశోధన, శాస్త్రీయ పరిశోధన, గ్రీన్ అగ్రికల్చర్, వైద్య పరిశోధన



విశ్వభారతం

2650కు పైగా శ్లోకాలతో కూడిన ఈ సంస్కృత మహాకావ్యం మన దేశం, సంస్కృతి మరియు వారసత్వం యొక్క గొప్పతనాన్ని తెలియజేసే ఒక అద్భుత సృష్టిగా ప్రశంసలు అందుకుంది.

రచన

మహాకవి - ద్విసహస్రావధాని బ్రహ్మశ్రీ డా. మాడుగుల నాగఫణి శర్మగారు

పుస్తక ఆవిష్కరణ చేసినవారు

మాన్యశ్రీ మోహన్ భాగవత్ గారు

పరమ పూజ్య సర్‌సంఘచాలక్, ఆర్.ఎస్.ఎస్.

తేదీ: 25 ఫిబ్రవరి, 2021





అవధాన కళకు ప్రప్రథమ పద్మశ్రీ పురస్కారం


అవధాన కళా వ్యాప్తి కోసం 53 ఏళ్ళకు పైగా శ్రీ మాడుగుల నాగఫణి శర్మగారు చేసిన విశేష కృషి వలన భారత ప్రభుత్వం అవధాన కళను గుర్తించి, శ్రీ నాగఫణిశర్మగారికే 'ప్రప్రథమంగా' అవధాన రంగంలో 'పద్మశ్రీ' పురస్కారం ఇచ్చి గౌరవించింది.



బృహత్ ద్విసహస్రావధాని, మహాకవి, బ్రహ్మశ్రీ డా. మాడుగుల నాగఫణి శర్మ భారతదేశంలో అత్యంత ప్రసిద్ధి చెందిన అవధాని. ఈ జాతీయ గుర్తింపు అవధానం, తెలుగు మరియు సంస్కృత సాహిత్యానికి 53 సంవత్సరాలకు పైగా ఆయన చేసిన సాటిలేని, నిరుపమానమైన కృషికి ఒక నిదర్శనం.

తమ 14వ యేట అష్టావధానం ప్రారంభించి, "అరుదైన ద్విసహస్రావధాని" అన్నగౌరవాన్ని పొందిన ఏకైక వ్యక్తిగా ప్రత్యేకతను సాధించి డా.శర్మగారు తన అసమానమైన జ్ఞాపకశక్తి, ఆశు కవిత్వం మరియు అరుదైన పాండిత్యానికి ప్రసిద్ధి చెందారు. ఆయన రచనలు భారతదేశంలోని సాంప్రదాయ కళలను పరిరక్షించడమే కాక, వేద జ్ఞానం, సాహిత్యం మరియు సంస్కృతి యొక్క గొప్పతనాన్ని గుర్తించి గర్వించేలా నవతరాన్ని ప్రేరేపించాయి.

అవధాన సరస్వతీ పీఠం స్థాపించడం ద్వారా, ఆయన భావి పండితులను ప్రోత్సహిస్తూ అవధాన కళను సంరక్షించి వ్యాప్తి చేస్తున్నారు. గురువుగారి జీవితకాల సేవకు మరియు భారతదేశానికి ఒక సాంస్కృతిక జ్యోతిగా ఆయన చేసిన నిరంతర కృషి పట్ల భారతజాతి కృతజ్ఞతకు ఈ "పద్మశ్రీ పురస్కారం" చిహ్నంగా నిలుస్తుంది.



మరువలేని మధుర క్షణాలు




ప్రతిష్టాత్మక పద్మశ్రీ అవార్డును మాన్య భారత రాష్ట్రపతి శ్రీమతి ద్రౌపది ముర్ముగారి నుంచి స్వీకరిస్తున్న గురువుగారు. చిత్రంలో గౌరవ భారత ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ గారు, గౌరవనీయ భారత హోం మంత్రి శ్రీ అమిత్ షా గారు మరియు ఇతరులు

గౌరవ భారత హోం మినిస్టర్ శ్రీ అమిత్ షా గారికి వేదాశీర్వచనం చేస్తున్న బ్రహ్మశ్రీ డా. మాడుగుల నాగఫణి శర్మగారు





గురువుగారు బ్రహ్మశ్రీ డా.మాడుగుల నాగఫణి శర్మగారి శతావధానంలో పాల్గొన్న గౌరవ కేంద్ర బొగ్గు, గనుల శాఖా మంత్రి శ్రీ జి. కిషన్ రెడ్డి గారు



గౌరవ భారత ప్రధాని శ్రీ ఎ.బి.వాజ్‌పేయి గారు 2000 సంవత్సరంలో న్యూ ఢిల్లీలో "అవధాన రాజధాని" పంచశతావధానం సందర్భంగా గురువుగారికి "తరుణ్ తపస్వి" అనే బిరుదుతో సత్కరించారు





భారతదేశ గౌరవ ప్రధానమంత్రి శ్రీ పి.వి.నరసింహారావుగారు 1996లో హైదరాబాద్‌లో జరిగిన గురువుగారు డా. నాగఫణి శర్మగారి "మహాసహస్రావధానం" కార్యక్రమంలో పాల్గొన్న దృశ్యం

పద్మశ్రీ పురస్కారం పొందిన సందర్భంగా
బ్రహ్మశ్రీ డా.మాడుగుల నాగఫణి శర్మగారికి అభినందనలు తెలుపుతున్న
ఆంధ్రప్రదేశ్ గౌరవ ముఖ్యమంత్రి
శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు





గురువుగారు బ్రహ్మశ్రీ డా.మాడుగుల నాగఫణి శర్మగారిచే
ఆశీస్సులు అందుకుంటున్న
తెలంగాణ గౌరవ ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డిగారు

గురువుగారు బ్రహ్మశ్రీ డా.మాడుగుల నాగఫణి శర్మగారిని సన్మానిస్తున్న
గౌరవ ఆంధ్రప్రదేశ్ మానవ వనరుల అభివృద్ధి శాఖా మంత్రి శ్రీ నారా
లోకేష్ గారు మరియు ఆంధ్రప్రదేశ్ శాసనసభ్యులు
శ్రీ నందమూరి బాలకృష్ణ గారు





గురువుగారు బ్రహ్మశ్రీ డా.మాడుగుల నాగఫణి శర్మగారిచే
ఆశీస్సులు అందుకుంటున్న మాజీ భారత ఉపరాష్ట్రపతి శ్రీ
వెంకయ్యనాయుడుగారు

గురువుగారు బ్రహ్మశ్రీ డా.మాడుగుల నాగఫణి శర్మగారిచే
నుండి ఆశీస్సులు అందుకుంటున్న
భారతదేశ గౌరవ కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి
శ్రీ బండి సంజయ్ కుమార్ గారు





ఉగాది ఉత్సవాల సందర్భంగా గురువుగారు బ్రహ్మశ్రీ
డా.మాడుగుల నాగఫణి శర్మగారిచే ఆశీస్సులు అందుకుంటున్న
గౌరవ తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శ్రీ జిష్ణు దేవ్ వర్మ గారు

శ్రీశ్రీశ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీగారు డా.మాడుగుల నాగఫణి శర్మగారిని అవధూత దత్త పీఠం యొక్క "ఆస్థాన కవి"గా నియమిస్తున్న క్షణాలు. ఈ సందర్భంగా అప్పటి గౌరవ భారత రాష్ట్రపతి శ్రీ డా. శంకర్ దయాళ్ శర్మగారు గురువు గారిని సన్మానిస్తున్న దృశ్యం





ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి శ్రీ ఎన్.టి.రామారావుగారు 1995 హైదరాబాద్‌లో జరిగిన గురువుగారి "ద్విశతావధానం"లో పాల్గొని, ఆయనను "అవధాన సహస్రఫణి" అనే బిరుదుతో సత్కరించారు

గురువుగారు బ్రహ్మశ్రీ డా.మాడుగుల నాగఫణి శర్మగారి "ద్విశతావధానం"లో పాల్గొన్న హర్యానా రాష్ట్ర గౌరవ గవర్నర్ శ్రీ బండారు దత్తాత్రేయ గారు





గురువుగారు బ్రహ్మశ్రీ డా.మాడుగుల నాగఫణి శర్మగారిచే ఆశీస్సులు అందుకుంటున్న గౌరవ రాజ్యసభ సభ్యులు డా. కె. లక్ష్మణ్ గారు

గురువుగారు బ్రహ్మశ్రీ డా.మాడుగుల నాగఫణి శర్మగారితో భారత గౌరవ ఉపరాష్ట్రపతి శ్రీ కృష్ణ కాంత్ గారు





2024 లోక్‌మంథన్‌లో గురువుగారు బ్రహ్మశ్రీ డా. మాడుగుల నాగఫణి శర్మగారితో గౌరవ కేంద్ర సాంస్కృతికశాఖా మంత్రి శ్రీ గజేంద్ర సింగ్ షెఖావత్ గారు మరియు గౌరవ కేంద్ర బొగ్గు మరియు గనులశాఖా మంత్రి శ్రీ జి. కిషన్ రెడ్డిగారు

గురువుగారు బ్రహ్మశ్రీ డా.మాడుగుల నాగఫణి శర్మగారితో భారతదేశ గౌరవ కేంద్ర న్యాయశాఖా మంత్రి శ్రీ అర్జున్ రామ్ మేఘ్వాల్ గారు





గురువుగారు బ్రహ్మశ్రీ డా.మాడుగుల నాగఫణి శర్మగారి నుండి ఆశీస్సులు అందుకుంటున్న గౌరవ తెలంగాణ గవర్నర్ శ్రీమతి తమిళిసై సౌందరరాజన్ గారు

గురువుగారు బ్రహ్మశ్రీ డా.మాడుగుల నాగఫణి శర్మగారిచే ఆశీస్సులు అందుకుంటున్న గౌరవ బీహార్ గవర్నర్ శ్రీ ఆరిఫ్ మొహమ్మద్ ఖాన్ గారు





గురువుగారు బ్రహ్మశ్రీ డా.మాడుగుల నాగఫణి శర్మగారితో గౌరవ అస్సాం గవర్నర్ శ్రీ గులాబ్ చంద్ కటారియా గారు

గురువుగారు బ్రహ్మశ్రీ డా.మాడుగుల నాగఫణి శర్మగారి బృహత్ ద్విసహస్రావధానం (1997-98)లో పాల్గొన్న గౌరవ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు మరియు రాష్ట్ర గౌరవ హెూమ్ మంత్రి శ్రీ మాధవ రెడ్డి గారు





గురువుగారు బ్రహ్మశ్రీ డా.మాడుగుల నాగఫణి శర్మగారితో గౌరవ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ మర్రి చెన్నారెడ్డి గారు

గురువుగారు బ్రహ్మశ్రీ డా.మాడుగుల నాగఫణి శర్మగారి అవధానంలో పాల్గొన్న గౌరవ కేంద్ర కార్పొరేట్ వ్యవహారాలు మంత్రి అరుణ్ జేట్లీ గారు





గురువుగారు బ్రహ్మశ్రీ డా.మాడుగుల నాగఫణి శర్మగారి అవధాన రాజధాని కార్యక్రమంలో, వారి "జుగల్బందీ" అనంతరం, ఒకరిని ఒక్కరు సత్కరించుకుంటున్న గురువుగారు మరియు పద్మవిభూషణ్ శ్రీ బాలమురళీ కృష్ణ గారు

గురువుగారు బ్రహ్మశ్రీ డా.మాడుగుల నాగఫణి శర్మగారితో మహాసహస్రావధాన కమిటీ చైర్మన్, పార్లమెంట్ సభ్యులు శ్రీ వి. రాజేశ్వర్ రావు గారు





గురువుగారు బ్రహ్మశ్రీ డా.మాడుగుల నాగఫణి శర్మగారి ద్విసహస్రావధానంలో పాల్గొంటున్న గౌరవ మహారాష్ట్ర గవర్నర్ శ్రీ విద్యాసాగరరావు గారు మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ కె. రోశయ్య గారు

53 ఏళ్లకు పైగా అవధానం మరియు సాహిత్య రంగాలకు చేస్తున్నసేవ

గురువుగారు బ్రహ్మశ్రీ డా.మాడుగుల నాగఫణి శర్మగారి అవధానం మరియు సాహిత్య రంగంలో అద్భుతమైన ప్రయాణం ఒక ముఖ్యమైన మైలురాయిని చేరుకుంది. ఆయన ఈ ప్రాచీన కళారూపంలో 53 సంవత్సరాలకు పైగా సాటిలేని సేవను అందిస్తున్నారు. అవధానం ఒక అరుదైన మరియు ఎంతో మేధస్సును కోరుకునే సాహిత్య కళారూపం. ఇది గురువుగారి అభిరుచి మరియు జీవిత లక్ష్యం.

తమ అద్భుతమైన ప్రయాణంలో, గురువుగారు అవధానంలో సాటిలేని నైపుణ్యాలను ప్రదర్శించారు, ఏకకాలంలో అనేకమంది పృచ్ఛకులకు సమాధానం చెప్పే సామర్థ్యంతో ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశారు. వివిధ విభాగాలపై ఆయనకున్న పట్టు, భాషా నైపుణ్యం మరియు త్వరిత-మేధస్సు ఈ కళలో కొత్త ప్రమాణాలను నెలకొల్పాయి. ఆయన ప్రయత్నాలు అవధానానికి అపారమైన కీర్తిని మరియు వైభవాన్ని తీసుకురావడమే కాక, ఈ పండిత కళను సాధారణ ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చి, భవిష్యత్ తరాలను అవధానం, కవిత్వం, సాహిత్యం మరియు భారతీయ సంస్కృతి వైపు ప్రోత్సహించాయి.

ఆయన అవధాన రంగంలో ఒక పథనిర్దేశకుడుగా ఉన్నారు. ప్రస్తుత అవధానులందరూ గురువుగారు డా. మాడుగుల నాగఫణి శర్మగారి అవధానాలలో పృచ్ఛకులుగా పాల్గొని, ఆయన ప్రదర్శనల ద్వారా ఎంతో ప్రభావితులయ్యారు. ఆయన ఈ కళకు అనేక కొత్త కోణాలను జోడించి, దానిని పునరుజ్జీవింపజేసి, సాధారణ ప్రజలకు వ్యాప్తి చేశారు.

అవధానాన్ని పరిరక్షించడానికి మరియు ప్రచారం చేయడానికి గురువుగారి అంకితభావం మరియు కృషి అనేకమందిని, ముఖ్యంగా యువతరాలకు ఈ ప్రాచీన కళారూపం అందజేయడంలో కీలకపాత్ర పోషించింది. ఆయన మార్గదర్శకత్వం మరియు గురుత్వం అవధాన ఔత్సాహికులలో కొత్త తరంగాన్ని సృష్టించాయి, తద్వారా ఈ ప్రత్యేకమైన కళారూపం రాబోయే సంవత్సరాలలో కూడా సంరక్షించబడుతుందని నిర్ధారించాయి.



అవధానం (సాహిత్యానికి మకుటం)

"అవధానం" అనేది భారతదేశానికి చెందిన అసాధారణ సాహిత్య కళారూపం. దీనికి సాటిలేని మానసిక ఏకాగ్రత, బహుళ విద్యా నైపుణ్యాల సామర్థ్యం మరియు త్వరిత ఆలోచన అవసరం. జ్ఞానార్జన మరియు జ్ఞాపక శక్తికి సంబంధించిన, వైదిక మూలాలలో ఉన్న ఈ విద్య, తెలుగు, సంస్కృత భాషల్లో ఒక ప్రముఖమైన కళ. అవధానం అంటే ఛందస్సు నియమాలను కచ్చితంగా పాటిస్తూ, తక్షణమే పద్యములను అల్లగల నైపుణ్యం ఉన్న గొప్ప కళ. పృచ్ఛకుడు (ప్రశ్న అడిగే వ్యక్తి) ఒక ప్రశ్న అడిగినప్పుడు, అవధాని తక్షణమే ఒక పద్యం అల్లి మరియు జ్ఞాపకం పెట్టుకుని అవధానం చివరలో అప్పగించాలి. ఈ ప్రశ్నలు ప్రాచీన, ఆధునిక ఇతివృత్తాలు, శాస్త్రీయ, సాధారణ అంశాలు, స్థానిక, అంతర్జాతీయ విషయాలు, అలాగే సామాజిక, రాజకీయాలు మరియు క్రీడలు ఇలా ఏ రంగానికి సంబంధించినవైనా ఉంటాయి.



అవధానంలో ప్రగాఢమైన మానసిక ఏకాగ్రత మరియు ఒక నిర్దిష్ట పరిస్థితికి సంబంధించిన ఆలోచనల క్రమబద్ధమైన సేకరణ ఇమిడి ఉంటాయి. ఆలోచనలను వ్యక్తపరిచే లోతైన సామర్థ్యం ఉన్న మానవ మేధస్సు ఈ కళారూపంలో ప్రధాన పాత్ర పోషిస్తుంది. అయితే, ఏకాగ్రత అని పిలువబడే మానసిక స్థిరత్వం సాధించడం ఎప్పటి నుంచో ఒక సవాలుగా ఉంది. అవధానానికి మనసుపై పూర్తి నియంత్రణ సాధించడం అవసరం, ఇది అవధానికి అప్రయత్నంగా వివిధరకాల అంశాలలోకి వెళ్లి వాటిని పరిష్కరించడానికి వీలు కల్పిస్తుంది. "అష్టావధానం" అంటే ఎనిమిది అంశాలపై దృష్టి సారించి చేసే అవధానం; "శతావధానం" అంటే వంద అంశాలు, "సహస్రావధానం" అంటే వెయ్యి అంశాలు, మరియు అత్యంత క్లిష్టమైన ప్రక్రియ అయిన "ద్విసహస్రావధానం" అంటే రెండు వేల అంశాలను పరిష్కరించడం.



బ్రహ్మశ్రీ డా. మాడుగుల నాగఫణి శర్మ (అవధాన మార్గదర్శి)

ఆంధ్రప్రదేశ్‌లోని తాడిపత్రి సమీపంలో ఉన్న కడవకొలను గ్రామానికి చెందిన బ్రహ్మశ్రీ డా. మాడుగుల నాగఫణి శర్మగారు వేద పండితులు, కవులకు ప్రసిద్ధి చెందిన కుటుంబంలో జన్మించారు. చిన్నప్పటినుంచే ఆయనకు వేద సాహిత్యం, కవిత్వం మరియు సంగీతం పట్ల మక్కువ ఏర్పడింది. తన తండ్రి గారి మార్గదర్శకత్వంలో, ఆయన వేద తత్వశాస్త్రం, పురాణాలు, ఇతిహాసాలు మరియు ఆధ్యాత్మిక జ్ఞానంలో త్వరితంగా నైపుణ్యం సాధించారు. కేవలం 14 సంవత్సరాల వయస్సులోనే ఆయన తన మొదటి అవధానాన్ని పూర్తి చేసి, దేశంలోనే అతి చిన్న వయస్కుడైన అవధానిగా నిలిచారు.

తొలి జ్ఞాపకాలు



కళాభారతి తెలుగు, సంస్కృత కార్యక్రమంలో గురువుగారు అష్టావధానం చేస్తున్న దృశ్యం







1985 సంవత్సరంలో అనంతపురంలో గురువుగారు సంస్కృతాంధ్ర దశగుణిత అష్టావధానం చేస్తున్న దృశ్యం



1989లో హైదరాబాద్, నల్లకుంట, శృంగేరి శంకరమఠంలో గురువుగారు సంస్కృతాంధ్ర శతావధానం చేస్తున్న దృశ్యం



తొలి జ్ఞాపకాలు



గురువుగారు తన 15 ఏళ్ల వయసులో విజయవాడలో అవధానం చేస్తున్న దృశ్యం



గురువుగారు తన 17 ఏళ్ల వయసులో తిరుపతిలో అష్టావధానం చేస్తున్న దృశ్యం



గురువుగారు తన 19 ఏళ్ల వయసులో మద్రాస్ మ్యూజిక్ అకాడమీలో అష్టావధానం చేస్తున్న దృశ్యం



గురువుగారు నందికోట్కూరులో అష్టావధానం సందర్భంగా అప్పటి పార్లమెంట్ సభ్యులు శ్రీ మద్దూరు సుబ్బారెడ్డిగారు వారిని సన్మానిస్తున్నదృశ్యం



గురువుగారు 1986లో, పాట్నా రాజ్‌భవన్‌లో అప్పటి గవర్నర్ శ్రీ పెండేకంటి వెంకటసుబ్బయ్యగారి సమక్షంలో సంస్కృత అష్టావధానం చేస్తున్న దృశ్యం



గురువుగారు తమ డాక్టరేట్ (Ph.D.,) అందుకుంటున్న దృశ్యం

డా. మాడుగుల నాగఫణి శర్మగారి సాహిత్య ప్రయాణంలో ఐదు దశాబ్దాలకు పైగా ఉన్న కొన్ని

అసాధారణ, మధుర స్మృతులు





వృత్తిపరమైన పాత్రలు

- అధికార భాషా సంఘం చైర్మన్ (క్యాబినెట్ హోదా), ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, 1999-2002.
- అదనపు కార్యదర్శి, ధర్మ ప్రచార పరిషత్, తిరుమల తిరుపతి దేవస్థానం, తిరుమల, ఆంధ్రప్రదేశ్
- శ్రీమద్ భాగవతం, తిరుమల తిరుపతి దేవస్థానం, తిరుమల, ఆంధ్రప్రదేశ్.
- చైర్మన్ మరియు మేనేజింగ్ ట్రస్టీ - అవధాన సరస్వతీ పీఠం, హైదరాబాద్, తెలంగాణ.
- చైర్మన్ మరియు మేనేజింగ్ ట్రస్టీ - ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైంటిఫిక్ రీసెర్చ్ ఆన్ వేదాస్, హైదరాబాద్, తెలంగాణ.

విద్య



- తిరుపతిలోని రాష్ట్రీయ సంస్కృత విద్యాపీఠం నుండి సంస్కృతంలో డాక్టరేట్ (పిహెచ్.డి.,)
- కర్ణాటకలోని మైసూరు విశ్వవిద్యాలయం నుండి సంస్కృతంలో ఎం.ఎ.,
- వాల్తేరులోని ఆంధ్ర విశ్వవిద్యాలయం నుండి ప్రొఫిషిఎన్సీ ఇన్ ఓరియంటల్ లెర్నింగ్.
- తిరుపతిలోని శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం నుండి సాహిత్య శిరోమణి.

ప్రాచీన అవధాన కళకు పునరుజ్జీవనం

బ్రహ్మశ్రీ డా. మాడుగుల నాగఫణి శర్మగారు అరుదైన అవధాన కళను తెలుగు మరియు సంస్కృత భాషలలో పునరుద్ధరించి, మరియు దీనిలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చి ఈ కళను ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధం చేసారు.

బ్రహ్మశ్రీ డా. నాగఫణి శర్మగారి అవధానాలను ఎందరో ప్రముఖులు, ప్రజా నాయకులు శ్రీ పి.వి. నరసింహారావు, శ్రీ ఎ.బి. వాజ్‌పేయి, శ్రీ శంకర్ దయాళ్ శర్మ, శ్రీ ఎన్.టి. రామారావు, డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి, శ్రీ ఎం. బాల మురళీకృష్ణ, శ్రీ ఎం. వెంకయ్య నాయుడు, శ్రీ మోహన్ భగవత్, ఎన్. శ్రీ చంద్రబాబు నాయుడు, మొదలైన అనేక మంది ప్రసిద్ధులు ప్రశంసించారు. అంతేకాక, వీరంతా శ్రీ శర్మగారి అసాధారణ జ్ఞాపకశక్తి, సమయస్ఫూర్తి మరియు చమత్కారం, మధురమైన గాత్రములు దర్శించి మంత్రముగ్ధులయ్యారు.

బ్రహ్మశ్రీ డా. మాడుగుల నాగఫణి శర్మగారి అవధానంలో అసాధారణ ప్రతిభ - ఆయన 37 రోజుల కార్యక్రమంలో 2,116 మంది ప్రశ్నకర్తల ప్రశ్నలకు సమాధానమిచ్చిన "ద్విసహస్రావధానం" కార్యక్రమంలో వ్యక్తమైంది. తెలుగు మరియు సంస్కృతం - ఈ రెండు భాషలలో ఈ ఘనతను సాధించిన ప్రప్రథమ మరియు ఏకైక అవధాని శ్రీ శర్మగారు ఈ అరుదైన కళలో సాటిలేని నైపుణ్యాన్ని ప్రదర్శించారు.

అవధానంలోని 8 అంశాలైన దత్తపది, సమస్యాపూరణం, వర్ణన, ఆశువు, నిషిద్ధాక్షరి, న్యస్తాక్షరి, అప్రస్తుతప్రసంగం, అనువాదంతో పాటు, 'మీప్రశ్నకు నాపాట', 'స్వరపది (సంగీతం)', 'నృత్యపది (నృత్యం)' మరియు 'చిత్రపది (చిత్రలేఖనం)' వంటి కొత్త అంశాలను పరిచయం చేసిన మొదటి వ్యక్తి శ్రీ శర్మగారు. భాష, సాహిత్యం, కళలు మరియు సంస్కృతి మధ్య అంతర్-సంబంధాన్ని ఆయన ఈ విధంగా గొప్పగా ఆవిష్కరించారు.

బ్రహ్మశ్రీ డా. మాడుగుల నాగఫణి శర్మగారు తన మధురమైన గాత్రంతో సాహిత్యం, సంగీతం, చమత్కారం మరియు హాస్యముల మిశ్రమాన్ని ఉపయోగించి అద్భుతమైన శ్లోకాలు, కవితలు మరియు పాటలను సృష్టిస్తారు. ఆయన తన అవధానాలలో ప్రతిదానికీ ఎంతో నవ్యతను జోడించి, తన ప్రదర్శనలో అత్యంత సృజనాత్మకంగా ప్రదర్శించిన ఘనతను పొందారు.

డా. శర్మగారి అవధాన ప్రదర్శనలు భారతదేశం దాటి USA, ఆస్ట్రేలియా, సింగపూర్, బ్రూయిన్, UK, జర్మనీ మరియు ఫ్రాన్స్ వంటి దేశాల్లోని ప్రేక్షకులను కూడా మంత్రముగ్ధులను చేసాయి, తద్వారా అవధానాన్ని వ్యాప్తి పరిచాయి.



1990లో వరంగల్‌లో జరిగిన గురువుగారు డా. నాగఫణి శర్మగారి శతావధానంలో శ్రీ కాళోజ నారాయణరావుగారు పాల్గొన్న దృశ్యం.

డా. శర్మగారి సాంస్కృతిక మరియు సాహిత్య సేవలు

సరస్వతీదేవి ఆశీస్సులతో, డా. మాడుగుల నాగఫణి శర్మగారు కళలు, సంస్కృతి మరియు సాహిత్యానికి గణనీయమైన సేవలు అందించిన ప్రతిభాశక్తిసంపన్నులు. ఆయన సాధించిన విజయాలలో అవధానాలు, సాహిత్య రచనలు, ప్రవచనాలు మరియు పాటలు కూడా ఉన్నాయి, ఇవి ఆయన అసాధారణ ప్రతిభకు మరియు అంకితభావానికి నిదర్శనాలు.





అవధానాలు

అవధాన కళకు గుర్తింపును తీసుకురావడంలో గురువుగారి కృషి అమోఘం, అద్వితీయం. తెలుగు మరియు సంస్కృతంలో 2200కు పైగా అవధానాలను చేసిన అద్భుతమైన ఘనత వారిదే. "అవధాన యోగి"గా ప్రసిద్ధి చెంది, భవిష్యత్ తరాలపై తన శాశ్వత ప్రభావాన్ని చూపుతూ, తెలుగు మరియు సంస్కృత భాషలలోనూ "మహా సహస్రావధానం మరియు ద్విసహస్రావధానం" చేసిన ప్రప్రథమ మరియు ఏకైక వ్యక్తి డా. శర్మగారే. ఆయన చేసిన కొన్ని ప్రసిద్ధమైన అవధానాలు ఇక్కడ పొందుపరచడం జరిగింది.

1985	1985లో అనంతపురంలో 80 మంది పండితులతో "సంస్కృతాంధ్ర దశగుణిత అవధానం". ఇది ఈ కోవలో నిర్వహించబడిన ప్రత్యేకమైన మరియు ప్రథమ అవధానం. ఇది పండితుల నుండి ఘనమైన ప్రశంసలు పొందింది.
1987	1987లో రాజమండ్రి, ఆంధ్రప్రదేశ్‌లో 116 మంది పండితులతో "సంస్కృతాంధ్ర శతావధానం".
1989	1989లో శ్రీ శంకర మఠం, హైదరాబాద్‌లో, శ్రీ శృంగేరీ జగద్గురు శ్రీశ్రీశ్రీ భారతీ తీర్థ స్వామివారి పవిత్ర సన్నిధిలో 108 మంది పండితులతో "సంపూర్ణ సంస్కృత శతావధానం".
1990	1990లో వరంగల్‌లో 108 మంది పండితులతో "సంస్కృతాంధ్ర శతావధానం" ప్రదర్శించి, ప్రముఖ విద్వాంసులు మరియు పండితుల నుండి గొప్పప్రశంసలను అందుకున్నారు.
1991	1991లో తిరుపతిలో భారత రాష్ట్రపతి శ్రీ డా. శంకర్ దయాళ్ శర్మగారి సమక్షంలో "సంస్కృత అష్టావధానం".
1992	1992లో కాకినాడ, ఆంధ్రప్రదేశ్ లో 116 మంది పండితులతో "సంస్కృతాంధ్ర శతావధానం".
1994	1994లో విశాఖపట్నంలో 153 మంది మహావిద్వాంసులతో "మహా శతావధానం".
1995	1995లో అప్పటి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎన్.టి.రామారావుగారి సమక్షంలో హైదరాబాద్‌లో 225 మంది పండితులతో "ద్విశతావధానం".
1996	1996లో హైదరాబాద్‌లో 24 రోజుల పాటు 1116 మంది విద్వాంసులతో "మహా సహస్రావధానం". ఈ అద్భుతమైన కార్యక్రమానికి అప్పటి ప్రధానమంత్రి శ్రీ పి.వి. నరసింహారావుగారు హాజరయ్యారు.
1997-98	1997-98లో అప్పటి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడుగారి సమక్షంలో హైదరాబాద్‌లో 37 రోజుల పాటు 2116 మంది పండితులతో "బృహత్ ద్వి సహస్రావధానం".
1999	1999లో న్యూజెర్సీ, U.S.A.లో ఉదయం 9 గం. నుండి రాత్రి 9 గం. వరకు ఒక్క రోజులోనే 116 మంది పండితులతో "ఏకదిన శతావధానం".
2000	• 2000లో న్యూఢిల్లీలోని ప.పి. భవన్‌లో 125 మంది పండితులతో "మిలీనియం మహా అవధానం". ఈ కార్యక్రమములోనే అప్పటి భారత ప్రధాని శ్రీ ఎ.బి.వాజ్‌పేయిగారు డా. శర్మగారికి "తరుణ తపస్వి" బిరుదును ప్రదానం చేశారు. • 2000లో వారణాసిలోని సంపూర్ణానంద సంస్కృత విశ్వవిద్యాలయంలో 108 మంది పండితులతో "సంస్కృత శతావధానం".
2001	• 2001లో హైదరాబాద్‌లోని అవధాన సరస్వతి పీఠంలో 225 మంది పండితులతో "ఆమనిలో అవధానం". • 2001లో U.K. లోని ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీలో "శతావధానం". ఇది ఒక ప్రత్యేకమైన కార్యక్రమం, ఇందులో 108 వేర్వేరు దేశాల నుండి 108 మంది పృచ్ఛకులు పాల్గొన్నారు.



2002 సంవత్సరంలో U.S.A.లో "ప్రేక్షకులంతా పృచ్ఛకులే" - అనే శతావధానం. ఇందులో ప్రేక్షకులలోని ప్రతి ఒక్కరూ పృచ్ఛకులుగా వ్యవహరించారు.	2002
2003 సంవత్సరంలో హైదరాబాద్‌లో 516 మంది పండితులతో "పంచ శతావధానం".	2003
2005 మరియు 2006లో U.S.A.లో అనేక శతావధానాలు మరియు అష్టావధానాలు.	2005-06
2008 సంవత్సరంలో హైదరాబాద్‌లోని అవధాన సరస్వతీ పీఠంలో 108 మంది పండితులతో "సంస్కృతాంధ్ర శతావధానం".	2008
2009 సంవత్సరంలో హైదరాబాద్‌లోని అవధాన సరస్వతీ పీఠంలో 116 మంది పండితులతో "సంస్కృతాంధ్ర శతావధానం".	2009
2013 సంవత్సరంలో హైదరాబాద్‌లోని అవధాన సరస్వతీ పీఠంలో 207 మంది పండితులతో "అవధాన విజయిని" ద్విశతావధానం. ఈ కార్యక్రమం తిరుమల తిరుపతి దేవస్థానం సహకారంతో, శ్రీ వేంకటేశ్వర స్వామివారి ఆశీస్సులతో నిర్వహించబడింది.	2013
• 2014 సంవత్సరంలో న్యూఢిల్లీలోని FICCI ఆడిటోరియంలో 500 మందికి పైగా పండితులతో "అవధాన రాజధాని" పంచ శతావధానం. • 2014 సంవత్సరంలో శృంగేరి సంస్కృత కళాశాలలో "వాగ్వర్ధిని" - సంస్కృత అష్టావధానం.	2014
2015 సంవత్సరంలో శృంగేరి పీఠంలో శ్రీశ్రీశ్రీ విధుశేఖరేంద్ర భారతి స్వామిజీ ఉత్తరాధికారిగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా నిర్వహించబడిన "సంస్కృత అష్టావధానం".	2015
2019 సంవత్సరంలో హైదరాబాద్‌లోని అవధాన సరస్వతీ పీఠంలో 116 మంది పండితులతో "అవధాన జైత్రోత్సవం" - శతావధానం.	2019
2021 సంవత్సరంలో శ్రీకాళహస్తి దేవాలయంలోని శివుని సన్నిధిలో "సంస్కృతాంధ్ర అష్టావధానం".	2021
2023 సంవత్సరంలో తిరుపతిలోని సాహిత్య అకాడమీ మరియు జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం నిర్వహించిన "జాతీయ సంస్కృత సమ్మేళనం"లో భాగంగా - "సంస్కృత సమున్మేషం"లో "సంస్కృత అష్టావధానం".	2023
• 2024 సంవత్సరంలో విజయవాడలోని శ్రీ కనకదుర్గమ్మ దేవాలయం వారు నిర్వహించిన "శ్రీ దుర్గా సౌందర్యలహరీ మహాశతావధానం". • 2024లో ప్రజ్ఞా భారతి మరియు అనుబంధ సంస్థలు నిర్వహించిన లోకమంథన్-2024లో భాగంగా "సంస్కృతాంధ్ర అష్టావధానం".	2024
• సింగపూర్‌లో జరిగిన సింగపూర్ తెలుగు సమాజం స్వర్ణోత్సవ వేడుకల్లో భాగంగా తెలుగు అష్టావధానం. • హృషీకేశ్‌లో జరిగిన స్వామి దయానంద సరస్వతి శతజయంతి వేడుకల్లో భాగంగా సంస్కృత అష్టావధానం. • హైదరాబాద్‌లోని అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శన (ఎగ్జిబిషన్) కార్యక్రమంలో భాగంగా సంస్కృతాంధ్ర అష్టావధానం.	2025

సాహిత్య రచనలు

- బ్రహ్మశ్రీ డా. శర్మగారు 33000 పద్యాలు మరియు శ్లోకాలను రచించారు. అలాగే 3000 పైగా పాటలను రాసారు. ఆయన 40కి పైగా గ్రంథాలు, మహాకావ్యాలు, పద్యాల సంకలనాలు, శ్లోకాలు, నవలలు, సంపుటులు మరియు నృత్యరూపకములు రచించారు. ఆయన రచనలలో ముఖ్యమైనవి కొన్ని క్రింద ఇవ్వబడ్డాయి:
- "విశ్వభారతం" - 2650కి పైగా శ్లోకాలతో కూడిన సంస్కృత మహాకావ్యం. ఇది మన దేశం, సంస్కృతి మరియు వారసత్వం యొక్క గొప్పతనం గురించి వివరించే ఒక అద్భుత సాహిత్య కళాఖండంగా ప్రశంసలు అందుకుంది.
- "శ్రీ అన్నవరం సత్యనారాయణస్వామి సుప్రభాతం" - డా. శర్మగారు రచించిన ఈ సుప్రభాతం అన్నవరం దేవాలయంలో ప్రతిరోజూ శ్రీ సత్యనారాయణ స్వామివారి సన్నిధిలో ఆలపించబడుతున్నది. ఈ శాశ్వతమైన రచన రూపొందించినందుకు ఆయన తనను తాను అదృష్టవంతులుగా భావించుకుంటారు.
- "స్వర్ణముఖి" - మహాకవి ధూర్జటి రచించిన ప్రాచీన గ్రంథం "కాళహస్తీశ్వర శతకం"పై డా. శర్మగారు అద్భుతమైన వ్యాఖ్యానం చేశారు. ఈ పుస్తకం పండితులు మరియు సాధారణ ప్రజల నుండి బహుధా ప్రశంసలు అందుకుంది మరియు తిరుమల తిరుపతి దేవస్థానం వారి సహకారంతో ప్రచురించబడింది.
- "శ్రీ మణిద్వీప మహిమ" - ఇది మణిద్వీప ప్రాముఖ్యత, వైభవాల గురించి వ్యాఖ్యానం.
- "శ్రీ సత్యనారాయణస్వామి పూజ" - సత్యనారాయణ స్వామి వ్రతకథ మరియు విధానానికి సంపాదకత్వం నిర్వహించి ప్రచురించారు.
- "పంచ సూక్త వివరణం" - తిరుమల తిరుపతి దేవస్థానం ప్రచురించిన పంచ సూక్తంపై తెలుగులో డా. శర్మగారి వ్యాఖ్యానం.
- "ద్విశతావధాన పద్య సంచిక" - స్వీయ అవధాన పద్య కవిత్వ సంకలనం.
- "పంచ శతావధాన పద్య సంచిక" - స్వీయ అవధాన పద్య కవిత్వ సంకలనం.
- "సహస్ర శీర్ష" - స్వీయ అవధాన కవిత్వ సంకలనం.
- "ద్విసహస్ర శీర్ష" - స్వీయ అవధాన కవిత్వ సంకలనం.
- "సుందరకాండ" - మహర్షి వాల్మీకి రామాయణంలోని అంశాలపై వ్యాఖ్యానం.
- "పద్య ప్రవాహం" - తెలుగు భాష మరియు సాహిత్యం విశిష్టతను వివరించే గొప్ప పద్యాలకు సంపాదకత్వం వహించి ప్రచురించారు.
- "ఋషి చరిత్రం" - మన సుప్రసిద్ధ ఋషుల ఘనతను కీర్తిస్తూ 400కు పైగా పద్యాల మహాకావ్యం.
- "లక్ష్మీ నరసింహ ప్రభువు" - శ్రీ లక్ష్మీ నరసింహస్వామికి భక్తిప్రపత్తులతో తెలుగులో 108 పద్యాల శతకం.
- "సత్యమేవ జయతే" - సంస్కృత నవల.
- "శ్రీ భూవరాహం భజే" - భూవరాహ స్వామికి భక్తిప్రపత్తులతో తెలుగులో 108 పద్యాల శతకం.
- "రైతే రాజు" - మన దేశంలోనే రైతు గురించి ప్రప్రథమగా తెలుగు మహాకావ్యం.
- "సరస్వతి స్తోత్ర కదంబం" - సరస్వతీ స్తోత్రాల సంకలనం, సవరించి ప్రచురించబడింది.
- "పంచభూత పంచశతి" - భూమి, నీరు, గాలి, ఆకాశం మరియు అగ్ని అనే ఐదు అంశాలపై తెలుగులో 500 పద్యాల మహాకావ్యం.
- "ఓంకార గణపతి" - తెలుగులో నృత్యరూపకము.
- "భీష్మ ప్రతిజ్ఞ" - తెలుగులో నృత్యరూపకము.



ప్రవచనాలు - ఉపన్యాసాలు



దూరదర్శన్, ఆలిండియా రేడియో వంటి వివిధ మాధ్యమాల ద్వారా తమ అవధానాలే కాకుండా, డా. శర్మగారు వేదాలు, పురాణాలు, భాగవతం, మహాభారతం మరియు రామాయణం వంటి ప్రాచీన భారతీయ గ్రంథాల గురించి ప్రవచనాలు మరియు ఉపన్యాసాల ద్వారా లోతైన అవగాహన కల్పించడంతో పాటు ఈ గ్రంథాల సారాంశాన్ని ప్రాచీన భారతీయ విలువలు, సంస్కృతి మరియు జీవన విధానాన్ని విస్తృతంగా వ్యాప్తి చేయడంలో ఎంతో దోహదపడ్డారు. 10,000 గంటలకు పైగా తమ అద్భుత ఉపన్యాసాలు మరియు ప్రసంగాలతో సమాజానికి, భారతీయ సంస్కృతి మరియు భారతీయ జీవన విధానం వివరించడానికై ఎంతో కృషి చేసారు.

వారి ముఖ్యమైన ప్రవచనాలలో కొన్ని క్రింద పొందుపరిచబడినవి



- "దేవీ వైభవం" - టీవీ5 ఛానెల్‌లో ప్రసారమైన 135 ఎపిసోడ్‌ల ప్రవచనంతో కూడిన సంగీత ప్రసంగం.
- "శ్రీ వైకుంఠ వైభవం" - టీవీ5 ఛానెల్‌లో ప్రసారమైన 150 ఎపిసోడ్‌ల ప్రవచనంతో కూడిన సంగీత ప్రసంగం.
- "విరాట పర్వం" - మహాభారతంపై 40 ఎపిసోడ్‌లలో ప్రదర్శించబడిన సంగీత ప్రసంగాల సిరీస్.
- "శ్రీ పోతన భాగవతం" - హైదరాబాద్‌లోని శ్రీ రామకృష్ణ మఠంలో నిర్వహించబడిన సంగీత ప్రసంగాల సిరీస్.
- "శ్రీమద్ భాగవతం" - హైదరాబాద్‌లో నిర్వహించబడిన సంగీత ప్రసంగాల సిరీస్.
- "భారత భారతి" - మహాభారతంపై విస్సా టీవీ ఛానెల్‌లో 51 ఎపిసోడ్‌లలో ప్రసారమైన సంగీత ప్రసంగాల సిరీస్.
- "సుందరకాండ" - CVR OM ఛానెల్‌లో రామాయణంపై ప్రసంగాల సిరీస్.
- "వినాయక వైభవం" - భక్తి ఛానెల్‌లో ప్రసంగాల సిరీస్.
- "అవధాన విజయని" - టీటీడీకి చెందిన SVBC ఛానెల్‌లో ప్రసారమైన ద్విశతావధానం టెలికాస్ట్.
- "భాగవత సప్తాహం" - విశాఖపట్నంలో జరిగింది.
- "శతావధాన విపంచి" - టీటీడీకి చెందిన SVBC ఛానెల్‌లో ప్రసారమైన కార్యక్రమం.
- "భాగవత సప్తాహం" - 2007 హరిద్వార్, యు.పి.లో జరిగింది.
- "శతక పద్య మంజరి" - టీటీడీకి చెందిన SVBC ఛానెల్‌లో "కాళహస్తీశ్వర శతకం"పై 100 ఎపిసోడ్‌ల ప్రసంగాల సిరీస్.
- "భాగవత సప్తాహం" - శ్రీ శృంగేరి శంకరమఠం, హైదరాబాద్‌లో ప్రసంగాల సిరీస్.
- "దేవీ సప్తశతి" - గుంటూరులోని శ్రీ శృంగేరి శంకరమఠంలో వారం రోజుల ప్రసంగాల సిరీస్.
- యు.ఎస్.ఎ., యు.కె., ఆస్ట్రేలియా, జర్మనీ, ఫ్రాన్స్, సింగపూర్, శ్రీలంక, దుబాయ్, బహ్రెయిన్ మరియు అబుదాబి పర్యటనలలో చేసిన ప్రసంగాల సిరీస్.

ఆడియో కృతులు



గురువుగారు సాహిత్య ప్రతిభతో పాటు, మధురమైన గాత్రమును కూడా కలిగి ఉన్నారు. ఆయన 3000కు పైగా గీతాలు, స్తోత్రాలు మరియు శ్లోకాలు వ్రాసి, ఆలపించారు. తద్వారా తన అసాధారణమైన ప్రతిభను ఆయన చాటి చెప్పారు. ఆయన రచనలు అసంఖ్యాక శిష్యులకు మరియు భక్తులకు ఆధ్యాత్మిక ఆనందం కల్గిస్తున్నాయి.

కొన్ని ప్రముఖ ఆడియో రచనలు క్రింద పొందుపరచడం జరిగింది:

- "ఆది శంకర వైభవం" - జగద్గురువు ఆది శంకరాచార్యులను స్తుతిస్తూ రచించి, గానం చేయబడింది.
- "సరస్వతీ కవచం" - సరస్వతీదేవి పట్ల భక్తిప్రపత్తులతో గానం చేయబడింది.
- "దేవీ స్తుతిమాల" - వివిధ దేవీ దేవతలు పట్ల భక్తిప్రపత్తులతో 3 సంపుటాలలో 10 స్తోత్రాల సంకలనం.
- "గణేశ-శివ స్తోత్రం" - గణేశుడు మరియు పరమేశ్వరుడి పట్ల భక్తిప్రపత్తులతో రచించి, గానం చేయబడింది.
- "కార్తవీర్యార్జున స్తోత్రం" - కార్తవీర్యార్జునుడి పట్ల భక్తిప్రపత్తులతో గానం చేయబడింది.
- "మహాకవి కాళిదాసు" - మహాకవి కాళిదాసు పట్ల భక్తిప్రపత్తులతో రచించి, గానం చేయబడింది.
- "మణిద్వీప మహిమ" - 3 సంపుటాలలో సంకలనం. ఇది నిరుపమానమైన మణిద్వీప వైభవం మరియు మహిమను వివరిస్తుంది.
- "పంచనారసింహం" - ఇది శ్రీ నరసింహస్వామి పట్ల భక్తిప్రపత్తులతో రచించి, గానం చేయబడిన 6 పాటల సంపుటి.
- "పోతన భాగవత కథా గానసుధ" - 4 సంపుటాలలో 26 భాగాలుగా పోతన భాగవతం యొక్క మధురమైన కథనం.
- "ఆర్య శతకం" - జ్ఞాపకశక్తి పెంచుకోవడం కోసం గానం చేయబడింది.
- "సత్యనారాయణస్వామి పూజ" - సత్యనారాయణ వ్రతకథ మరియు పూజా విధానం గురించి పూర్తి కథనం.
- "శివానంద లహరి" - జగద్గురువు ఆది శంకరాచార్యులచే రచించబడి, డా. శర్మగారిచే శివునిపట్ల భక్తిప్రపత్తులతో గానం చేయబడింది.
- "సౌందర్య లహరి" - జగద్గురువు ఆది శంకరాచార్యులచే రచించబడి, డా. శర్మగారిచే పార్వతీదేవి పట్ల భక్తిప్రపత్తులతో గానం చేయబడింది.
- "శ్రీ రాగం" - వివిధ విషయాలపై 8 పాటల రచన మరియు గానం.
- "శ్రీమద్భగవద్గీత" - భగవద్గీతలోని అంశాలపై మధురమైన వివరణ.
- "శృంగేరి వాగ్వర్ధినీం" - దేవీ శారదామాత పట్ల భక్తిప్రపత్తులతో రచించి, గానం చేయబడిన స్తోత్రం.
- "సుందరకాండ" - 16 సంపుటాలలో సుందరకాండ మధుర మరియు సమగ్ర వర్ణన.



సమాజ సేవ

డా. శర్మగారి అవధానాలు, సాహిత్య రచనలు, ప్రవచనాలు మరియు ఆడియో కృతులు - వేదాలను, తెలుగు మరియు సంస్కృత భాషలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో గణనీయంగా దోహదపడ్డాయి. సమాజానికి మరింత సేవ చేయాలనే కోరిక, సమాజంలోని వివిధ వర్గాలను ఉద్ధరించడానికి మరియు సానుకూల మార్పులను సృష్టించడానికి ఇవి కొన్ని కార్యక్రమాలు చేపట్టేలా చేసాయి. వాటిలో కొన్నింటిని ఇక్కడ పొందుపరిచాము:



కోవిడ్-19 విపత్తు సమయంలో సహాయం

ఈ విపత్తు విసిరిన సవాళ్లకు ప్రతిస్పందనగా, గురూజీ డాక్టర్ శర్మ సమాజంలో అత్యంత బలహీన వర్గాలకు తమ మద్ధతును అందించారు. ఆయన 1000కి పైగా కుటుంబాలకు రేషన్ కిట్‌లను పంపిణీ చేశారు మరియు పేదలకు సహాయం చేయడానికి అంకితమైన వ్యక్తులకు, సంస్థలకు ఆర్థిక మరియు వస్తు సహాయాన్ని అందించారు.



ఆయుర్వేద వైద్య శిబిరాలు:

సమాజ సేవలో భాగంగా అవసరమైన వారికి పీఠం వద్ద క్రమం తప్పకుండా ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరాలు నిర్వహించబడుతున్నాయి. ఈ శిబిరాల్లో ఉచితంగా మందుల పంపిణీ కూడా జరుగుతున్నది.



విద్యార్థుల కోసం కార్యక్రమాలు

గురువుగారు డా. శర్మగారు అంకితభావంతో తమ అమూల్యమైన జ్ఞానాన్ని యువతరానికి అందించడానికి వివిధ కార్యక్రమాలను అనేక రంగాలలో నిర్వహిస్తున్నారు. వీటిలో పద్య - శ్లోక శిక్షణ ద్వారా తెలుగు మరియు సంస్కృత భాషలను బోధించడం, జ్ఞాపకశక్తి అభివృద్ధి తరగతులు, వ్యక్తిత్వ వికాస తరగతులు మరియు ప్రేరణాత్మక సదస్సులు ఉన్నాయి. వివిధ వర్గాలకు చెందిన విద్యార్థులు ఈ తరగతులలో చురుకుగా పాల్గొని, విలువైన శక్తి సామర్థ్యాలు పొందుతారు. వారి ప్రతిభను, కృషిని గుర్తించడానికై పోటీలను నిర్వహించి, వాటిలో విజేతలకు సర్టిఫికెట్లను అందజేయడం జరుగుతుంది.



ఆర్థిక సహకారం మరియు పుస్తకాల పంపిణీ



విద్యార్థులకు వ్యక్తిగతంగా బోధించడంతో పాటు, గురువుగారు డా. శర్మగారు ఆర్థిక సహాయం అందించడం ద్వారా వారి విద్యకు మద్దతు ఇస్తున్నారు. విద్యార్థులు ఉత్సాహంతో మరియు అంకితభావంతో తమ విద్యను కొనసాగించడానికి వారిని ప్రోత్సహించే లక్ష్యంతో, క్రమం తప్పకుండా ఆయన విద్యార్థులకు పుస్తకాలను అందజేస్తున్నారు.

అన్నదానం

గురువుగారు డా. శర్మగారు తరచుగా చేసే ప్రసాద వితరణ - అన్నదానం కార్యక్రమాలు అన్ని వర్గాల ప్రజలకు ప్రయోజనం చేకూరుస్తున్నాయి. దీని ద్వారా వారికి పవిత్రమైన ఆహారం అందజేయడం జరుగుతున్నది.



ధార్మిక మరియు ఆధ్యాత్మిక కార్యకలాపాలు



వేద సిద్ధాంతాన్ని దృఢంగా విశ్వసించే గురువుగారు, సమాజానికి సహాయపడటానికై మానవ ప్రయత్నాలతో పాటు, దైవ శక్తి అనుగ్రహాన్ని కోరడం కూడా ముఖ్యమని నమ్ముతారు. ఈ లక్ష్యంతో, ఆయన అనేక మహాయజ్ఞాలు మరియు అటువంటి ఇతర వైదిక కార్యక్రమాలను చేపట్టారు. దేశాన్ని రక్షించే సైనికుల విజయాలు, రైతులకు సమృద్ధిగా వర్షపాతం, కోవిడ్ సమయంలో ప్రజలందరి ఆరోగ్యం, భద్రత, మరియు శ్రేయస్సు కోసం ఆయన దైవ ఆశీస్సులను కోరుతూ వచ్చారు. ఈ ప్రయత్నాల ద్వారా, ఆయన దైవ బలంతో పాటు మానవ ప్రయత్నం కూడా జోడిస్తూ ప్రతి ఒక్కరి సౌఖ్యానికై గట్టి ప్రయత్నం చేస్తున్నారు.

గోసేవ

గురువుగారు డా. శర్మగారు అవధాన సరస్వతీ పీఠంలో గోశాలను నెలకొల్పారు. వారికి గోవులపై ఉన్న ప్రత్యేకమైన భక్తి వలన ఈ గోశాలలో దాదాపు 100 దేశీయ ఆవులకు ఆశ్రయం కల్పించి, వాటి పోషణ మరియు సంరక్షణలపై ప్రత్యేక శ్రద్ధవహిస్తున్నారు.



వేద పాఠశాల



గురువుగారు డా. శర్మగారి మార్గదర్శకత్వంలో, అనేక మంది విద్యార్థులు వేద పాఠశాలలో శిక్షణ పొందారు. వారు ప్రస్తుతం భారతదేశంలో మరియు విదేశాలలో ఉన్న దేవాలయాలలో తమ సేవలందిస్తున్నారు.

పురస్కారాలు మరియు గుర్తింపులు

రాష్ట్ర స్థాయి పురస్కారాలు

- వేద, సంస్కృత మరియు తెలుగు సాహిత్య రంగాలలో తాము చేసిన విశేష కృషికి గాను, డా. శర్మగారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం నుండి మూడుసార్లు ఉగాది పురస్కారం అందుకున్నారు.
- అవధాన కళకు చేసిన అత్యుత్తమ కృషికి గాను పి.ఎస్. తెలుగు విశ్వవిద్యాలయం నుండి డా. శర్మగారు ఉత్తమ అవధాని పురస్కారం అందుకున్నారు.
- తెలుగు సాహిత్యానికి చేసిన గణనీయమైన కృషికి గాను డా. శర్మగారు రామినేని ఫౌండేషన్ పురస్కారం అందుకున్నారు.
- వేదాలు మరియు కవిత్వ రంగాలలో చేసిన విశేష కృషికి గాను డా. శర్మగారు సద్గురు శివానంద మూర్తి ఎమినెన్స్ పురస్కారం అందుకున్నారు.
- నండూరి రామకృష్ణమాచార్య సాహిత్య పీఠం నుండి 2022 సంవత్సరంలో నండూరి రామకృష్ణ మెమోరియల్ జీవనసాఫల్య పురస్కారం అందుకున్నారు.



జాతీయ స్థాయి పురస్కారాలు

- సాహిత్యం రంగంలో అత్యుత్తమ కృషికి గాను ఢిల్లీలోని తెలుగు అకాడమీ నుండి జీవనసాఫల్య పురస్కారం అందుకున్నారు.
- అవధాన కళకు చేసిన అద్వితీయ కృషికి గాను కొప్పరపు కవుల జాతీయ పురస్కారం అందుకున్నారు.
- సంస్కృత సాహిత్యానికి అత్యుత్తమ కృషికి గాను న్యూ ఢిల్లీలోని సార్వభౌమ సంస్కృత సంవర్ధన సంస్థ నుండి స్వస్తి వాచన పురస్కారం అందుకున్నారు.









అంతర్జాతీయ పురస్కారాలు

- 1992లో ప్రపంచ తెలుగు ఫెడరేషన్ నుండి జీవితకాల సాఫల్య పురస్కారం అందుకున్నారు.
- అవధానం అనే ప్రత్యేకమైన తెలుగు సంప్రదాయాన్ని ప్రాచుర్యం చేయడంలో ఆయన చేసిన విశేష కృషికిగాను 1998లో ఒక "ప్రత్యేక పురస్కారం"తో సత్కరించబడ్డారు.
- తెలుగు భాషను పరిరక్షించడం, ప్రోత్సహించడం మరియు ప్రాచుర్యం చేయడంలో ఆయన చేసిన విశేష కృషికిగాను అమెరికన్ అసోసియేషన్ ఆఫ్ తెలుగు బ్రాహ్మిన్స్ నుండి 2002లో పురస్కారం పొందారు.
- తెలుగు సాహిత్య చరిత్రలో అవధానానికి ప్రత్యేక గుర్తింపు, గౌరవం తెచ్చినందుకు గాను వారి కృషిని గుర్తిస్తూ తెలుగు అసోసియేషన్ ఆఫ్ నార్త్ టెక్సాస్ నుండి 2006లో పురస్కారం పొందారు.
- అమెరికన్ తెలుగు అసోసియేషన్ నుండి 1995, 97, 99 మరియు 2001 సంవత్సరాలలో ఎమినెంట్ అవధాని పురస్కారం అందుకున్నారు.
- అవధాన సాహిత్య రంగంలో విశేష కృషికి గాను అమెరికన్ తెలుగు అసోసియేషన్ నుండి 2004లో జీవితకాల సాఫల్య పురస్కారం అందుకున్నారు.
- ఉత్తర అమెరికాలోని తెలుగు అసోసియేషన్ నుండి 1996, 1998, 2000, 2002, 2003 సంవత్సరాలలో ఉత్తమ అవధాని పురస్కారం అందుకున్నారు.
- అవధాన సాహిత్య రంగంలో విశేష కృషికి గాను ఉత్తర అమెరికాలోని తెలుగు అసోసియేషన్ నుండి 2005లో విశేషమైన కృషికి పురస్కారం అందుకున్నారు.
- 2004లో మెట్రో అట్లాంటా లోని తెలుగు అసోసియేషన్ నుండి ఎక్సలెన్స్ అవార్డు అందుకున్నారు.
- 2002లో ఉత్తర అమెరికా, SAPNA - శ్రీ అన్నమాచార్య ప్రాజెక్ట్ నుండి శ్రీ కళా పూర్ణ పురస్కారం అందుకున్నారు.
- ఆస్ట్రేలియాలోని "తెలుగు పలుకు" నుండి జీవితకాల సాఫల్య పురస్కారం అందుకున్నారు.
- యు.కె., న్యూ సౌత్ వేల్స్ లోని తెలుగు అసోసియేషన్ నుండి ఉత్తమ అవధాని ఆఫ్ ది డికేడ్ అవార్డు అందుకున్నారు.
- 1997లో బహ్రెయిన్ లో నుండి ఉత్తమ అవధాని పురస్కారం అందుకున్నారు.
- 2014లో అబుదాబిలోని శ్రీ ఫౌండేషన్ వారి నుండి జీవితకాల సాఫల్య పురస్కారం అందుకున్నారు.
- 2016లో దుబాయ్‌లోని సంస్కృత ఫౌండేషన్ వారి నుండి జీవితకాల సాఫల్య పురస్కారం అందుకున్నారు.

బిరుదులు

- "తరుణ్ తపస్వి" - అప్పటి భారత ప్రధానమంత్రి శ్రీ అటల్ బిహారీ వాజ్‌పేయిగారిచే ఇవ్వబడింది.
- "హ్యూమన్ కంప్యూటర్" - అప్పటి భారత ప్రధానమంత్రి శ్రీ పి.వి.నరసింహారావుగారిచే ఇవ్వబడింది.
- "అవధాన సహస్రఫణి" - అప్పటి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నందమూరి తారక రామారావుగారిచే ఇవ్వబడింది.
- "ఇంటెలెక్చువల్ సూపర్ కంప్యూటర్" - అప్పటి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడుగారిచే ఇవ్వబడింది.
- "మేధా రత్న" - అప్పటి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి డా. వై.ఎస్.రాజశేఖరరెడ్డిగారిచే ఇవ్వబడింది.
- "శ్రీ కళా ప్రపూర్ణ" - యు.ఎస్.ఎ.లోని శ్రీ ఫౌండేషన్ ద్వారా ఇవ్వబడింది.
- సరస్వతీ పుత్ర, అవధాన సరస్వతి, అవధాన చక్రవర్తి, అవధాన సార్వభౌమ, అవధాన భారతి, అవధాన శకపురుష, అవధాన ప్రతిష్ఠాపనాచార్య, అవధాన సమ్రాట్, మహాకవి, కవి సమ్రాట్, కవిరాజవిరాజ, కవి తిలక, కవి చక్రవర్తి మరియు కవి సార్వభౌమ వంటి ఇతర బిరుదులు భారతదేశంలో మరియు విదేశాలలో ఉన్న వివిధ ప్రసిద్ధ సంస్థలచే ఆయనకు ప్రదానం చేయబడ్డాయి.

అవధాన సరస్వతీ పీఠం

డా. మాడుగుల నాగఫణి శర్మగారు అవధానం అనే అరుదైన కళను సంరక్షించడానికి మరియు భావితరాలకు అందించడానికి 1995లో "అవధాన సరస్వతీ పీఠం" స్థాపించారు. ఈ మహోన్నత ప్రయత్నం అవధానాన్ని రక్షించడానికి, జ్ఞాపక శక్తి పెంపుదలకే కాకుండా భారతీయ సంస్కృతి, వేద సంప్రదాయాలను ప్రపంచవ్యాప్తంగా ఉన్న భక్తులకు అందజేయడానికి కూడా ఉద్దేశించబడింది.

తెలంగాణలో హైటెక్ సిటీ, హైదరాబాద్‌లో ఉన్న ఈ పీఠం సరస్వతీ దేవి యొక్క అరుదైన ఆలయాలలో ఒకటిగా, ఆ అమ్మవారిని ఆరాధించడానికి అంకితం చేయబడిన ఒక ఆలయంగా ఉంది. ప్రతి సంవత్సరం భక్తులు శరన్నవరాత్రులలో వచ్చే మూలా నక్షత్రం మరియు శ్రీ పంచమి వంటి శుభ సందర్భాలలో తమ శ్రేయస్సు మరియు ఆధ్యాత్మిక ప్రగతి కోసం పీఠాన్ని సందర్శిస్తారు.

గురువుగారు ద్వారా నిర్వహించబడే వివిధ కార్యక్రమాల కోసం పీఠం ఒక వేదికగా పనిచేస్తుంది. వీటిలో అక్షరాభ్యాసం మరియు బీజాక్షర లేఖనం (బీజాక్షరాలను భక్తుల నాలుకపై రాయడం) వంటివి ఉన్నాయి. ఇవి ఆధ్యాత్మిక మరియు విద్యాపరమైన శ్రేకారానికి సంకేతం. ఈ పీఠంలో "గోశాల" కూడా కొలువైవున్నది. సుమారు 100 పైగా దేశీయ గోవులకు ఆశ్రయం మరియు రక్షణ కల్పిస్తూ, తద్వారా గోవులకు మరియు పర్యావరణ సంరక్షణకు తోడ్పడుతుంది. సాంస్కృతిక కేంద్రంగా పనిచేస్తూ ఈ పీఠం సనాతన ధర్మం యొక్క విలువలు మరియు సంప్రదాయాలను పరిరక్షిస్తున్నది. ఇది అవధానం, కవిత్వం, సాహిత్యం, భారతీయ భాషలు మరియు వారసత్వం యొక్క పరిరక్షణ మరియు వ్యాప్తికి, అలాగే పురాతన భారతీయ జ్ఞానానికి ఒక దీపంగా వెలుగొందుతున్నది.

విజన్

అవధానం, కవిత్వం వంటి అరుదైన కళలను మరియు భారతీయ భాషలను పరిరక్షిస్తూ ప్రపంచవ్యాప్తం చేయటం. సనాతన ధర్మం, వేద తత్వశాస్త్రం మరియు ప్రాచీన భారతీయ సంస్కృతి యొక్క అత్యంత విలువైన అంశాలతో ప్రపంచాన్ని సుసంపన్నం చేయడం.

లక్ష్యం

- సమాజంలోని వివిధ వర్గాల, రంగాల వారిని అవధానాలలో పాల్గొనజేసి, అవధానం అనే ఈ అరుదైన కళకు ప్రాచుర్యం కల్పించడానికి విస్తృత ప్రాతిపదికన అవధానాలను నిర్వహించడం.
- శిక్షణా తరగతులను నిర్వహించటం ద్వారా విద్యార్థులకు జ్ఞాపకశక్తి యొక్క సంపూర్ణ సామర్థ్యాన్ని ఆవిష్కరించడం.
- పద్య సాధన, వ్యక్తిత్వ వికాసం, ప్రేరణా ఉపన్యాసాలు, శాస్త్రీయ సంగీతం వంటి వివిధ అంశాలపై శిక్షణా తరగతులను నిర్వహించడం ద్వారా విద్యార్థులలో నైపుణ్యం పెంచడం.
- వేద పాఠశాల ద్వారా వేద విద్య నేర్పించడం.
- ఆరోగ్య సంరక్షణ కొరకు వైద్య శిబిరాలు, మొదలైన వాటి ద్వారా సమాజ సంక్షేమ కార్యకలాపాలు చేపట్టడం.
- విశ్వ సౌఖ్యం కోసం వివిధ ఆధ్యాత్మిక మరియు ధార్మిక కార్యక్రమాలను నిర్వహించడం.
- సమాజంలోని వివిధ వర్గాలలో భారతీయ సాంస్కృతిక విలువలను వ్యాప్తి చేయడానికి, మన వారసత్వం మరియు సంస్కృతిపై గర్వపడేట్టుగా కార్యక్రమాలను నిర్వహించడం. తద్వారా, దేశభక్తి మరియు ఆత్మవిశ్వాసం పెంపొందించడం.



సరస్వతీదేవి ఆలయం



పీఠంలో సరస్వతీదేవికి అంకితం చేయబడిన ఆలయం ఉంది. ఇది తెలంగాణాలోని అరుదైన మరియు విశిష్టమైన దేవాలయాలలో ఒకటి. ప్రతి సంవత్సరం, మూలా నక్షత్రం మరియు శ్రీపంచమి వంటి శుభసందర్భాలలో అనేక మంది భక్తులు పీఠమునకు విచ్చేసి, ఆ దేవి దివ్య ఆశీస్సులను పొందుతారు. అచంచలమైన విశ్వాసంతో కొలిచిన వారికి ఆమె అనుగ్రహం కలిగి తమ జీవితాలలో ఉన్నతి మరియు శ్రేయస్సు కలుగుతాయని భక్తుల గట్టి నమ్మకం.

గోశాల



పీఠంలో కొలువైన గోశాలలో సుమారు 100కు పైగా దేశీ ఆవులు పోషింపబడుతున్నాయి. ఈ గోశాల ఆవులను సంరక్షించడమే కాకుండా, గోమూత్రం మరియు గోక్షీరం వంటి గో ఉత్పత్తులపై శాస్త్రీయ పరిశోధనలకు ఒక కేంద్రంగా కూడా పనిచేస్తుంది. ఈ ఉత్పత్తులు ఆరోగ్య సంరక్షణ మరియు సేంద్రీయ వ్యవసాయం కోసం ఉపయోగించబడతాయి. భక్తులు, ముఖ్యంగా చిన్న పిల్లలు, గోశాలను సందర్శించి, తమ భక్తిని వ్యక్తం చేస్తూ, ఆవులతో తమ సమయాన్ని గడిపి ఆనందిస్తారు.

సభా ప్రాంగణం



పీఠంలో 2,000 మందికి పైగా అతిథులకు వసతి కల్పించగల బహిరంగ వేదిక ఉంది. ఈ బృహత్ వేదిక అవధానాలు, ప్రవచనాలు, ఆధ్యాత్మిక సమావేశాలు, విద్యార్థుల కార్యక్రమాలు మరియు పండుగ వేడుకలు వంటి పీఠంలో నిర్వహించబడే అనేక కార్యకలాపాలకు నిలయంగా భాసిల్లుతున్నది.

విద్యా భవనాలు



పీఠంలో విశాలమైన తరగతి గదులు, 20,000కు పైగా పుస్తకాలతో కూడిన గ్రంథాలయం, విద్యార్థుల మరియు అధ్యాపకుల వసతి కోసం భవనాలు ఉన్నాయి. ఇది వేద విద్య కోసం అంకితమైన వేద పాఠశాలకు మరియు సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌కు నిలయంగా ఉన్నది. అనేక మంది విద్యార్థులకు వేదాలలో శిక్షణ ఇవ్వబడుతున్నది. ఇప్పటి వరకు శిక్షణ పొందిన వారు భారతదేశంలో మరియు విదేశాలలో ఉన్న అనేక దేవాలయాలలో ఉపాధి పొందారు.

పీఠంలో ప్రధాన ఆకర్షణలు



జ్ఞాపకశక్తి నైపుణ్యాలు మరియు వ్యక్తిత్వ వికాసంపై గురువుగారు ఉపన్యాసం ఇస్తున్న దృశ్యం

హైదరాబాద్ నగరంలోని హైటెక్ సిటీలో ఉన్న ఈ పీఠం భక్తులకు ప్రశాంతమైన మరియు నిశ్శబ్ద వాతావరణాన్ని అందిస్తుంది. నిరంతరం సందడిగా ఉండే IT కారిడార్ మధ్య, ఇది ఆధ్యాత్మిక పోషణకు నిలయంగా ఉండి సంతృప్తిని కలిగిస్తుంది. చుట్టూ పచ్చదనంతో, వివిధ రకాల చెట్లు మరియు మొక్కలతో అలరారుతూ, IT హబ్ కి చెందిన ఆకాశాన్నితాకే భవనాల మధ్య ప్రశాంతతను అందించే క్షేత్రముగాఈ పీఠం వెలుగొందుతున్నది.



గురువుగారు అక్షరాభ్యాసం నిర్వహిస్తున్న దృశ్యం



గురువుగారు విద్యార్థులకు బీజాక్షర లేఖనం చేస్తున్న దృశ్యం

విద్యార్థుల కొరకు కార్యక్రమాలు





సాంస్కృతిక కార్యక్రమాలు

ప్రసాద వితరణ



ఇన్స్టిట్యూట్ అఫ్ సైంటిఫిక్ రీసెర్చ్ ఆన్ వేదాస్ (I-SERVE)

(INSTITUTE OF SCIENTIFIC RESEARCH ON VEDAS)

2004 సంవత్సరంలో స్థాపించబడిన I-SERVE అనే సంస్థ, మన ఆధునిక ప్రపంచంలోని సవాళ్లకు, వేదాల యొక్క కాలాతీత జ్ఞానానికి మధ్య వంతెనలా పనిచేస్తున్నది. భారతదేశ మాజీ రాష్ట్రపతి గౌరవనీయులైన దివంగత శ్రీ ఆర్. వెంకట్రామన్, దీనికి ప్రధాన పోషకులుగా ఉన్నారు. I-SERVE భారతదేశ ప్రభుత్వంలోని సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రీసెర్చ్ ఆర్గనైజేషన్ (SIRO)గా, సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖచే గుర్తించబడిన ఒక స్వచ్ఛంద సంస్థగా ఎదిగింది. మా ప్రయత్నాలలో, శాస్త్రీయ పరిశోధన ప్రధానంగా ఉంటుంది. ఇక్కడ మేము మన పాత వైద్య పద్ధతులు, స్థిరమైన వ్యవసాయ పద్ధతులు, పురాతన సంఘటనల తేదీల నిర్ధారణ మరియు వేదాలలో నిగూఢంగా ఉన్న జ్ఞానాన్ని వెలికితీయడానికి, దానిని ఆధునిక శాస్త్రీయ ఆవిష్కరణలతో అనుసంధానం చేయడానికి కృషి చేస్తున్నాము. మేము సముపార్జించిన జ్ఞానాన్ని పంచుకోవడానికి, జాతీయ సెమినార్‌లు, వర్క్‌షాప్‌లు నిర్వహించడానికి మరియు వివిధ సవాళ్లకు ఆచరణాత్మక పరిష్కారాలను అందించే పుస్తకాలను ప్రచురిస్తున్నాము. మెరుగైన ప్రపంచం కోసం కృషి చేయడంలో, వేదాల యొక్క సనాతన జ్ఞానాన్ని వ్యాప్తి చేయడంలో మరియు నేడు మనం ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారాలను అందించడంలో మా నిబద్ధత చెక్కుచెదరదు. మా పరిశోధన మరియు వ్యాప్తి ప్రయత్నాల ద్వారా, మేము మానవాళికి సేవ చేస్తామని మరియు మొత్తంగా సమాజ శ్రేయస్సుకు తోడ్పడగలమని మేము గట్టిగా నమ్ముతున్నాము.

విజన్

పురాతన భారతీయ జీవన విధానం మరియు ఆధునిక శాస్త్రీయ ఆవిష్కరణల మేళవింపుతో శాస్త్రీయ ఆవిష్కరణలలో మేటిగా భారతదేశాన్ని స్థాపించడం. సంస్కృత పండితులు, విద్యావేత్తలు మరియు ఆధునిక శాస్త్రవేత్తలు ఉమ్మడి వేదికపై పరిశోధన చేయడానికి, ఆలోచనలు పంచుకోవడం సమస్త మానవాళి ప్రయోజనం కోసం కృషి చేయడానికి ఒక వేదికగా పని చేయడం.



లక్ష్యం

- వైదిక శాస్త్రీయ సిద్ధాంతాల మరియు వాటి వర్తింపుల ఆధారంగా మానవ అభివృద్ధి మరియు సంక్షేమానికి ప్రభావవంతంగా దోహదపడడం.
- వేద అధ్యయనాలు మరియు పరిశోధనలను చేపట్టడానికి, అంకితభావం మరియు నిబద్ధత కలిగిన శాస్త్రవేత్తల, సాంకేతిక నిపుణుల మరియు సామాజిక శాస్త్రవేత్తల కోసం ఒక వ్యవస్థగా పనిచేయడం.
- పర్యావరణ క్షీణత, కాలుష్యం, పేదరికం, వ్యాధి మరియు పోషకాహారలోపం వంటి అత్యంత ముఖ్యమైన ప్రస్తుత సమస్యలకు పరిష్కారం కనుగొనడం ద్వారా సాధారణ మానవుని జీవన ప్రమాణాన్ని మెరుగుపరిచే లక్ష్యంతో పురాతన శాస్త్రీయ జ్ఞానాన్ని అన్వేషించి సమాజానికి అందించడం.
- పురాతన భారతదేశానికి సంబంధించిన శాస్త్రీయ ప్రక్రియలు, ఉత్పత్తులు మరియు సాంకేతికతలపై సమాచారాన్ని సంగ్రహించి వ్యాప్తి చేయడం. వివిధ రంగాల, సమాజాల, సంస్కృతుల, దేశ విదేశీ సంస్థలు ఆ పరిశోధనలను స్వీకరించడానికి వీలు కల్పించడం.

ఆరోగ్యకరమైన భవిష్యత్తు కోసం ఆయుర్వేదం



ఆయుర్వేదం ఒక అత్యంత ప్రాచీన మరియు సమర్థవంతమైన చికిత్స విధానం. ఈ విధానం దుష్ప్రభావాలు లేకుండా కావలసిన ఫలితాలను అందిస్తుంది. మన గ్రామాలలో సమృద్ధిగా లభించే మూలికలను ఉపయోగిస్తూ, తక్కువ ఖర్చుతో కూడిన వైద్య వ్యవస్థగా ఇది ప్రపంచవ్యాప్త ఆదరణ పొందుతున్నది. ఆయుర్వేదంలో అంతర్భాగమైన పంచకర్మ ఆధునిక జీవనశైలి రుగ్మతలకు శీఘ్ర మరియు శాశ్వత పరిష్కారాలను అందిస్తున్నది.

I-SERVE నాలుగు విధాలుగా ఆయుర్వేద ప్రాజెక్టులపై పనిచేస్తూ ఉన్నది



- మొదటిది, ఆయుర్వేద చికిత్స మరియు ఔషధాలను ప్రజలకు ఉచితంగా అందజేయడానికి, I-SERVE ఉచిత ఆయుర్వేద వైద్య చికిత్సా కేంద్రమును నడుపుతున్నది.
- I-SERVE వివిధ ప్రదేశాలలో ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరాలను నిర్వహిస్తూ, తద్వారా ఆయుర్వేద చికిత్సను గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల ప్రజలకు అందుబాటులో ఉండేలా చేస్తున్నది.
- I-SERVE, హైదరాబాద్‌లోని డా. బి.ఆర్.అంబేద్కర్ ఓపెన్ యూనివర్శిటీ (BRAOU) సహకారంతో ఇండియన్ హెల్త్ సైన్సెస్‌లో విద్యా కార్యక్రమాలను కూడా నిర్వహిస్తున్నది.
- ఆయుర్వేదంపై లోతైన పరిశోధన మరియు అభివృద్ధి జరుగుతోంది. వీటికి సంబంధించి అనేక పుస్తకాలు ప్రచురించబడ్డాయి. 2004 లో స్థాపించిన నాటి నుండి I-SERVE 11 జాతీయ సమావేశాలను నిర్వహించడంతో పాటుగా మరియు వేద విద్యపై సమాన సంఖ్యలో ప్రచురణలను వెలువరించింది. I-SERVE R&D ప్రాజెక్టులలో ఒకటి SIBRI (సైన్స్ అండ్ టెక్నాలజీ విభాగంలోని భాగం) నుండి గ్రాంట్ కోసం ఆమోదం పొందింది. ఇతర ఆయుర్వేద R&D ప్రాజెక్టులు కూడా I-SERVEచే నిర్వహించబడుతున్నాయి.

భవిష్యత్ ప్రణాళికలు

- I-SERVE ఈ సాంప్రదాయ వైద్య వ్యవస్థ యొక్క ప్రయోజనాలను ప్రజలకు శిక్షణా కార్యక్రమాల ద్వారా తెలియజేయాలని లక్ష్యంగా పెట్టుకుంది.
- I-SERVE ప్రజలు ఆరోగ్యకరమైన జీవనశైలిని అభివృద్ధి చేసుకోవడానికై తగిన విధంగా ప్రోత్సహించడానికి యోగా శిబిరాలను నిర్వహించడం మరియు పర్యావరణాన్ని రక్షించడానికి అవగాహన శిబిరాలను నిర్వహించడం కూడా లక్ష్యంగా పెట్టుకుంది.
- పురాతన భారతీయ వైద్యంపై విద్యా కార్యక్రమాల నిర్వహణ ద్వారా, ప్రాక్టీస్ చేసే వైద్యులు, పరిశోధకులు మరియు ఆయుర్వేద ఫార్మకోలాజిస్ట్‌లకు అర్హత కలిగిన సహాయకులను అందించడం, ఈ విద్యా కార్యక్రమాలు గ్రామీణ మరియు పట్టణ ఉపాధిని సృష్టించడానికి గొప్ప సాధనాలుగా మారనున్నాయి.
- ఈ శాస్త్రీయ పరిశోధన, భారతీయ సంప్రదాయ ఆహారాలు, ఆచారాలు మరియు పండుగలపై పర్యావరణ సామరస్యంతో జీవించే సమతుల్య జీవితంలో వాటి ప్రాముఖ్యతను తెలియజేస్తుంది.
- సమాజానికి సేవ చేయడానికై, అత్యాధునిక పరిశోధన మరియు చికిత్స సౌకర్యాలతో కూడిన ఆయుర్వేద ఆసుపత్రిని స్థాపించడం.

మెరుగైన ప్రపంచం కోసం పచ్చని వ్యవసాయం



భారతదేశ వ్యవసాయ వారసత్వం ఋగ్వేద యుగం నాటిది. (సుమారు 8000 B.C.), ఇక్కడ ప్రకృతి-స్నేహపూర్వక పద్ధతులు ఆచరించేవారు. ఆధునిక వ్యవసాయ రంగంలో పాటించిన పద్ధతులైన రసాయన ఎరువులు, పురుగుమందుల అధిక వినియోగం మట్టిలోని సారం తగ్గించి, పంటలు మరియు వినియోగదారులపై ప్రతికూల ప్రభావాన్ని చూపాయి. ఈ విషయాన్ని గుర్తించిన ఆధునిక వ్యవసాయ శాస్త్రవేత్తలు ప్రాచీన గ్రంథాలలో పేర్కొన్న సేంద్రియ ఎరువులు, పంట మార్పిడి వంటి పచ్చని సేంద్రియ పద్ధతులను ప్రోత్సహిస్తున్నారు.

I-SERVE సంస్థ, గ్రీన్ అగ్రికల్చర్ (పచ్చని వ్యవసాయం) లేదా సేంద్రియ వ్యవసాయ (Organic Farming) విధానాన్ని వివిధ కార్యక్రమాల ద్వారా ప్రోత్సహిస్తోంది. ఈ కార్యక్రమాలలో గ్రామాల సందర్శన, వ్యవసాయ పద్ధతుల సర్వే, రైతుల సమస్యలను పరిష్కరించడం, శిక్షణాతరగతులు, ఉపన్యాసాలు, ప్రచురణల ద్వారా శిక్షణ ఇవ్వడం వంటివి ఉన్నాయి. పచ్చని వ్యవసాయాన్ని అవలంబించడానికి రైతులను ప్రోత్సహించడం, ఈ విప్లవాత్మక ఉద్యమంలో ఇతరులు చేరేలా ప్రోత్సహించడమే ఈ సంస్థ లక్ష్యం. జ్ఞానం, నైపుణ్యాలను అందించడం ద్వారా, రైతులు, వినియోగదారులు ఇద్దరికీ ప్రయోజనం చేకూర్చే సుస్థిరమైన, పర్యావరణ-స్నేహపూర్వక వ్యవసాయ పద్ధతుల దిశగా మార్పును I-SERVE కాంక్షిస్తోంది.

- పంటల పర్యవేక్షణ, వ్యవసాయ నిపుణుల నుండి ఆచరణాత్మక సలహాలతో గ్రామీణ సర్వేలు ప్రతిపాదించబడ్డాయి. ఇది అవగాహనను మెరుగుపరచడానికి ఉద్దేశించబడింది.
- తమ సొంత కంపోస్ట్‌లు, ఎరువులు, పురుగుమందులను తయారుచేసేలా రైతులకు శిక్షణ ఇవ్వడం, తద్వారా సేంద్రియ వ్యవసాయం ఖర్చు తక్కువగా ఉండేలా చేయడం.
- సేంద్రియ ఎరువులు, కంపోస్ట్‌లు, పురుగుమందులు మొదలైన సేంద్రీయ ఉత్పత్తులను ఉత్పత్తి చేయడానికి పరిశ్రమలు స్థాపించడానికి పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించడం.
- ఆవు పాలు, మూత్రం, మరియు పేడ వలన కలిగే వివిధ ఉపయోగాలు గురించి రైతులలో అవగాహన పెంచడంజీ ఇవి ఔషధ విలువలు, పోషక విలువలు రెండింటినీ కలిగి ఉంటాయి.
- ఆరోగ్య సంరక్షణ, సేంద్రియ వ్యవసాయ పద్ధతుల కోసం ఆవు ఉత్పత్తులపై (గోమూత్ర, గోమయ, గోక్షీరం) శాస్త్రీయ పరిశోధన శిక్షణ, వర్క్‌షాప్‌లు ఏర్పాటు చేయడం.

ప్రాచీన భారతీయ గ్రంథాలలోని వివిధ అంశాల ప్రచారం కోసం శాస్త్రీయ పరిశోధన



I-SERVE శాస్త్రీయ పరిశోధనలో రాణిస్తోంది. 20,000 కంటే ఎక్కువ గ్రంథాలను, పురాతన చేతివ్రాత సంపుటాలను అధ్యయనం చేయడానికై విస్తారమైన లైబ్రరీని వినియోగించుకుంటోంది. ఈ సంస్థ సంస్కృత అధ్యయనాలు, గ్రంథాలు, వివిధ శాస్త్రీయ లక్ష్యాల అనువాదాలు మరియు ఆయుర్వేదం, వేద గణితం, ఖగోళశాస్త్రం, కాస్మోలజీ వంటి అంశాలపై ప్రాజెక్టులను చేపడుతోంది. తన అంకితమైన పని ద్వారా, I-SERVE అనేక పుస్తకాలు మరియు పరిశోధనా పత్రాలను ప్రచురించడం ద్వారా, సమాజానికి జ్ఞానాన్ని పంచుతోంది. ఈ పరిశోధనా పత్రాలలో కొన్ని ఇండియన్ సైన్స్ కాంగ్రెస్ వంటి ప్రతిష్టాత్మక శాస్త్రీయ సదస్సులలో సమర్పణకు ఎంపిక చేయబడ్డాయి, I-SERVE అందజేస్తున్న విలువైన శాస్త్రీయ సేవలకు గుర్తింపుగా నిలుస్తున్నది.

ఆయుర్వేద పరిశోధనకు సంబంధించిన ప్రాజెక్టులు



I-SERVE దేవనాగరి లిపి కోసం కంప్యూటర్ సెర్చ్ ఇంజిన్‌ను రూపొందించింది మరియు ఈ ఇంజిన్‌లు చరకసంహిత, ఆయుర్వేదంలో ఒక సాంప్రదాయిక పాఠ్య గ్రంథం కోసం కూడా విజయవంతంగా ఉపయోగించబడ్డాయి. I-SERVE పరిశోధక శాస్త్రజ్ఞులు ఇప్పుడు సుశ్రుత సంహిత కోసం ఈ సెర్చ్ డ్రైవ్‌లను విస్తరించే పనిలో ఉన్నారు.

ప్రాచీన భారతీయ రసాయనశాస్త్ర రంగంలో నాగార్జున యొక్క రచనలపై పరిశోధనలు

ఈ కాలంలో ఎక్కువగా విస్తరిస్తున్న మధుమేహం వ్యాధి చికిత్స కోసం స్టిగ్మోస్ నక్స్ ఓమికా లక్షణాల పరిశోధనలో భాగంగా సూక్ష్మజీవులను వేరుచేసి పరిశోధన చేయడం.


సంధివాత (కీళ్లనొప్పులు) కోసం వాతారి రసం ప్రభావంపై ఆధారాల కొరకు పరిశోధన చేయడం.

అథర్వవేదంలో వైద్యపరమైన సూచనలపై పరిశోధన.

ఎంపిక చేసిన కషాయాల యాంటీ-మైక్రోబయల్ లక్షణాలపై పరిశోధన.

మెదో వృద్ధి చికిత్స (ప్రోపల్లిపిడెమియా చికిత్స)లోని త్రుషనాడి ఔషధంకై ఆధారాల కొరకు పరిశోధన.

ప్రాచీన గణితానికి సంబంధించిన ప్రాజెక్టులు



త్వరితగతిన లెక్కించడం కోసం వేద గణితం యొక్క సంగ్రహాలు, "The glimpses of vedic mathematic for quicker calculations", "Vedic mathematics (easy method math)", "Ganitavadhana" అనే శీర్షికలతో పుస్తకాలు ప్రచురించబడ్డాయి. క్రీ.పూ 1500 నుండి క్రీ.శ. 1800 వరకు ఉన్న 20 ప్రముఖ భారతీయ గణిత శాస్త్రవేత్తల విజయాల సమాహారం అయిన "Ancient Indian Mathematicians" అనే సంపుటిని 2010లో హైదరాబాద్‌లో జరిగిన అంతర్జాతీయ గణిత శాస్త్రజ్ఞుల కాంగ్రెస్ సందర్భంగా ప్రచురించడం జరిగింది. వేద గణితంలో R&D అప్లికేషన్లు మరియు కోర్సులు (శిక్షణ మరియు వర్క్‌షాప్‌లు).

ఖగోళశాస్త్రం మరియు విశ్వోద్భవ శాస్త్రాలకు సంబంధించిన ప్రాజెక్టులు



ఖగోళశాస్త్రంపై "The Origin of Astronomy - the calendar date and time" మరియు "Pre-Siddhantic Indian Astronomy", "Ancient Indian Astronomy" అనే పుస్తకాలు ప్రచురించబడ్డాయి.

విశ్వం, గురుత్వాకర్షణ మరియు ఋగ్వేద కాస్మోలజీకి సంబంధించిన సుమారు యాభై పరిశోధనా పత్రాలు I-SERVE అధ్యాపకులచే ప్రతిష్టాత్మక అంతర్జాతీయ పత్రికలలో ప్రచురించబడ్డాయి.

పాణిని సంస్కృత వ్యాకరణం ఫ్రేమ్‌వర్క్‌ను ఉపయోగించి కొత్త కంప్యూటర్ లాజిక్‌ను అభివృద్ధి చేయడానికై ఒక పరిశోధనా ప్రాజెక్ట్ పురోగతిలో ఉంది.

పంచాంగ సంబంధిత ఖగోళశాస్త్రంపై ప్రాజెక్ట్ ప్రాచీన భారతీయ ఖగోళ పరిశీలనలకు మరియు ఆధునిక కంప్యూటరీకరించబడిన ఖగోళ గణనలకు మధ్య అద్భుతమైన పోలికలను వెల్లడించింది.

పంచభూతాలైన భూమి, నీరు, అగ్ని, గాలి మరియు ఆకాశంపై R&D పరిశోధనలు మరియు అధ్యయనాలు.

శాస్త్రీయ సాధనాలను ఉపయోగించి అలనాటి సంఘటనలకు తేదీలు నిర్ధారించడం.

సంస్కృత తాళపత్రాలలో / ఋగ్వేదం నుండి ఆర్యభట్ట వరకు ఉన్న పుస్తకాలలో పొందుపరచబడిన ఖగోళశాస్త్ర సూచనలను ప్లానిటేరియం సాఫ్ట్‌వేర్ సహాయంతో వెలికితీసి, వీటిని పర్యావరణ, పురావస్తు, భౌగోళిక మరియు మానవ శాస్త్ర పరిశోధనలతో పరస్పర అనుసంధానం చేయడం ద్వారా ప్రపంచం యొక్క శాస్త్రీయ చరిత్ర నిర్ధారించడం.

సదస్సులు మరియు వర్క్‌షాప్‌లు



I-SERVE ప్రతి సంవత్సరం వేద అధ్యయనాలకు ప్రస్తుత కాలానుగుణమైన అంశాలపై వివిధ సదస్సులు మరియు వర్క్‌షాప్‌లను నిర్వహిస్తోంది.

- "Ayurvedic Medicare as Evidence based Medicine"పై జాతీయ సదస్సు.
- "Vedic Astronomy and Cosmology"పై జాతీయ సెమినార్.
- "Vedic Geo-Sciences" పై వర్క్‌షాప్.
- "Indian Sciences in the Pre-Adi Shankara Period"పై అంతర్జాతీయ సదస్సు.
- "Ayurvedic General Practice (CME Programme"పై జాతీయ సదస్సు మరియు అడ్వాన్స్ ట్రైనింగ్ కార్యక్రమం.
- "Acharya Jagadish Chandra Bose and Ancient Indian Scientific Thought"పై జాతీయ సదస్సు.
- "Indian Astronomy-Planetary Positions and Almanac"పై జాతీయ సదస్సు.
- ఆధునిక కాలంలో ప్రాచీన శాస్త్రాలు - వాటి ఉపయోగం మరియు ఉపయుక్తత" పై జాతీయ వర్క్‌షాప్.
- "Traditional Indian Diets and Health Care"పై జాతీయ సదస్సు, ఫిబ్రవరి 2010లో NINతో (ICMR వింగ్) సంయుక్తంగా నిర్వహించబడింది.
- క్రీ.పూ. 2000 నుండి ఉన్న ప్రాచీన సంస్కృతుల తేదీ నిర్ధారణపై శాస్త్రీయ పరిశోధన.
- న్యూ ఢిల్లీలో "Continuity of Culture from Rig Veda to Robotics"పై ప్రదర్శన.
- హైదరాబాద్‌లో "Potential Concepts and Practices in Ayurveda"పై జాతీయ సెమినార్.


53
YEARS
AVADHANA SARASWATHI PEETHAM
HYDERABAD
అవధాన సరస్వతీ పీఠం
ఇన్స్టిట్యూట్ అఫ్ సైంటిఫి
క్రీసెర్చ్ ఆన్ వేదాస్
సర్వే నం.42, హైటెక్స్ రోడ్డు, హైటెక్ సిటీ, మాదాపూర్,
హైదరాబాద్ - 500 084, తెలంగాణ, ఇండియా
WWW.AVADHANASARASWATHIPEETHAM.COM
/AVADHANASARASWATHIPEETHAM
WWW.MADUGULANAGAPHANISARMA.COM
/DRMADUGULANAGAPHANISARMA
9849744556 I 9989773849 I 7359669999

వివిధ సందర్భాలలో బృహత్ ద్విసహస్రావధాని బ్రహ్మశ్రీ మాడుగుల నాగఫణిశర్మగారిని ప్రస్తుతిస్తూ వివిధ రంగాల ప్రముఖులు పంపిన అభినందన సందేశాలు

President of India ✓
@rashtrapatibhvn

President Droupadi Murmu presents Padma Shri in the field of Art to Dr. Madugula Nagaphani Sarma. He is a renowned Sanskrit and Telugu poet who has revived, revolutionised and propagated the Bharatiya art of Avadhanam. He is widely recognised for his innovations, melodious voice, spiritual poetry and songs which made the art of Avadhanam reach larger number of people.





Padma Shri





DR. MADUGULA NAGAPHANI SARMA

Dr. Madugula Nagaphani Sarma is a renowned Sanskrit and Telugu poet par excellence who has revived, revolutionised and propagated the Bharatiya art of Avadhanam. He is widely recognised across the world for his innovations, melodious voice, divine poetry and songs which made this scholarly art of Avadhanam reach millions of people.

2. Born on June 8, 1958, Dr. Sarma learnt Vedas from his father at a very tender age. He also pursued Ramayana, Mahabharatam, Bhagavatam and other scriptures. He completed Sahitya Shiromani from Sri Venkateswara University, Tirupathi in 1981 and completed Proficiency in Oriental Learning from Andhra University, Waltair in 1982. He completed M.A. in Sanskrit from Andhra University. Further, he completed Doctorate (Ph.D) in Sanskrit from Rastriya Sanskrit Vidyapeeth, Mysore in 1996.

3. Dr. Sarma performed his first Avadhanam at the age of 14 years and was accredited as the youngest Avadhani in the country. In his illustrious career of over 52 years, he has performed over 2000 Avadhanams across the globe. His literary innovations in avadhanam include, Mee Prashnaku Naa Pata- My song to your question, Nrityapadi- Metrical notation to the footwork of dance, Swarapadi- Extempore poetry to Sonic metre. He is the first and only Avadhani to perform Maha Sahasravadhanam with 1116 Scholars and then Dwi Sahasravadhanam with 2116 Scholars in Sanskrit and Telugu. His savadhanams had crossed Indian shores and drew audiences across the world in various countries such as U.S.A., Australia, Singapore, Bahrain, U.K., Germany, France, etc. He has authored over 40 books, 33000 Poems, authored and rendered over 3000 songs- stotras in his melodious voice, delivered over 11000 hours of discourses on Sanskrit and Telugu literature, Santana Dharma, thus promoting Vedic, spiritual and nationalistic ideals in society.

4. Dr. Sarma established Avadhana Saraswathi Peetham, an ashram about 30 years ago, which is an abode to Goddess Saraswathi (Temple) and Goshala serving over 100 desi cows. He serves the society through the numerous Educational, Cultural, Spiritual and Welfare programs benefitting over onelakh students and general public from different sections of the society. He served as Additional Secretary, Dharma Prachara Parishad, Tirumala Tirupati Devasthanam (1990-92). He also served as Chairman (Cabinet Rank), Official Language Commission (1999-2002), Government of Andhra Pradesh (undivided). He has greatly advanced the popularity of Avadhanam, Indian Languages and Culture in these roles.

5. Dr. Sarma has been honoured with covetous honours from chief pontiffs of Kanchi Kamakoti Peetham, Sringeri Sarada Peetham, Mysore Datta Peetham. He is the recipient of many awards like Ugadi Puraskaram by Government of Andhra Pradesh (1997), Kopparapu Kavula National Award by Kopparapu Kavula Kala Peetham(2016), Swastivachanam Award by Sarwabhoma Sanskrit Samvardhana Samstha(2014), Sri Kala Poorna by SAPNA, U.S.A.(2002), Lifetime Achievement Award by World Telugu Federation(1992), American Telugu Association(2004), Telugu Association of North America(2005), Sivananda Eminent Citizen Award by Sanatana Dharma Charitable Trust(2017), Nanduri Ramakrishna Memorial Centenary Award (2022) etc. He has also been honoured with the titles- Avadhana Sahasraphani, Tarun Tapasvi, Human Computer, Intellectual Super Computer, Medha Ratna,etc. by eminent leaders in public life.



अमित शाह
AMIT SHAH

गृह मंत्री एवं सहकारिता मंत्री
भारत सरकार
HOME MINISTER AND COOPERATION MINISTER
GOVERNMENT OF INDIA

Dr. Madugula Nagaphani Sarma Ji,

It is a matter of great happiness that the **Hon'ble President of India** has conferred upon you the **"Padma Shri"** in recognition of your distinguished contributions in the field of **Art.** Your contribution to the revival and innovation of the Indian art form Avadhanam has been truly commendable, as you have brought global recognition to this ancient and scholarly tradition. Recognized as an Avadhani at the young age of just 14, you have demonstrated extraordinary talent by performing over 2,000 Avadhanams, composing more than 33,000 poems, and creating and singing over 3,000 Songs - strotras. Through the establishment of Avadhana Saraswathi Peetham and your educational and cultural initiatives, you have positively impacted and inspired more than one lakh students and members of the general public-an exemplary accomplishment in preserving and promoting this unique intellectual heritage.

Many Karmayogis in our country have selflessly dedicated their lives to the upliftment of humanity, society and the nation. Rising above personal interests, they have made public welfare and the common good as their highest purpose. Under the leadership of **Hon'ble Prime Minister Shri Narendra Modi**, the proud and transparent tradition of honouring such devoted individuals through the Padma Awards is being carried forward each year with great dignity and strength. This initiative stands as a powerful commitment to recognize countless changemakers whose work has brought about meaningful and lasting impact in society.

I am confident that this honour will bring renewed energy and inspiration to your path of service. On this momentous occasion, I extend my heartfelt congratulations and best wishes for your good health and long life.

नियतं कुरु कर्म त्वं कर्म ज्यायो ह्यकर्मणः।
शरीरयात्रापि च ते न प्रसिद्ध्येदकर्मणः॥

Regards,

(Amit Shah)

Office : Ministry of Home Affairs, North Block, New Delhi-110001
Tel. : 23092462, 23094686, Fax : 23094221
E-mail : hm@nic.in



गजेन्द्र सिंह शेखावत
Gajendra Singh Shekhawat

सत्यमेव जयते

संस्कृति मंत्री एवं
पर्यटन मंत्री
भारत सरकार
Minister of Culture and
Minister of Tourism
Government of India

D.O. No. Misc./Minister/(Culture & Tourism)/2025

H'ble M. N. Sharma Saheb, 12 FEB 2025

I extend my heartfelt congratulations to you on being conferred the prestigious Padma Shri award. This recognition honours your exceptional contributions to Telugu literature and culture, particularly your remarkable mastery of Avadhanam.

Your 50-year journey in literature and Avadhanam is a testament to your brilliance and dedication to preserving and promoting this rare and intellectually demanding art form. Avadhanam, with its intricate layers of knowledge and intellectual rigor, reflects your deep understanding of various dimensions of learning. You have showcased the depth of Telugu literary traditions and inspired countless individuals to appreciate and engage with this ancient art through your unparalleled skill.

Your extraordinary journey resonates profoundly with the visionary ideals of our Hon'ble Prime, Shri Narendra Modi Ji, who champions the philosophy of "Vikas Bhi, Virasat Bhi"- harmonizing progress with the timeless essence of our heritage.

On behalf of the Ministry of Culture and personally, I express my deep gratitude for your immense contributions to India's cultural heritage. We are grateful for your tireless efforts in enriching India's literary and cultural landscape and look forward to your continued contributions.

Wishing you good health, happiness, and continued success.

With kind regards,

वन्दे मातरम !

Yours sincerely,

(Gajendra Singh Shekhawat)

Shri Madugula Nagaphani Sarma
Survey No. 42, Avadhana Saraswathi Petham,
Hitex (NAC) Road, Madhapur, Hyderabad,
Telengana -500084

Ministry of Culture : Room No. 501, 'C' Wing, Shastri Bhavan, New Delhi-110001
Tel : 91-11-23386765, 23381539 Fax : 91-11-23385115, E-mail : office-hcm@gov.in
Ministry of Tourism : 301, Transport Bhawan, Parliament Street, New Delhi-110 001
Tel.: +91-11-23710431, 23717969, Fax : +91-11-23731506

सत्यमेव जयते

अध्यक्ष, लोक सभा
SPEAKER, LOK SABHA
INDIA

13 June 2025

Dear Dr. Madugula Nagaphani Sarma ji,

I convey my heartiest congratulations to you on being awarded with the **Padma Shri** in recognition of your distinguished contributions to the field of **Art**. This prestigious Award is befitting to your deep commitment, expertise, and the high standards you have exemplified through your work.

The Padma Awards celebrate individuals who strive to benefit and enrich the nation and its people. Whether it is the field of art or science, social work or public affairs, literature or sports, or steadfast devotion to trade or medicine, the Padma Awards bring forth stories of passion, perseverance and profound impact. Each medallion carries not only the appreciation of a grateful nation but also the affirmation that this honour will continue to inspire future generations to dream bigger, serve selflessly, and shape a brighter tomorrow.

Your achievements reflect not only personal excellence but also a deep sense of responsibility towards the advancement of your chosen field and the betterment of society. I am confident that your accomplishments will continue to serve as a source of inspiration to many, encouraging others to pursue their aspirations with purpose and integrity.

With best wishes for your future pursuits.

Yours sincerely,

(Om Birla)

Dr. Madugula Nagaphani Sarma
Avadhana Saraswathi Peetham,
Survey No. 42, Hitex (NAC) Road,
Madhapur, Hyderabad – 500 084,
Telangana

విశ్వభారతం - సంస్కృత మహాకావ్యం

भारत के उपराष्ट्रपति
VICE-PRESIDENT OF INDIA

I skimmed through Viswa Bharata, your monumental work of poetry and could gauge the richness and sweep of your insights and the cultural grandeur it encapsulates. The essence of this stupendous work gave me immeasurable joy.

The narrative, focusing on the protagonists - Bharat Mata and Dharma Purusha, the changes wrought in them by the vicissitudes of time, the underlying theme of steep spiritual and cultural decline resulting in a deepening rift between the two and their eventual reconciliation to guide the motherland on the path of dharma - all these elements are deftly woven into a nuanced work. You have rightly emphasised on the point that there is an inextricable intertwining of spiritualism or dharma in practice enmeshed with the cultural traditions of our country.

With over 2650 slokas in 18 sargas and over 350 different rhyme and metrical patterns, this epic work in Sanskrit bears testimony to your literary prowess and mettle. Needless to add, it is a daunting mission which few would undertake. We are all too aware of the decline in appreciation for our classics, notably great literary works of Sanskrit. For you to take up this challenging task of authoring such a monumental work in Sanskrit in these times is commendable, as are your efforts to transmit the richness of our cultural legacy to posterity.

Above all, dedicating this brilliant poetic effort to your parents is truly laudable. I congratulate you on this magnum opus of yours which presents a picture not only of India's geographical vastness and variety, but also describes at length the country's wealth of forests, natural resources and flora and fauna. It also depicts the lives of many of our great kings, poets, writers and musicians, set against the backdrop of the cultural greatness of India. The themes of environmental conservation and problems faced by current generations are skilfully discussed.

The five great epics of Sanskrit which constitute the pancha mahakavya-- Kalidasa's Raghuvamsa, Kumarasambhava, Meghasandesha, Bharavi's Kiraturjuniya, Magha's Sisupala Vadha - are classics which are close to my heart. It is my fervent belief that the soul of our motherland dwells in these glorious epics, which hold a mirror to our rich cultural and spiritual traditions.

It is my earnest wish that Viswabharatam finds a place next to these epics in the hearts of readers. Most importantly, I hope that contemporary youth will read this great work and gain an insight into our grand cultural and spiritual legacy.

(M. Venkaiah Naidu)

New Delhi
January 11, 2021

मान्यश्री मोहन भागवतजी
परमपूज्य सरसंघचालक
राष्ट्रीय स्वयंसेवक संघ (आर.एस.एस.)

Manyasri Mohan Bhagwatji
Parama Pujya Sarasanghchalak
Rashtriya Swayamsevak Sangh (R.S.S.)

।। अभिनन्दन ।।

यह महाकाव्य ऐसा नही है जिसे दोपहर में भोजन के बाद हाथ में लिया और शाम को चाय तक पढ़ डाला, इसे समझके पढ़ना पडता है।

यह ग्रंथ एक कृति है, विचारपूर्वक ऐसी जो कृतियाँ होती है, लोककल्याण की इच्छा से, प्रतिभावान विद्वानों द्वारा, उसे पढ़ना आसान काम नहीं है। 'जय' नाम का इतिहास श्रीमद् व्यासजी ने लिखा, यानि उनको स्फुरण हुआ, गणेशजी ने लिखा। जो दूसरों को बुद्धि देते है, ऐसे गणेशजी को भी, जब श्री व्यासजी बताते थे, थोडा विचार करके लिखना पडता था। ऐसा ही यह महाकाव्य ''विश्वभारतम्'' है। इसके संस्कृत श्लोकों को समझने के लिए विद्वान होना ही आवश्यक नही हैं। जिसे भी संस्कृत भाषा में परिचय है, वह थोड़ा समय लगाकर इसका अर्थ समझ सकते हैं।

संस्कृत में जो अलंकार है - उपमा, उत्प्रेक्षा, दृष्टांत, यह सब, संधि, समासों के प्रकार है, मात्रा वृत्तों और अक्षर वृत्तों के प्रकार है। वह सब इसमें देखने को मिलेंगे।

अपने पास संस्कृत साहित्य के प्रकार है, रामरक्षा स्तोत्र है, श्रीमद् भगवद्गीता है, इनकी अपनी योग्यता है, आध्यात्मिक महत्त्व है। परंतु संस्कृत भाषा की दृष्टि में अगर आपको सीखना है, तो इनका बहुत उपयोग है। इन ग्रंथों को पढ़कर हम संस्कृत का व्याकरण सीख सकते है, बोलने का प्रकार सीख सकते है। आधुनिक संस्कृत और उस संस्कृत में बहुत अंतर नहीं है। वैदिक संस्कृत में बहुत अंतर आता है।

శుభాశంసన రత్న మాలికా

జయతు గురుదత్తః

దృష్టిం కామపి నూతనాం కలయతాం నిత్యం రసైకాన్తికాం
వాణీభిర్ధ్వని మంజులాభిరసకృత్ కర్ణోత్సవం తన్వతాం
వైదుష్యోజ్జ్వల ధీమతాం కవయతాం త్వంహ్యగ్రణీర్మాద్గుల
శ్రీమన్నాగఫణిన్! వధాని సుమణే! జేజీయతాం యశః॥

ద్విరుక్త సర్పాహ్వయ భావుకస్త్వం
నిరుక్త సారస్య వికాసి మేధః
ప్రష్టా న తే వేత్తు గతిం గభీరాం
ద్విరుక్త సాహస్ర గణేఽవధానే ॥

ద్విగుణిత కుచధారా స్యందతామత్ర వాణ్యాః
క్వణతు చ మతివీణా తత్కరద్వంద్వ చీర్ణా
ద్విగుణిత ముఖశోభీ సోఽపి హంసస్తదీయ
స్పృహ వర శుభదాయీ స్యాదమష్మిన్ వధానే ॥

2. డా॥ సి.వి. సుబ్బన్న శతావధాని,

అవధాని పితామహ, కనకాభిషేక గజారోహణ
హస్తకంకణ కవి గండపెండేర సత్కారశాలి, ప్రొద్దుటూరు

శ్రీరస్తు

ఉ॥ దీక్షితుడైన నాగఫణి ధీమణి తా ద్విసహస్ర పృచ్ఛక
ప్రేక్షిత మీ మహాసభకు పిల్చి, పితామహగణ్యునన్ను అ
ధ్యక్ష పదమ్మునన్ నిలిపి అత్యధికమ్ముగు పేర్మిజూపె; నే
నక్షయ పూర్ణముత్పులకితాత్మత స్వస్తి వచింతు నెంతయున్

మ॥ ఇది లోకాద్భుత రాజ యోగవిభవం బీదృక్సభా మంగళా
భ్యుదయశ్రీ మును కన్నవారెవరులే, రూర్జస్వలుం డుక్తిమ
ర్మ ధురీణుండు హితుండు నాగఫణి శర్మ ప్రఖ్యుడే
పొందె; త
న్నుదుకీర్తిచ్ఛవి రాయకున్నె? ద్విచతుర్దిగ్దంతి దంతచ్ఛటన్

ఉ॥ వ్యాళ విభుప్రభుల్ కవుల కక్షర లక్షలొసంగు భోజరా
ట్కాలమునందుగాని నికటస్ఫుట కల్పము కృష్ణదేవరా
ట్కాలమునందుగాని ప్రకటస్థితి ఇట్టి సభల్ ఘటిల్లెనే?
వైళమ చంద్రబాబు సచివాగ్రణి కాలమునంద కల్గెబో!

శా॥ కోదండీకృత కోమలేక్షు సుభగశ్రీ రాజరాజేశ్వరీ
పూజాలబ్ధ రసజ్ఞ రంజనకళా జాగ్రన్మతీనా మియమ్
కిం చిత్రం ద్విసహస్ర పృచ్ఛక సభా నిర్వోఢ్రతా, సంప్రతి
లక్షప్రాట్సముఖేఽపి నాగఫణి ధీమాన్ నిర్విశంకఃకృతీ

ప్రాక్పండితోత్తమైఃక్లప్తం
సర్వకళా సముజ్జ్వలమ్
అవధానేతి కీర్తిత
మస్మ ద్గోత్రంచ వర్ధతామ్

4. శేషం రామానుజాచార్యులు

ప్రశంస

చం॥ పలుకులతల్లి దీవెనల వానల వారితపూరితంబులై
జిలుగు పదాల పొందికలు చిత్రములై
వినువిందుసేయ, కై
తల తలమున్కలై సరసతన్ మురిపించు, సరాగ రాగమా
లల యవధాన పీఠమున రాజిలు నాగఫణీంద్రు డీతడే

సీ॥ స్ఫటికమాణిక్యమా, సంగీతా వర్షమా
మురిపించి కవులపై కురియుటేమి?
కీరమా గీర్వాణ సారమా కవన కా
సారమా రాకకే కారణంబొ?
రేఖగా చిరకీర్తి లేఖగా వెలుగొందు
చంద్రరేఖకు యీప్రశంస యేమొ?
సురగంగ మునుగంగ సుఖమునం దేలెడు
హంసజంట కిట మర్యాదలేమొ?

తే॥గీ॥ యిది దివౌకస భూమిగా కేమి చతుర
వల్లకీ మృదునాదనిశ్వాసమేమి?
నాగఫణిశర్మ ధీరప్రజ్ఞా విశేష
ధిషణ; వేయి ముఖములకీర్తింపదరమె

పంచచామరం-

సుశబ్దమాధురీ రసార్ద్రశోభికిన్ సురూపికిన్
విశుద్ధ పాకశయ్య రీతి వేదికిన్ వినోదికిన్
ప్రశస్తమైన సాహితీ ప్రభారవిన్ ప్రజాకవిన్
యశస్వికిన్ మనస్వికిన్ మహావధాకిన్ నుతుల్

తే॥గీ॥ ఆకసమ్మను అవధాన హర్మ్యమందు
చుక్కలై పృచ్ఛకులు దివ్యశోభ గూర్చ
కవన కౌముది చల్లి నాగఫణి శర్మ
శుభపరంపర కలుగ వాక్సుధనుపంచె

మహాసహస్రావధానీ! నాగఫణీ! నమస్సులు

5. జొన్నవిత్తుల రామలింగేశ్వరావు –

సుప్రసిద్ధ కవి, సినీ గేయ రచయిత

అభినందన గీతం

మహాసహస్రావధానీ! నాగఫణీ! నమస్సులు
నీ ప్రతిభను ప్రశంసింప పెల్లుబికెను వచస్సులు
మహాసహస్రావధానీ!

ఒక్క పట్టులోన వేయి పట్టు చీరలను నేసి
ఒక పట్టులోన వేయి పట్టు చీరలను నేసి
కట్టబెట్టదవు అమ్మకు కైతల గజ నేతగాడ
మహాసహస్రావధానీ నాగఫణీ!

సూర్య రశ్మితో చేసిన ధగద్ధగిత పదములతో
ప్రతి పద్యం వైత్రోదయ వైతన్య నిలయం
మహాసహస్రావధానీ!

జగద్ధిత ప్రభావముతో వెలువడు నీ భావనలు
శుష్కించిన ఆంధ్రకవిత పాలిట సంజీవినులు
మహాసహస్రావధానీ!

వేయి పడగలయ్య బోలు మాడుగుల తేజము
అనివిని గని ఆంధ్రజగతి చేసెను నీరాజనము
మహాసహస్రావధానీ!

పుచ్ఛమ్ములు ద్రొక్కినపుడు బుస్సనియెడు ఫణుల సరళి
ప్రశ్నించెడు బుధులనెల్ల బుట్టలోనె పెట్టెదవు
మహాసహస్రావధానీ!

నందనవన పారిజాత దళమో.. నీ గళమో..
శతానేక జన్మల తపః ఫలమో.. వరమో..
మహాసహస్రావధానీ!

మధురోహల యెదను చేరి మ్రోగింతువు విజయభేరి
మరీమరీ చమత్కారి మాయల మాటలకారి
మహాసహస్రావధానీ!

సరస హృదయ మహాచోర.. శాస్త్రధర్మ సదాచార
ఏమిధార నయాగార.. ధీగభీర రసాకార
వచస్సహస్ర ఫణిశర్మవు నిన్ను మేము పట్టలేము
బుట్టలోన పెట్టలేము యెదనుపెట్టి వినుతింతుము
మహాసహస్రావధానీ!

నీ పథమ్ము నీ విధమ్ము మరియొకరికి మానహాని
నీ పధాన నీ విధాన చేబూనిన మానహాని
నీ బాణి శాసించును రసకవితా రాజధాని
మహాసహస్రావధానీ!

కళ్ళు తెరిచి మాటాడుచు యే మాయకు లోబడక
నిరంతరం భారతిలో లీనమయే కవనయోగి
మహాసహస్రావధానీ!

నీ కవితను రాజేసిన మమ్ములనిట రాజేసిన
నీ కవితను రాజేసిన మమ్ములనిట రాజేసిన
రాజేశ్వరునకు నమః భోజేశ్వరునకు నమః
మహాసహస్రావధానీ!

నీ కవితాధారలోని వేగముతో రాగముతో
ఎదురై రావాలి నీకు జ్ఞాన పీఠం
నీవిజ్ఞత, నీ చతురత నీ ప్రజ్ఞా పాటవముల
చరితార్థం కానీ అవధాన పీఠం
మహాసహస్రావధానీ! నాగఫణీ! నమస్సులు
నీ కవితను ప్రశంసింప పెల్లుబికెను వచస్సులు
మహాసహస్రావధానీ! నాగఫణీ! నమస్సులు

సంస్కృతాంధ్ర పంచ శతావధానం

1. డా॥ అయాచితం నటేశ్వరశర్మ

5-3-359, విద్యానగర్, కామారెడ్డి – 503 111,
ఫోన్: 08468-29231
తేది: 22.12.2003

**సంస్కృతాంధ్రవిద్వత్కవివరేణ్యులు,
మిత్రులు – డా॥ మాడుగుల నాగఫణిశర్మ గారికి –**

అభివాదాలు...

21.12.2003 నాడు మీ అవధానంలో పృచ్ఛకునిగా పాల్గొన్నందుకు నాకెంతో ఆనందం కలిగింది. 'సమానానాముత్తమ శ్లోకోఽస్తు' అన్న వేదవాక్యాన్ని అనుసరించి మీరు చిరకాలం గుణోత్తమస్థానంలో



విరాజిల్లాలని ఆకాంక్షిస్తూ ఈ క్రింది ఆశంసను అక్షరోపాయనంగా మీకు పంపుతున్నాను. మీరూ, మీ కుటుంబసభ్యులూ చిరకాలం ఆయురారోగ్యభాగ్యాలను అందుకోవాలని ఆకాంక్షిస్తున్నాను.

శా॥ **"శ్రీమత్సాంస్కృతికాంధ్ర పద్యకవితాపాథోధి నిర్మంథనః**
రారాజ్కతవికాళిదాస కవితాసంశోధకాగేస్రరః
సత్సాహస్రక నవ్యవాఙ్మయకళా విన్యాస సంజీవనః
జీయాన్మాడుగులాన్వవాయజలధేః పూర్ణేందు మూర్తిశ్చిరమ్"

మీ

అయాచితం నటేశ్వరశర్మ

2. నలదీగ కొండమాచార్యులు,

సీనియర్ తెలుగు పండిట్
ఇ.నెం. 5-163, ప్రశాంత్‌నగర్,
యాదగిరిగుట్ట, నల్లగొండ జిల్లా, ఫోన్: 237443

మ॥ ద్విసహస్ర ప్రభలీను శీర్షములతో విజ్ఞాన సంపత్తితోన్
అసమాన ప్రతిభా విశేషములతో నాహ్లాదమున్ గూర్చుచున్
రసపీయూషము పంచి శ్రోతృతతినే రాగాబ్ధిలో తేల్చు సా
రసనేత్రా! విజయోస్తు! నాగఫణి శర్మన్! శేముషీ భూషణా!

శ్రీకాళహస్తీశ్వర శతకమున సువర్ణముఖీ వ్యాఖ్య సహితము

ఆశీస్సు

కళాప్రపూర్ణ

డా॥ దివాకర్ల వేంకటావధాని,

ఎం.ఏ., (ఆనర్సు) పిహెచ్.డి.,

చి॥ శ్రీ యం. నాగఫణిశర్మగారు సంస్కృత ఆంధ్రములందు గొప్ప పండితులగుటయేకాక అవధాన విద్యయందు కూడ నారితేరినవారు. వారిని చూచిన ఈ యువకు డింత పాండితీ కవితా పాటవము నెట్లార్జింపజాలెనా యని ఆశ్చర్యచకితులు కాకమానరు. బెంగుళూరు నందలి యొక ఆంధ్రవిదుషీమణి వారి అవధాన కళాకౌశలమున కచ్చెరుపడి, వారిని సోదరునిగా భావించి, హైదరాబాదునందలి తన పుట్టినింటికి వచ్చినప్పుడు వారి నాహ్వానించి, బందుగులకును, పట్టణమందలి పండితులకును వారి అవధాన విధాన వైచక్షణ్యమును చూపించి, వారిని ఘనముగా సన్మానించి యుండెను. ఆ సభ కధ్యక్షత వహించు భాగ్యము నా కబ్బినది. ఆనాడు వయసున పిన్నలయ్యు శ్రీ శర్మగారు ప్రదర్శించిన పాండితీ ధారణాఽఽశుకవితా చమత్కారములకు సభ్యులందరు నాశ్చర్యానంద పారవశ్యము ననుభవించిరి.

ఆట్టి శర్మగారు మహాకవి ధూర్జటి రచించిన శ్రీకాళహస్తీశ్వర శతకమునకు కూలంకషమైన వ్యాఖ్య రచించి ప్రచురించియున్నారు. తెలుగుననున్నన్ని శతకములు మరేభాషయందునులేవు, అందలి శతకముల సంఖ్య యెనిమిది వేలకు మించియుండును. వానిలో భక్తి, నీతి, తత్త్వ, వ్యాజస్తుతి, కథా, శాస్త్ర, హాస్య, హేళనాత్మకములైన విధములు ప్రధానములైనవి. భక్తిరసపూరితములైన శతకములందు సర్వేశ్వర, దాశరథి, శ్రీకాళహస్తీశ్వరాది శతకములు విశిష్టములై దేశమున బహుళ ప్రచారము కాంచినవి. ఆధునికులు రచించిన భక్తిరసాంచితములైన శతకములు కూడ కొన్నియున్నవి. వీనియన్నింటిలో శ్రీకాళహస్తిశ్వర శతక ముత్తమశ్రేణికి చెందినది. ధూర్జటి గొప్ప శివభక్తుడు. స్వతంత్రుడు. అయ్యను వైష్ణవమతమునం దపారాభిమానముగల శ్రీకృష్ణదేవరాయల భువనవిజయ సభయందలి అష్టదిగ్గజ కవులలో నొకడై, ఆ సాహితీ సమరాంగణ సార్వభౌమునిచే మన్ననలందజాలుట కతని అతులిత మాధురీ మహిమాన్వితమైన కవిత్వ మహత్త్వమే కారణము. ధూర్జటి ఈ శతకమున అసాధారణమైన తన శివభక్తిని, వైరాగ్యమును, వ్యాజస్తుతి రచనా కౌశలమును, దుష్టరాజులయెడగల ద్వేషమును, స్వీయపూర్వవ్యసన పరాయణతాసంబంధి పశ్చాత్తాపమును, భాషాప్రయోగ స్వాతంత్ర్యమును ప్రదర్శించియున్నాడు. ఇది ఆద్యంత మాత్మాశ్రయముగా గోచరించును.

ఈ ఆత్మాశ్రయత్వము శతకమునకెనలేని సహజత్వమును, సౌందర్యమును, సారస్యమును కలిగించినది. ఇందలి పద్యములు పైకెంత సులభములుగా కనిపించునో ఆంతర్యమున నంత ప్రౌఢత నిముడ్చుకొన్నవి. అందుచే నీశతకము వ్యాఖ్యాన సాపేక్షమైయున్నది. వ్యాఖ్యాసాహాయ్యమున చదువునప్పు డిందలి పద్యములు పఠితలకు మఱింత హృద్యములై ఆనంద పారవశ్యమును కలిగించును. ధూర్జటి శివభక్తుడగుటచే శైవవాఙ్మయమునంతను చదివి ఎందరో భక్తుల చరిత్రములను తెలిసికొన్నాడు. ఆ చరిత్రములు వింతవింతలుగా నుండి భక్తుల భక్తివిశేషములతోపాటు శివుని భక్తజన పరాధీనతనుకూడ సూచించును. ఆ చరిత్రమునంతను విపులముగా చెప్పుటకు శతకమున చోటు చాలమిచే ధూర్జటి దానిని సూచ్యమాత్రము కావించియున్నాడు. ఆ భక్తులు కొందరాంధ్రేతర ప్రాంతములకు చెందినవారు, సూచ్య మాత్రములుగా చెప్పబడిన వారి గాథలు తెలుగుపఠితల కపరిచితములగుటచే వివరణము కావలసివచ్చును. "నీతో యుద్ధము చేయనోప" (8) "నిన్నే రూపముగా భజింతు" (15) "నిను నావాకిలి గాపుమంటినొ" (16) "రాలన్ రువ్వగ చేతులాడవు" (17) "పదునాల్గేలె మహాయుగంబు లొక

భూపాలుండు" (38) మున్నగు పద్యములిట్టివి. శ్రీ శర్మగారు బహుగ్రంథ పరిశీలనము కావించి ఆ పూర్వగాథలన్నియు వ్యాఖ్యలో వివరించిరి. ఈ సందర్భమున వారుపడిన శ్రమ ఎంత సఫలమో, ఎంత పఠితృజనానందదాయకమో చదివినవారికి తెలియును.

శ్రీ శర్మగారు ప్రతి పద్యమునకు ప్రతిపదార్థ, తాత్పర్యములు వ్రాయుటేకాక విశేషములనుకూడ వివరించియున్నారు. ఈ విశేష వివరణ మందే వారి ప్రతిభా పాండిత్య వైభవము సువ్యక్తమగు చున్నది. వారు ధూర్జటి హృదయమున నెట్లు ప్రవేశించినారోకాని అతని భావములనన్నిటిని బట్టబయలు చేసినారు. తత్త్వవిషయము లను వివరించునపుడు భగవద్గీతోపనిషదాది గ్రంథములనుండి యెన్నో శ్లోకముల నుద్ధరించినారు. ఒండు రెండుచోట్ల నాంగ్లకవి వాక్యములను కూడ సూచించినారు. పెక్కు పద్యములవలన తెలియవచ్చు నానాటి సాంఘికాది పరిస్థితులను వెల్లడించినారు. వారు వక్తవ్యాంశమును దేనిని విడిచియుండలేదు. గ్రంథారంభమున వారు రచించిన అవతారిక వారి పరిశోధనా పాటవమును చక్కగా వ్యక్తము చేయుచున్నది. ధూర్జటినిగూర్చి సర్వవిషయములను వారు సమన్వయపఱచి యిందు సంఘటించియున్నారు. అవతారిక చివరగల "తాన్‌సేన కథ" దానికి ప్రాణము ధూర్జటికసాధారణ బిరుద ప్రదానము. ధూర్జటి రాయలవారి యనంతరము కూడ కొంతకాలము జీవించి యితర రాజులను దర్శించియుండును. మత్తులు, అరసికులునైన వారి వర్తనము తనకు వై ముఖ్యము కలిగించియుండుటచే నతడు రాజుల నట్లు దూషించి యుండును, అతడీశతకములో భాషాప్రయోగమునందు కూడ చాల స్వతంత్రత ప్రదర్శించినాడు. అది జాతీయోక్తిప్రీతియేకాని వ్యాకరణ పరిజ్ఞాన రాహిత్యముకాదు.

ఆంధ్ర శతకములకు తలమానికమని చెప్పదగిన శ్రీకాళహస్తీశ్వర శతకమునకింత హృద్యానవద్యమైన వ్యాఖ్యను సంతరించినందుకు శ్రీ శర్మగారిని వయోవృద్ధతచే నబ్బిన అధికారముచే నాశీర్వదించుచు వారింకను పెక్కు గద్య పద్య విమర్శ గ్రంథములు రచించి ఆంధ్రభాషాయోష కభినవాలంకృతులు చేకూర్తురని ఆశించుచున్నాను.

(సం) దివాకర్ల వేంకటావధాని

ఆచార్య జి.యన్.రెడ్డి తిరుపతి
శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం 5-1-84.

అభినందన

సాహిత్య విమర్శలో ఏకదేశంగా గుర్తింపదగింది వ్యాఖ్యానం. సంస్కృతంలోని అనేక కావ్య నాటకాలకు, వ్యాకరణ శాస్త్రాది గ్రంథాలకు వ్యాఖ్యానాలు చిరకాలం నుండి వెలసినాయి. భారతీయ వ్యాఖ్యాన సంప్రదాయం ప్రముఖమైంది; బహువిధమైంది. సంస్కృత సాహిత్యాన్ని అనుసరించి ప్రాచీనాంధ్ర కావ్య ప్రబంధాలు వెలసినట్లే సంస్కృత వ్యాఖ్యాన సంప్రదాయాన్ని అనుసరించి తెలుగులోని కొన్ని కావ్య ప్రబంధాలకు వ్యాఖ్యానాలుకూడ వెలసినాయి. వేదం వేంకటరాయశాస్త్రిగారు ఆంధ్ర మల్లినాథులని ప్రసిద్ధి. తెలుగు వ్యాఖ్యాన సంప్రదాయ స్వరూపాలు గమనార్హం.

ప్రాచీనాంధ్ర ప్రౌఢకవుల్లో ధూర్జటి ఒకడు. ధూర్జటి శ్రీకాళ హస్తీశ్వర శతకం (శతకాల్ని 'శతకంపుకవిత' అని కొందరు ఈసడించినా) ప్రౌఢకృతి. ప్రౌఢరచనలు విమర్శకుల్ని వ్యాఖ్యాతల్ని ఆకర్షిస్తాయి. వ్యాఖ్యాతల దృక్పథ భేదాన్నిబట్టి, వ్యక్తిత్వాన్నిబట్టి ఒక ప్రౌఢకృతికి భిన్న వ్యాఖ్యానాలు వెలువడడం సహజం: వెలువడాలి కూడా. ప్రౌఢ కవుల్లాగా ప్రౌఢ విమర్శకులు, వ్యాఖ్యాతలు ఉండడం భాషా సాహిత్యాభివృద్ధికి దోహదకారి.

శ్రీకాళహస్తీశ్వర శతకానికి ఒకటిరెండు వ్యాఖ్యానాలు లేకపోలేదు. అయితే ప్రస్తుతం పాఠకలోకానికి శ్రీ మాడుగుల నాగఫణిశర్మ అందిస్తున్న "సువర్ణముఖీ" వ్యాఖ్య ప్రౌఢమైంది: సువర్ణప్రాయమైంది. ధూర్జటిశతకంలో ప్రతి పద్యంలోని కవితాశిల్పం ఒక ఎత్తు, ఆ పద్యాలలోని ఆధ్యాత్మికత, పౌరాణికత, తర్క మీమాంసాది శాస్త్ర ప్రశంస, లోకజ్ఞత, శివపురాణ గాథా విశేషాలు మొదలై నవి మరొకయెత్తు. టీకా తాత్పర్యాలతో తృప్తి పడక, ప్రతి పద్యాన్నీ లోతుగా పరిశీలించి అందలి విశేషాంశాలను సప్రమాణంగా నిరూపిస్తూ వివరించడం ఈ వ్యాఖ్యానంలోని గొప్పవిశేషం. వ్యాఖ్యాత కుండవలసిన నిష్పాక్షిక దృష్టి, బహుముఖ విషయపరిజ్ఞానం, ప్రాచీన పురాణా కావ్య ప్రబంధాది పరిచయం, చారిత్రక దృక్పథం మరియు సమన్వయ విధానం ప్రతి పద్యానికి వ్రాసిన 'విశేషం'లో వ్యక్త మౌతున్నాయి. మంచి వ్యాఖ్యాతగా పరిణమించగల శుభసూచనలు ఈ యువక వ్యాఖ్యాతలో ఉండడం సంతోషించదగ్గ విషయం. సాహిత్యప్రియుల ప్రోత్సాహానికి సర్వవిధాల అర్హుడైన శ్రీ నాగఫణిశర్మకు నా అభినందనలు.

తిరుపతి **జి.యన్.రెడ్డి**
5-1-84.



అభినన్దనం

డాక్టర్ ఎన్.బి. రఘునాథాచార్య

రీడర్, సంస్కృత విభాగము,
శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం, తిరుపతి.

చమత్కారావహమైన సాహితీ ప్రక్రియలలో శతకానికిగల స్థానం చాలా విశిష్టమైంది. ముక్తకకావ్య ప్రక్రియలో శతకం ఆద్వితీయ స్థానాన్ని సంపాదించింది. తెలుగువారు మొదటినుంచి శతక ప్రక్రియను ఆదరించి అభిమానించారు. తెలుగులో వెలసిన శతకాల్లో శ్రీకాళహస్తీశ్వర శతకం ఎన్నో విధాల విశిష్టతను సంతరించుకున్నది. ఇది మహాకవి ధూర్జటి రచన.

ఒక్కసారి శ్రీకాళహస్తీశ్వర శతకం చదివితేచాలు ఒక సంపూర్ణ మానవ జీవితాన్ని చదివిన అనుభూతి మనకు కలుగుతుంది. శతక కవులలో చాలామందిలో లేని లక్షణాలు ధూర్జటిలో చోటుచేసుకున్నాయి. ఆ ఆవేశం, ఆ అవలోకనం, ఆ అలౌకికతత్త్వానుభూతి అతడికి అందినంతగా ఇంకెవ్వరికి అందలేదేమోననిపిస్తుంది. ప్రతిభావ్యుత్పత్తులు గంగా పార్వతుల్లాగా పోటీపడుతుంటే, అభ్యాసం అగజాసుతుడిలాగా అనువుగా అమరింది ఈ ధూర్జటికి. అందువల్లే ఆజరామరుడై అందరి హృదయాల్లో. భద్రంగా చెరగని ముద్రవేయగలిగాడు మహాకవి.

ఇతడి వ్యక్తిత్వాన్ని, లోకానుభవాన్ని, రాజులపై, కవిపండితులపై, ఇతడు చేసిన దూషణను, భౌతికదృష్టిని, దృఢసంకల్పాన్ని, విరక్తిని, తత్త్వావలోకనాన్ని, శ్రీకాళహస్తీశ్వరునకు ఇతడు నెఱపిన అర్చకత్వాన్ని గురించి "శ్రీకాళహస్తీశ్వర శతక సమీక్ష"లో విపులంగా చర్చించాను. కాబట్టి ఇక్కడ ప్రస్తావించడంలేదు.

సువర్ణ ముఖి

శతక వాఙ్మయహారానికి మణిపూసగా చెప్పదగింది శ్రీ కాళహస్తీశ్వర శతకం. ఇది ఇప్పటికెన్ని సార్లో ముద్రింపబడినా పరిశోధిత సంస్కరణం ఇంతవఱకు రాకపోవడం శోచనీయం. ప్రతి సంస్కరణలోను పళ్ల మధ్య పలుగురాళ్ల లాగా అవపాఠాలుకొన్ని, స్వారస్యరహితమైన పాఠాలుకొన్ని దొర్లుతూనే ఉన్నాయి. వాటిని సరిచేసి ఏదో ఒక బాణిలో సరసమైన సమన్వయాన్ని సాధించాలని ప్రయత్నంచేశాడు చిరంజీవి మాడుగుల నాగఫణిశర్మ. ఊరికే సంస్కరణంకాకుండా నిగూఢార్థాలను సామాన్యుల కందరికి అందుబాటులోకి తీసుకరావడంకోసం ఈ శతకానికి చక్కని వ్యాఖ్యానాన్ని కూడ వ్రాశాడు. దానికి 'సువర్ణముఖి' అనే పేరు ఎంతో అన్వర్థంగా ఉంది. సువర్ణముఖిలో స్నానంచేసి శ్రీకాళహస్తీశ్వరుణ్ణి సమీపించి ఆయన పదపద్మారాధనం చేస్తారు భక్తులు. ఈ సువర్ణముఖిలో అవగాహనంచేసి శ్రీకాళ స్తీశ్వర శతక హృదయాన్ని దర్శించగలుగుతారు పాఠకులు.

ఈ వ్యాఖ్యానం వ్రాయడంలో శర్మ ఎంతో చక్కగా తనకున్న పాండిత్యాన్ని, లోకజ్ఞతను ఉపయోగించుకున్నాడు.... చాలాచోట్ల క్లిష్టమైన పదాలను, ప్రయోగాలను వివరించేటప్పుడు కోశ, ధర్మశాస్త్ర, లౌకికవాక్య ప్రమాణాలను కావలసినంతవరకు ఉదాహరిస్తూ ఈ వ్యాఖ్యానం సాగింది. దానివల్ల ఎన్నో కొత్త విశేషాలు పాఠకులకు తెలిసే అవకాశం కలుగుతున్నది. పద్యాలను వివరించడంతో తృప్తిపడకుండా ఎక్కడికక్కడ కవిహృదయాన్ని నిర్ధారించడం, దానికొక సమన్వయాన్ని సాధించడం నిజంగా ఈ వ్యాఖ్యానానికి మెరుగులు దిద్దాయి. ప్రసక్తి వచ్చినప్పుడు (15, 16, 17) శివభక్తుల వృత్తాంతాలను సంగ్రహంగా వివరించిన తీరు చాలా అభినందనీయం,

కొన్నిచోట్ల మానవ జీవితానికి సంబంధించిన సమస్యల నెన్నింటినో చక్కగా పరామర్శచేస్తూ సాగిన ఈ వ్యాఖ్యానం కవిహృదయాన్ని వివిధ కోణాల్లో బాగా ఆవిష్కరిస్తున్నదని చెప్పకతప్పదు. 49, 64 పద్యాలకు చేసిన వ్యాఖ్యానం చూస్తే ఈ వ్యాఖ్యాత సాంఖ్యయోగ దర్శనాలతో పరిచయం కలవాడనే విషయం స్పష్టమౌతున్నది. 60వ పద్యంలో పాఠాన్ని పరిష్కరించి సమన్వయం చేసినపద్ధతి బాగుంది.

మొత్తంమీద శ్రీకాళహస్తీశ్వర శతకానికి అన్యూనానతిరిక్తంగా చక్కని వ్యాఖ్యానాన్ని వ్రాసి చి॥ నాగఫణిశర్మ ఆంధ్రుల అభినందనలకు పాత్రుడైనాడు. పేరుకు తగినట్లు సువర్ణముఖి శర్మ చేతిలో జీవనవతియై నిజంగా సువర్ణముఖి అయింది. వ్యాఖ్యాత అవధాని కాబట్టి వ్యాఖ్యానం సావధానంగా సాగడంలో ఆశ్చర్యంలేదు. పద్మావతీజాని శ్రీశ్రీనివాసభగవానుని అనుగ్రహంవల్ల చి॥ నాగఫణిశర్మ ఇంకా ఇంకా ఎన్నో గ్రంథాలకు చక్కని సంస్కరణలను, వ్యాఖ్యానాలను ఇదే ఒరవడిలో చేసి ఆంధ్రుల అభినందనల నందుకుంటాడని ఆశిస్తున్నాను.

– రఘునాథాచార్య

వినాయకచవితి, 10-9-1983.

నాగ పంచమి

కరుణశ్రీ

ఆ।వె। కాలి యందె యగుచు, కేలి కంకణ మౌచు,
మౌళి మకుట మగుచు, మాల్య మగుచు,
స్వామి ధూర్జటికిని సర్వాంగ భూషయౌ
నాగఫణి కుమారునకు జయోఽస్తు

ఆ।వె। మంచివాడు, మంచి మాట నేరుపువాడు
మంచిగోరు మంచి మనసువాడు,
మంచి శతకమునకు మంచి వ్యాఖ్య రచించి
మించినాడు విక్రమించినాడు!

ఆ।వె। కవిత వ్రాయగలడు, అవధానములు లెస్స
చేయగలడు తృప్తినీయగలడు
వ్యాఖ్యలందు రసము వడబోయగలడు మా
నాగఫణి రసజ్ఞ నాయకమణి

ఆ।వె। అంతరంగమెల్ల అమృత తరంగమై
పొంగి పొరలి దివిజ గంగగాగ
"అక్షరాభిషేక" మాచరించితివి. "ధూ
ర్జటి"కి భక్తి నమక చమకయుక్తి.

ఆ।వె। అతి మనోజ్ఞమైన "యవతారిక" రచించి
శతకకర్త "హృదయగతి" గ్రహించి
ప్రతిభ ప్రతిఫలించు "భాష్యమ్ము" వ్రాసిన
ఫణివరేణ్య! నీకు భద్రమస్తు.

కరుణశ్రీ

జంధ్యాల పాపయ్య శాస్త్రి

సంపాదకుడు : పోతన భాగవతము, తిరుపతి.

స్వాగతమ్

"నిక్కమైన మంచి నీలమొక్కటి చాలు
తళుకుబెళుకు రాలు తట్టెడేల?
చాటుపద్యమైన చాలదా ఒక్కటి" – వేమన.

శతకాలు ఎక్కువగా చాటుకవితాకోటికి చెందినవి. మౌఖిక సంప్రదాయంలో తరతరాలుగా ప్రజల నోళ్ళలో నాని నాని, వారి అంత రంగంలో కరగిపోయినవి. ఇటీవలి కాలంలో వసురాయకవి భక్తచింతామణి శతకందాకా ఆలా ప్రజలసొంతం అయిపోయిన ఆరడజను ప్రధానశతకాలలో శ్రీకాళహస్తీశ్వర శతకం ఒకటి.

నిజానికి శతకాలకు వ్యాఖ్య అనవసరం. నాలుగు దశాబ్దాల క్రితం వరకూ సంతకం పెట్టలేని అమ్మమ్మలు కూడా తెలుగు పద్యాలకు అవలీలగా అర్థతాత్పర్యాలు చెప్పేవారు. ఆనాటి జనం పెరిగిన వాతావరణం అలాంటిది. హరికథలవల్ల, నాటకాలవల్ల, పురాణ కాలక్షేపాలవల్ల తెలుగు పద్యాల్లో వాడే మాటలెన్నో వారికివచ్చు. తెలుగు పద్యాలు అర్థంచేసుకునే సంప్రదాయం వారికి తెలుసు. అలాంటిది– ఎవరో ఒక దొర ప్రేరణతో ఒక గిడుగు పిడుగు చేసిన ఆర్భాటం తెలుగు పూదోటను చిందరవందర చేసి వేసింది. ఇవాళ తెలుగు పిల్లలకు కొందరు మాష్టర్లకు కూడా– తెలుగు భారత భాగవతాలలోని పద్యాలు. తెలుగు భాషకాదు! మరేదో భాష!

అందువల్లే – బుద్ధిమంతుడైన నాగఫణిశర్మ ఈ వ్యాఖ్యానానికి నడుంకట్టవలసివచ్చింది. స్వయంగా వ్యుత్పన్నుడే అయినా ఎవరికోసం ఈ వ్యాఖ్యానం వ్రాస్తున్నదీ గుర్తుంచుకొని, ఒళ్ళు దగ్గిర పెట్టుకొని సరళంగా, సర్వజన సుబోధంగా వ్రాసిన వ్యాఖ్యానం ఇది. ఈ వ్యాఖ్యాతలో కనిపించే విస్పష్ట భావుకత, శైలీ సారళ్యం, వినమ్రతవంటి లక్షణాలు ఇతనికి ఉజ్జ్వలమైన భవిష్యత్తును సూచిస్తున్నాయి.

అది నా దురదృష్టమో ఏమోగానీ నే నెప్పుడు శ్రీకాళహస్తీశ్వర శతకం చదివినా, ఆ పద్యాల్లో కనీసం రెండు వేర్వేరు గొంతులు నాకు వినిపిస్తాయి. అవి అన్నీ ధూర్జటి వ్రాసిన పద్యాలుకావు. భావగాంభీర్యం, పదప్రయోగ నైపుణి, శయ్యా సౌభాగ్యం వంటి అంతరంగిక సాక్ష్యాలతో శాస్త్రీయంగా ఈమాట రుజువు చేయవచ్చు. ఆ పనికి ఏ తెలుగు సహృదయుడూ ఇంతవరకు పూనుకోకపోవడం ఆశ్చర్యంగా అనిపిస్తుంది.

శ్రీకాళహస్తీశ్వర శతకం నాకు మరీ ఇష్టం. వ్యాఖ్యాత మరీమరీ ఇష్టుడు. నిండుహృదయంతో ఈ రచనకు స్వాగతం చెబుతున్నాను.

(సం) బొమ్మకంటి శ్రీనివాసాచార్యులు

మద్రాసు–5, 20–11–1983.

గౌరిపెద్ది రామసుబ్బశర్మ,

తిరుపతి.
11-1-84

ఆశంసనము

ప్రాచీనకాలమున విద్వన్మత్తేభశృంఖలలవంటి వసుచరిత్రాదులకు కొన్నింటికి మాత్రము వ్యాఖ్యాతలను సంపాదించుకొన్న గౌరవము దక్కినది. వసుచరిత్ర వ్యాఖ్యాత సోమకవి తెలుగు వ్యాఖ్యాతలలో ప్రాచీనుడను కుంటాను. ఆపై రాఘవపాండవీయం, హరిశ్చంద్రనలోపాఖ్యానము వంటి ఉక్కు గుగ్గిళ్ళకు ముద్దరాజు రామన, చిత్రకవి సింగన మొదలగు వారు వ్యాఖ్యాతలుగా వెలసిరి,

19వ శతాబ్దము కడపట బ్రహ్మశ్రీ వేదం వేంకటరాయశాస్త్రిగారు "ఆముక్తమాల్యద", "శృంగారనైషధము" వంటి ఉద్గ్రంథములనేగాక, ద్రాక్షా పాకముతో చవులూరించు "విజయవిలాసము" నకుగూడ వ్యాఖ్యానములు వ్రాసినారు. ఈ వ్యాఖ్యానములపై విమర్శలు వగైరాలు వచ్చినా యనుకోండి.

ప్రకృతము శ్రీకాళహస్తీశ్వర శతక వ్యాఖ్యాత చి॥ మాడుగుల నాగఫణిశర్మ, మా కళాశాలలోనే సంస్కృత విభాగములో సాహిత్య శిరోమణి పూర్తిచేసినాడు. కళాశాలకు సంబంధించిన విద్యాభ్యాసములో మా ఇద్దరికి ఏవిధమైన గురుశిష్య సంబంధములేదు. కాని అతడు సహజ జిజ్ఞాసువు. ఎక్కడ బెల్లమువుంటే అక్కడ మూగే చీమపద్ధతి. ఆ పద్ధతిలోనే అడపా దడపా నాదగ్గరకు వస్తూపోతూపుంటాడు.

నిజముగ ఈ కాళహస్తీశ్వర శతకము వ్యాఖ్యాన సాపేక్షమేనా? అని కొందరికి సందేహము కలుగవచ్చు. కాని కొన్ని పద్యములు చదివినప్పుడు దీనికి ఎవరైనా వ్యాఖ్యానము, అందరికి అర్థమయ్యేటట్లు వ్రాస్తే బాగుండునే అనిపించక తప్పదు. అందులో 94వ పద్యము ఒకటి. ఆది చదివినప్పుడు ఆకార ఉకార మకారములు కలిసిన ఓంకార శబ్దార్థము సరిగా బోధపడదు. అందుకనే ఈ చిరంజీవి 64వ పద్యములో ఓంకార వివరణ మంతయు చూపి దానిని ఇక్కడ అనుసంధానించుకొమ్మన్నాడు. 64వ పద్య వ్యాఖ్యానము అపండితులైనవారిపంటికి చిక్కదు. సహజముగా ధూర్జటికవి పరమ భాగవతుడు. గొప్ప అద్వైతి. అతనికి ప్రపంచ మంతా ఒక్క లెక్కలోనిది కాదు. తానూ, తన పరమశివుడు, ఆయనకు తనకు సంబంధించిన భక్తి భజనీయతలు తప్ప, వేరొకలోకముపై మనసుంచినవాడుకాదు. ఈ ధూర్జటికి "భవపరాజ్ముఖు"డని బిరుదమున్నట్లు కాళహస్తీశ్వర మాహాత్మ్యమునందలి ప్రతి ఆశ్వాసము కడపటనున్న గద్యలో తెలియుచున్నది. వార్ధకమున ఎంత విరక్తుడో. వయసులో అంత రక్తుడుకూడ. చేసిన తప్పును చెప్పుకోగలిగిన ధీరులలో ఇతడొకడు. అట్టి పద్యములు ఈతని శతకములో కోకొల్లలు, కృష్ణదేవరాయల ఆస్థానములో నుండియు రాజులంటే మండిపడే తత్త్వము ఎట్లు వచ్చినదో తెలియలేదు. మా చిరంజీవి పీఠికలో ఇచ్చిన గాధ పూర్తి విశ్వసనీయమా అనిపించుచున్నది. ఈ వ్యాఖ్యాత పీఠికలో ధూర్జటిని – అల్లసానివారిని పోలుస్తూ అల్లసానివారి రాజసేవాపరాయణతను ఈసడించుట కొంతమందికి నొప్పి కలిగించవచ్చు. 60వ పద్యము వ్యాఖ్య కూడ ఇంకొకసారి చూడవలసివున్నది.

ఈతడింకను బహు గ్రంథములకు గాఢముగాపరిశ్రమించి వ్యాఖ్యానములు వ్రాసి, అట్లే తనకబ్బిన కవిత్వధారతో కొన్ని సత్కావ్యములు వ్రాసి, పండితుల మన్ననలకు పాత్రుడగుగాకయని ఆశంసించుచున్నాను.

(సం) గౌరిపెద్ది రామసుబ్బశర్మ,

తిరుపతి,
11-1-84.

సభాధ్యక్షుల ప్రారంభోపన్యాసం

సదస్యునకు నమస్సులు

ఇది యెంతో శుభదినం, అనంతపురంలో జరిగే ఈ దశగుణిత అష్టావధానం తరతరాల వారు తలచుకొనే విధంగా మధురస్మృతిగా నిలిచిపోవాలి. ఒక అష్టావధానం చేయడమే కష్టం. ఇక 80 మంది పృచ్ఛకులతో నిర్వహించడం చరిత్రాత్మకం ఈ సాహితీక్రతువు అనంతపురంలో జరగడం ప్రథమం. శతావధానం కంటే అష్టావధానం చేయడం కష్టం అంటారు. ఇక 10 అష్టావధానాల జోడింపు ఎంతవిశేషమో చెప్పనక్కరలేదు. వానిలో సంస్కృతాంధ్రాలు జోడించుట మరింత విశేషం.

ఢిల్లీలో ఈ అవధానాలు విన్న తమిళులు-కన్నడిగులు-మళయాళీలు ఇట్టిది మా భాషలో లేదే అంటారు. ఇది ఆంధ్రప్రతిభకు ఉజ్జ్వలమైన నిదర్శనం. ఈ అష్టావధానం మన సజీవసంప్రదాయం. ఆంధ్రప్రతిభకు సంస్కృతికి నిదర్శనంగా ఢిల్లీలో ఈ ప్రక్రియ జరిగితే-అక్కడకూడా శ్రీరాధాకృష్ణయ్య గారు నడుంకట్టియత్నిస్తే - అక్కడకూడ సూత్రధారిగా పాల్గొనాలనీ - అట్టిశుభముహూర్తం రావాలనీ ఆకాంక్ష.

"కవులకంటె తుహినకర్పూరనిభకీర్తి
తెచ్చి రెవరు నీకు తెలుగుతల్లీ!
సాహితీతరంగ సంగీతరసధుని
దేశభాషలందు తెలుగు లెస్స"

అనంతపురవాసులకు నేను చిరపరిచితుడను. ఒక దశాబ్దికాలం ఇచ్చట తెలుగుపండితుడుగా జీవితాన్ని గడిపాను. అప్పుడు రాయలసీమ పండితులతో, రసికులతో, పరిచయం ఏర్పడింది. నా కిచట అనేకులు శిష్యులున్నారు. దీనిని క్షామప్రాంతం అంటారు. ఎన్ని క్షామాలు వచ్చినా ఇచట రసజ్ఞత చావలేదు.

ఉ॥ **"క్షామము దాపురించి పలుసారులు చచ్చెను జంతుసంతతుల్**
వేమరు చచ్చినారు ప్రజ వేనకువేలు చరిత్రచాటునన్
క్షామము లెన్ని వచ్చిన రసజ్ఞతమాత్రము చావలేదు జ్ఞా
నామృత వృష్టికిన్ కొరత నందని రాయలసీమలోపలన్"

(కరతాళధ్వనులు) ఇది నా అనుభవాప్రేడితం. గోదావరీ మండలంలో పుట్టినవాడు రాయలసీమ ఔదార్యాన్ని ప్రశంసించడం ఇంకా బాగుంటుందని ఆనందిస్తున్నాను. మనది గొప్పభాష.

"తరపివెన్నెల ఆణిముత్యాలజిలుగు
పునుగుజవ్వాజి ఆమనిపూలవలపు
మురళిరవళులు కస్తూరిపరిమళములు
కలసి యేర్పడె సుమ్ము మా తెలుగుభాష"

అని మనం చెప్పుకోవడమేకాదు. ఆధునిక తమిళ కవి శ్రీ సుబ్రహ్మణ్యభారతి కల ఇది.

"తరళసింధులహరి తరపివెన్నెలరేయి
పడవమీద తెలుగుపాటపాడి
మరులుగొలుపవలెను మళయాళమదిరాక్షి
కలనుగనెను తమిళకవివరుండు"

అందుచేత తెలుగు 'గొప్ప' అట్టిది. చెప్పవచ్చిందేమంటే - "అష్టదిగ్గజకవుల సింహాసనములు - భువనవిజయంబు నెడదలో నొదవికొనిన - సహృదసుహృజ్జనులకిదె స్వాగతంబు" - సభను ప్రారంభించుటకు మన అదృష్టవశాత్తు సజీవులైన - బ్రదికున్నవారిలో మహామహోపాధ్యాయులు-బహుళాంధ్రోక్తిమయమైన అధునికకవి ప్రపంచనిర్మాతలు - రసజ్ఞుల నుఱ్ఱూత లూగించిన పుంభావసరస్వతి-ముఖ్యంగా ఆచార్యుడు - స్వయంగా అవధానవిద్యలో ఆరితేరినవారు, శ్రీతిరుపతి శాస్త్రిగారి వంశములోని వారు, అవధానిగారు రావడం అనంతపురం అదృష్టం-తెనుగుతల్లి అదృష్టం-చిరంజీవి నాగఫణిశర్మ-ఇక ఆచార్య శ్రీ దివాకర్ల వారిని సభాప్రారంభం చేయాలని ప్రార్థిస్తూ ఆహ్వానిస్తున్నాను.

(శ్రీ ఆచార్య నండూరి రామకృష్ణమాచార్యులవారి ప్రసంగం నుండి)



తేది: 20.04.1986

అవధాని ప్రారంభ ప్రసంగం

ప్రార్థనా శ్లోకగద్యపద్యగేయాలు (ఆశువుగా చెప్పినవి)

శ్లో॥ శ్రీమదోంకారరూపం తం। విద్యావైదుష్యదాయకం।
వందే విఘ్నవినాశార్థం। విఘ్నేశ్వర ముమాసుతమ్॥

శ్లో॥ గ్రీవామధ్యే వసన్ ధీమాన్। కవిత్వం హయరాడివ।
వేగవంతం హితం కర్తుం। హయగ్రీవ ముపాస్మహే॥

శ్లో॥ దేవీం సరస్వతీం వాణీం। విద్యాబుద్ధి ప్రదాయినీ।
ధారాధారణసిద్ధ్యై చ। వందేఽహం శిరసాముదా॥

సభాయై నమః. ఇదం అతీవ ముదావహం భవతి యదత్ర సర్వే పండితాః మహాన్తః పరమబ్రహ్మవిద్వద్వరిష్ఠాః పండితప్రకాండాః కవిశిరోమణయః పృచ్ఛకత్వేన ఆగతా ఇతి-తదహం ధన్యోఽస్మి.

ఈ సభకు చాలా విధాలైన వైశిష్ట్యమున్నది. ఆచార్యులవారు వేంకటవధాని గారు విషయాలు వివరించినారు. నేను చెప్పినా ఇంచుమించు అవే. వారు చెప్పనివి నేనేది చెప్పలేను. ఇది వాసవీకల్యాణ మంటపం. ఆవాసవీమహాదేవి ఆవేశించి సర్వాంగ పూర్ణంగా సర్వశోభనంగా అవధానాన్ని జరిపించాలని నేను ప్రార్థిస్తున్నాను. ఆమె ప్రసన్న. భగవతీకటాక్షం లేకపోతే ఇంతటి సమావేశం ఇచ్చట జరుగనే జరుగదు. ఆమె సంకల్పమే దీనికి ప్రారంభభూమిక.

శ్లో॥ ప్రస న్నేయం దేవీ పరిజనమనః పద్మనిలయా
రసస్నిగ్ధస్వాన్తాః విమలధిషణాః పృచ్ఛకవరాః
కళాలీలాశాలా భవతి చ సభాసభ్యకలితా
గుణై రేతావద్భిః కలితలలితం శర్మసుకృతం
వధానం మే కస్మాత్ భవత్ నశుభం సర్వసుఖదమ్॥ (పంచపాది)

కాబట్టి నేనీ ఆత్మ విశ్వాసంతోనే ఉన్నాను. ఎన్నిఉన్నా తల్లికరుణ అవసరం.

శ్లో॥ శ్రీరమ్యార్ధ సునేత్రపద్మయుగళా చిద్రూపిణీ దేవతా
ధీరస్వాంతుని నన్ కృపాగరిమ సందీపింప దీవింపవే
సారస్ఫార కవిత్వదివ్యఘటనా సంస్తూయమానంబుగా
నీరమ్యంబగు పాదపద్మయుగళిన్ నే గొల్తునే నియ్యెడన్॥

ఈ సభకు ఆభోగమైనటువంటి విషయం పూజ్యపాదులు శ్రీ వేంకటావధాని గారు ఈ సభను ప్రారంభించటం నిజంగా నేనదృష్టవంతుడను. అందులకు మురిసిపోతున్నాను.

తే॥గీ॥ రసవదవధాన సత్కళారాజధాని
యగు దివాకర్ల శ్రీ వేంకటావధాని
నేడు సభ నిట్లు ప్రారంభనిర్మితముగఁ
జేసినారలు వారికి చేయిమోడ్తు

గురువర్యులు సాహిత్యమార్గంలో నన్నుత్తేజితునిజేసి నన్నొక దీపకళికగా అభిమంత్రించిన మహానుభావులు ఆచార్యత్రయం శ్రీ గౌరిపెద్దిరామసుబ్బశర్మ గారు, నరసింహాచార్యులవారు, నండూరి రామకృష్ణమాచార్యుల వారు. వీరికి సవినయంగా అంజలి ఘటిస్తున్నాను.

ఈ సభలో 'గురోరపి గురుః' అని మాకు శ్రీ రామసుబ్బశర్మ గారు గురువైతే వారికి గురు స్థానీయులు శ్రీమత్కుంటిమద్ది శేషశర్మగారీ సభలో ఉండడం నాధన్యత. శ్రీబాలవిశ్వనాథశర్మ గారు - శ్రీశలాకవారు- ఇటువంటి బ్రహ్మవిద్వద్వరేణ్యులుండడం - శ్రీ ముదివర్తి కొండమాచార్యుల వంటి మహాకవులుండటం - ఇంకా పేరుగన్న అవధానులెంతమందో - మిత్రులు - హితులు - అప్తులు - శ్రేయోభిలాషులు - పండితులు - విద్యావంతులు - కవులు - ఇందఱి మధ్య నేనిచట కూర్చవటం - ఇది ఎన్నదగిన అదృష్టంగానే నేననుకుంటున్నాను.

'అవధానమా!' గేయం

అవధానమా!
మదీయవధానమా!
ఆలోచనకు లేని వ్యవధానమా!
అశుకవితా వేశ – అద్భుతవిధానమా
ఆంధ్రభాషాయోష కమరిన నిధానమా॥ ॥అవ॥

ఇది శారదాదేవి కచ్ఛపీనాదమా!
ఇది ఆంధ్రజాతికే అరైనవేదమా!
ఇది నాకెవశమైన అరుదైన నాదమా!
ఇది రసిక జనమనో విహత ప్రమోదమా॥

పండితావళి ప్రశ్న – పదునుగా పండించి
మండితామరసుధాప్రదిమనే నిండించి
పలుకుపలుకును డించి – రసవార్ధిలో ముంచి
నడిపించనా నిన్ను – నవనీత మూర్తిగా

అవధానమా నీకు అనుమానమా!

ఆకాశగంగయే అవతరించి – తరించి
ఆస్వాద్యగళములో నిలువరించి – వరించి
నాదుహృదయవిపంచి–మీట నీవ సవరించి
అని జనుల్ పొంగగా – కవిత ఉప్పొంగగా
నడిపించనా నిన్ను – నవనీతమూర్తిగా

అవధానమా! నీకు – అనుమానమా!

సామాన్యునకు గూడ – సాహిత్య మందించి
సాహిత్యమున నూతనాస్త్రమ్ము సంధించి
శబ్దార్థజలధులకు వారధులు బంధించి
కీర్తి కర్పూరాల దిశలే సుగంధించి
నడిపించనా నిన్ను నవనీతమూర్తిగా

అవధానమా! నీకు – అనుమానమా!

ఆంధ్రభోజునినాటి – ఐశ్వర్యగానమా!
అనాటికథ పాడు – ఐదంయుగీనమా॥ ॥అవధానమా॥

శ్లో॥ సరీనర్తు స్వైరం మయి జనని తే సాంద్రకరుణా
నరీనర్తు ప్రౌఢా వదనకమలే నవ్యకవితా!
చరీచర్తు ప్రజ్ఞా వివిధరసనా వేద్యసుకలా
నరీనర్తు స్నిగ్ధం మమ చ హృదయం త్వత్పదయుగే॥

నిజంగా భగవతీ సంకల్పమే. ఒకే ఒక్కమాట ప్రాసంగికంగా శ్రీ రాధాకృష్ణయ్య గారితో అన్నాను. వారికి నాకు కొద్ది కాలపరిచయమే. ఆయన ఎదుటివాడి అంతరాంతరాల్లో నుంచి పరీక్షించి సాదరంగా సంభావించి మాట్లాడుతారు. ఇది మాటకు సంబంధించింది. ఇక చేతకు సంబంధించి చెప్పపనిలేదు. అది మీకందరకు తెలుసు. ఆయనను గురించి ఒక్కమాట – నేను చాలాసార్లన్నాను. వారితో ఇపుడు సభాముఖంగా అంటున్నాను. వారిని చూస్తే ఒకసన్నివేశం గుర్తుకొస్తుంది. "నరుమాటల్ విని నవ్వుతో ఉభయసేనామధ్య మక్షోణిలో'' – అట్లా ఆయనను చూస్తే అనిపిస్తుంది. ప్రయోజనాపేక్షితంగా అంటున్నానని ఎవరు భావించనక్కరలేదు. అది సిద్ధం. సాధ్యం కాదు కదా! సిద్ధమైన విషయాన్ని గూర్చి మాట్లాడటం లేదు. కాని సత్యదృష్టితో మాట్లాడుతున్నాను.

సీ॥ ఒకరిని నవ్వుతో ఒకరిని మాటతో
లాలించి పాలించి రక్తి పెంచి
ఒకరిని సైగతో ఒకరిని ప్రేమతో
మెప్పించి యొప్పించి మీదుపంచి
ఒకరికి దాసుడై ఒకరికి ఈశుడై
అవతారతత్త్వమ్ము నభినయించి
ఒకరిని బంధించి – ఒకరిని సంధించి
ఒక్కొక్క చోట తా సుక్తి పెంచి

జీవితము నాటకము వేరు కావటంచు
దివ్య శ్రీకృష్ణతత్త్వమ్ము దిగిచినట్టి
ఘనుడు కల్లూరి వంశాబ్ధిఘనవిధుండు
అతని కీవేళ నే నిప్పు డంజలింతు

ఉ ॥ అంజలిపట్టి సత్కవుల నందఱ నొక్కెడ గూర్చినావు ధీ
మంజులవాగ్విలాసులను మ మ్మవధానుల జేసినావు నీ
రంజస యింతయింత యని రమ్యముగా వచియింపనే కళా
మంజులమా! అనంతపుర మండలమా! కొనుమా! నమ స్సిదే॥

శ్లో॥ ఆయం "చైత్రం" మాసః రవిఖరకరోత్తప్తదివసః
ఇదం క్లిష్టం కార్యమ్ దశగుణవధానం హి పృథులమ్॥

ఈ కార్యక్రమంలో అంతర్లీనంగా – అంతశ్చేతంగా మహోదారులు. ఆధ్యులు, పండితులు సహృదయు లెంతోమంది ఉన్నారు. అందుకే ఈపురానికి నమస్కారం చేశాను. నమస్కారం. ఇంక అవధానం ప్రారంభమౌతుంది.

(అవధానానికి కొద్దిరోజుల ముందు శ్రీరాధాకృష్ణయ్యగారికి అవధాని వ్రాసిన లేఖలోని పద్యములు)

1. ఉన్నది దైవరక్ష మది నున్నది పన్నినకార్యదీక్ష, కా
నున్నది సద్వధానము మహోన్నతమానస! మీదుతోడు మా
కున్నది, భారతీచరణయోగరజస్సు శిరస్సు నిండియే
యున్నది – ఇంక కాని దొక టున్నదె? సన్నుతభక్తి కోటికిన్.

2. ధారయు ధారణాపటిమ దారులు చూపుచునుండ మన్ముఖ
ద్వారము ద్వారమందు, నవధానవిధానవధానచాతురీ
శ్రీరమణీవిలాసములు చిందులు వేయును సంశయింపకన్
తోరణఁగట్టుడీ విజయదుందుభి మ్రోగును దేవిసత్కృపన్.



ఇరవై ఒక్క సంవత్సరాల సముదాత్త ప్రస్థానంలో సాహిత్య, సాంస్కృతిక, ధార్మిక, ఆధ్యాత్మిక కార్యక్రమ పరంపరతో పురోగమిస్తున్న 'దర్శనమ్' ఆధ్యాత్మిక వార్తా మాసపత్రిక 22వ సంవత్సరంలో అడుగు పెడుతున్న శుభ సందర్భంలో పరమానందానుభూతిని పొందే లక్షలాదిమందిలో నేనూ ఒకణ్ణి. ఈ ఇరవై ఒక్క యేళ్ళుగా అలుపెరుగని అక్షరయాత్రను సార్థకంగా నిర్వహించింది 'దర్శనమ్'. ఒకవంక ఆధ్యాత్మిక ప్రవచన వైభవాలు, వేరొకవంక అవధాన సభా సంరంభాలు, ఇంకొకవంక గ్రంథావిష్కరణలు, మరొక వంక మహనీయు లకు సమర్పించే గురువందనాలు. ఒకటేమిటి? ఒక ధార్మిక చైతన్య మహాప్రవాహానికి అక్షర దర్పణం 'దర్శనమ్' అంటే ఆ మాట అభిమాన పూరితం కావచ్చునేమో గాని, అతిశయోక్తి మాత్రం కాదు. సనాతన ధర్మాచరణమే జాతి పురోగతికీ సమాజ సంక్షేమానికీ దోహదం అని నమ్మిన 'దర్శనమ్'

ఆ దిశగా తన రెండు దశాబ్దాలకు పైగా ప్రస్థానాన్నీ దీక్షా దక్షతలతో నిర్వహించింది. హైందవ ధర్మాభివృద్ధికి ఆటంకం కలిగించే దుష్ట శక్తులపై యుద్ధ భేరిని మ్రోగిస్తూ, ముందుకు సాగుతున్నది. ఒక వంక నిర్మాణాత్మక కార్యక్రమాలతో పురోగమిస్తూ, మరో వంక అధార్మిక శక్తులపై అలుపెరుగని అక్షర పోరాటం నిర్వహిస్తోంది. వైవిధ్య భరితమైన కార్యక్రమాలతో ప్రజా సమూహంలో ధార్మిక చైతన్యాన్ని మేలు కొలుపుతూ, ఒక సాంస్కృతిక మహా ప్రవాహంలా పరవళ్ళు తొక్కుతూ, దూసుకుపోతున్నది 'దర్శనమ్'.


దర్శనమ్
ఆధ్వర్యంలో
ఆధ్యాత్మిక
మాసపత్రిక
శ్రీ శృంగేరి శారదాపీఠ
గురు శంకరాచార్య
మీవారికి
గురువందనమ్
శృంగేరీ జగద్గురువులకు దర్శనమ్ గురువందనమ్

2024వ సంవత్సరం నవంబరు 12వ తేదీన తెలుగు లలితకళా తోరణం దర్శనమ్ గురువందన వేదికగా అవత రించింది. మైసూరు అవధూత దత్తపీఠం పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ గణపతి సచ్చిదానంద స్వామివారికి దర్శనమ్ సభక్తికంగా సమర్పించిన గురువందనం అంగరంగ వైభవంగా అనుభూతి ప్రదంగా సుసంపన్నమైంది. 'దర్శనమ్' ద్విదశాబ్ది వైభవ సంకేతంగా బృహత్తర ప్రణాళికతో సంకల్పించిన ఈ మహత్తరమైన కార్యక్రమం ఈ "గురు వందనం".

ఆస్తికుల హృదయాలకు ఆనందపు విరిజల్లై, ధార్మిక విశాల గగనంలో రమణీయంగా విరిసిన హరివిల్లై సాగిన ఈ కార్యక్రమం మరపురాని మహోదాత్త సన్నివేశం.

పున్నమి వెన్నెలలో మహారాజ సింహాసనంపై ఆసీనులై శ్రీశ్రీశ్రీ గణపతి సచ్చిదానంద స్వామివారు చిరునవ్వుల సిరివెన్నెల కురిపిస్తూ అశేష ఆస్తికజనులపై తమ దివ్యాశీస్సులను ప్రసాదిస్తూ దర్శన మిచ్చారు. సభలో వేలాదిమంది ధార్మిక ప్రియులు, వేదికపై సాహిత్య, ధార్మిక, ఆధ్యాత్మికవేత్తలు స్వామివారి దర్శనంతో అనుగ్రహ భాషణంతో ఆనంద పరవశులైన ఘట్టం అది.

విపంచి మ్యూజికల్ అకాడమీవారు సమర్పించిన భక్తి సంగీతంతో శుభారంభమైన గురువందన సభ అందరినీ పులకింప చేసింది. విరిజల్లుల జడివానలో పూర్ణకుంభ స్వాగతం స్వీకరిస్తూ స్వామివారు వేదికపైకి నడచివచ్చి, ఆసనం స్వీకరించగానే సభ హర్ష ధ్వానాలతో మారుమ్రోగింది.

ఒకవంక మహిళలు ఇచ్చే మంగళహారతులు, మరోవంక ముక్తకంఠంతో వేదవిదులు చేసే స్వస్తివాచకం సాగుతూ ఉండగా, కాసుల సుమనస్ శర్మ ప్రార్థనాగీతం ఆలపించగా, స్వామివారు దత్తాత్రేయుని సన్నిధిలో జ్యోతి ప్రకాశనం చేసి, అందరి హృదయాలకూ వెలుగును పంచారు.

మడిపల్లి దక్షిణామూర్తి హృద్యమైన వ్యాఖ్యానంతో గురవందనం ఆద్యంతం ఆనందసంధాయకంగా సాగింది. మరు మాముల సోదరులు స్వామివారికి పాదుకాపూజ నిర్వహించగా, మహామహోపాధ్యాయ ఆచార్య దోర్బల ప్రభాకర శర్మ సంస్కృతంలో స్వాగతపత్రం సమర్పించారు. 'దర్శనమ్' సంపాదకులు మరుమాముల వేంకటరమణ శర్మ సభాపరిచయం చేస్తూ, తమ అంతరంగాన్ని ఆవిష్కరించారు. స్వామివారి వైభవంపై రూపకల్పన చేసిన సంక్షిప్త చిత్రం అందరినీ అలరించింది.

మాజీమంత్రి టి.హరీష్ రావు, ఉప్పల్ శాసనసభ్యులు లక్ష్మారెడ్డి స్వామివారికి అందమైన శాలువను భక్తితో సమర్పించారు.










అద్వితీయంగా అప్పాజీవారికి గురువందనమ్... దర్శనమ్ ద్విదశాబ్దిమహోత్సవం










విశ్రాంత ఐఏఎస్ అధికారులు ఎల్.వి సుబ్రహ్మణ్యం, కె.వి రమణాచారి పట్టువస్త్రాలు సమర్పించగా, ఆధ్యాత్మిక శాస్త్రవేత్త వి.ఎస్.ఆర్. మూర్తి, బృహత్ ద్విసహస్రావధాని మాడుగుల నాగఫణిశర్మ పుష్పకిరీటం అలంకరించారు. జ్ఞాపికలతో, తులసీదళ హారాలతో, వివిధ ఆలయాల నుంచి అధికారులూ అర్చకస్వాములూ శేషవస్త్రాలతో స్వామివారిని సత్కరించారు. 'దర్శనమ్' విశిష్ట సంచిక ఆవిష్కరణ, సేవాతత్పరులైన ఎందరో మహనీయులకు సత్కారాలు ఈ వేదికపై సుసంపన్నమయ్యాయి.

'దర్శనమ్' ఈ సంవత్సరంలో మరో మహత్తర కార్యక్రమం నిర్వహించింది. శృంగేరీ పీఠాధిపతులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన కపటయతి గోవిందానంద సరస్వతికి సముచిత సమాధానం చెప్పే సార్థకమైన సభను 'దర్శనమ్' నిర్వహించింది.

2024 సెప్టెంబరు 12వ తేదీన త్యాగరాయ గాన సభలో ఆచార్య మల్లా ప్రగడ శ్రీమన్నారాయణ మూర్తి అధ్యక్షతన జరిగిన ఈ సభలో 'దర్శనమ్' సంపాదకులు ఎం.వి.ఆర్. శర్మ, 'మహామహో పాధ్యాయ' ఆచార్య దోర్బల ప్రభాకర శర్మ, జ్యోతిష విద్వాన్ శంకరమంచి రామకృష్ణ శర్మ, ప్రసిద్ధ ఆధ్యాత్మికవేత్త బాచంపల్లి సంతోష్ కూమార్ శాస్త్రి, బగళాముఖి శక్తిపీఠం వ్యవస్థాపకులు శాస్త్రుల వేంకటేశ్వర శాస్త్రి, త్యాగరాయ గానసభ కార్యదర్శి కళా జనార్దన్, యువప్రతినిధి అమోఘ్ దేశ్‌పతి, ధార్మిక ప్రియులు వామరాజు సత్యమూర్తి, జగదంబా త్రిశక్తిపీఠం వ్యవస్థాపకులు బనారస్ బాబు, విదుషీమణి డా. అనంతలక్ష్మి, వరంగల్ భద్రకాళీ దేవస్థానం ధర్మాధికారి శివశేషు, ప్రసిద్ధ పౌరాణికులు మల్లాది రామనాధశర్మ, పారాయణబృందం పక్షాన శ్రీమతి రమాదేవి, శ్రీమతి పద్మావతి, ఆదిశంకర భక్తసమాజం పక్షాన పశర్లపాటి శ్రీనివాస బంగారయ్య శర్మ, తెలుగు వేదకవి జొన్నవిత్తుల రామలింగేశ్వర రావు ప్రభృతులు ప్రసంగించారు. మహామహోపాధ్యాయ ఆచార్య శలాక రఘునాథశర్మ పంపిన శ్లోకరూప సందేశాన్ని కూడ ఈ సభ అందించింది.

గోవిందానంద సరస్వతి తనను తాను సంస్కరించుకుని, తన తప్పులు దిద్దుకోవాలనీ, తాను చేసిన అనుచిత వ్యాఖ్యలను ఉపసంహరించుకుని శృంగేరీ పీఠాధిపతులకు, ధార్మిక లోకానికీ క్షమాపణ చెప్పాలనీ ఈ సభ హెచ్చరించింది. బర్మత్ పురా బ్రాహ్మణ సమాజం పక్షాన గిరినాథశర్మ అందరికీ ప్రసాదంగా ఉపాహారం అందించారు.

కర్ణాటక, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో దక్షిణామ్నాయ శృంగేరీ శారదా పీఠాధీశ్వరులు శ్రీశ్రీశ్రీ విధుశేఖర



శృంగేరిలో సువర్ణభారతి మహోత్సవాల్లో భాగంగా శృంగేరిలో దర్శనమ్ సభక్తికంగా నిర్వహించిన
శతావధాన శతధృతి బ్రహ్మశ్రీ గన్నవరం లలితాదిత్య సంస్కృతాంధ్ర శతావధానం దృశ్యమాలిక



భారతీస్వామివారి విజయయాత్ర సందర్భంలో 'దర్శనమ్' భాగం పంచు కొన్నది. స్వామివారిని భక్తిప్రపత్తులతో అనుసరిస్తూ, ముఖ్యంగా ఆంధ్ర ప్రదేశ్‌లో ఈ యాత్రా విశేషాలను లోకానికి అందిస్తూ తమవంతు సమర్పణ చేసింది 'దర్శనమ్'.

ఈ యేడాది 'దర్శనమ్' నిర్వహించిన కార్యక్రమాలలో బృహత్తర మైనది 'కాశీ తెలుగు సంగమం'. దేశ ఆధ్యాత్మిక రాజధాని కాశీలో తెలుగు సంగీత, సాహిత్య, సాంస్కృతిక, ధార్మిక, ఆధ్యాత్మిక ప్రముఖులందరినీ సమావేశ పరచిన ఈ అపూర్వ కార్యక్రమం 2025 జూలై 25, 26, 27 తేదీలలో కాశీలోని శృంగేరీ శంకరమఠం వేదికగా సుసంపన్నమైంది.

ప్రధాని ప్రశంస

భారత ప్రధాని మాన్యులు నరేంద్ర మోదీ ఈ కార్యక్రమాన్ని ప్రశంసిస్తూ లిఖితపూర్వక సందేశం పంపించటం ఒక విశేషం. జాతి సమైక్యతకూ సాంస్కృతిక వికాసానికీ ఆధ్యాత్మిక అభ్యుదయానికీ ధార్మిక చైతన్యానికీ ఈ కార్యక్రమం దోహదం చేస్తుందని ప్రధాని తమ లేఖలో అభినందించారు.

శతావధానం

కర్ణాటక, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల నుంచి ప్రముఖ సంస్కృతాంధ్ర సాహితీవేత్తలు, కవి పండితులు, దుబాయ్, అమెరికాల నుంచి వివిధ రంగాల ప్రముఖులు ఈ సమ్మేళనంలో పాల్గొని ఆనందించారు. ఈ సందర్భంగా ప్రధాన కార్యక్రమం – 'త్రిభాషా సహస్రావధాని' శ్రీ వద్దిపర్తి పద్మాకర్ 25వ శతావధానం.

ఈ శతావధాన మహోత్సవంలో దక్షిణామ్నాయ శృంగేరీ శారదాపీఠాధీశ్వరులైన జగద్గురువుల పేరిట విశిష్ట వేదికలు ఏర్పడటం ఆనందదాయకం. శృంగేరీ పీఠానికి 10వ పీఠాధిపతులైన శ్రీశ్రీశ్రీ విద్యాతీర్థ మహాస్వామి, 11వ పీఠాధిపతులైన శ్రీశ్రీశ్రీ భారతీతీర్థ మహాస్వామి, 12వ పీఠాధిపతులైన శ్రీశ్రీశ్రీ విద్యారణ్య



మహాస్వామి, 33వ పీఠాధిపతులైన శ్రీశ్రీశ్రీ సచ్చిదానంద శివాభినవ నృసింహ భారతీ మహాస్వామి, ప్రస్తుత పీఠాధీశ్వరులైన శ్రీశ్రీశ్రీ భారతీతీర్థ మహాసన్నిధానం వారి పేర్లతో ఏర్పాటైన ఈ వేదికలు ఉత్సవ శోభకు ఆధ్యాత్మిక సౌరభాన్ని చేకూర్చాయి.

అవధాన సప్తకం

ఒకవంక శతావధానం నిర్వహిస్తూనే ఇదే వేదికపై విరామ సమయాలలో ఏడు అష్టావధానాలు నిర్వహించి, నిర్విరామ సాహితీ వరివస్య సాగించింది 'దర్శనమ్'. అవధాన విద్యా విశారదులైన సరస్వతీ మూర్తులు శ్రీయుతులు ఆముదాల మురళి, ముద్దు



రాజయ్య, చేపూరి శ్రీరామ్, నారాయణం బాలసుబ్రహ్మణ్యం, ఉప్పలధడియం భరత్ శర్మ, కాటేపల్లి లక్ష్మీ నరసింహ శర్మ, కడిమిళ్ళ వరప్రసాద్‌లు వరుసగా ఈ ఏడు అవధానాలను అపూర్వవిద్యా వైభవంతో నిర్వహించి, అవధాన సప్తకం విజయవంతం చేశారు.

దక్షిణామ్నాయ శృంగేరీ శారదాపీఠాధీశ్వరులైన శ్రీశ్రీశ్రీ భారతీతీర్థ మహాస్వామివారి 75వ జన్మదినోత్సవ సందర్భంగా సంకల్పించిన 'వజ్రోత్సవ భారతి'లో భాగంగా ఈ శతావధానం, అవధాన సప్తకం, కాశీ తెలుగు సంగమం వైభవంగా జరిగాయి. ఈ మహోత్సవాన్ని జగజ్జేగీయమానంగా నిర్వహించి 'అవధాన భారతి'కి హారతిపట్టింది దర్శనమ్.

అతిరథ మహారథులే అతిథులుగా

ముచ్చటగా సాగిన ఈ మూడురోజుల తెలుగు పండుగ మరుమాముల శశిధరశర్మ భక్తి సంగీతంతో శుభారంభమై, గంటి నగేశశర్మ శంఖనాదంతో ముందుకు సాగింది. శృంగేరీపీఠ జగద్గురువులకు 'గురువందనం' చేస్తూ, సభలన్నీ ప్రశాంత సుందరంగా ప్రారంభ మయ్యాయి.

శతావధాన సంచాలకులుగా వ్యవహరించిన 'శతావధాన బాల భాస్కర' ఉప్పలధడియం భరత్ శర్మ ప్రతి సభలోనూ ఆరంభంలో వేదికను పరిచయం చేస్తూ, శృంగేరీపీఠ జగద్గురు వైభవాన్ని కీర్తించారు. ప్రసిద్ధ కవిపండితులు, అవధానులు, సాహితీవేత్తలు పృచ్ఛకులుగా వ్యవహరించి సహకరించారు. పంతుల తపస్వి, దండిభట్ల దత్తాత్రేయశర్మ, హాస్యావధాని కే.ఎల్. కామేశ్వర రావులు అప్రస్తుత ప్రసంగం ఛలోక్తులతో నిర్వహించారు.

ఈ మహోత్సవంలో ముఖ్య అతిథులుగా, విశిష్ట అతిథులుగా, ఆత్మీయ అతిథులుగా ఎందరో ప్రముఖులు పాల్గొని సాహితీ సౌరభాలు వెదజల్లారు. ఉత్తర ప్రదేశ్ మంత్రులు శ్రీయుతులు దయాశంకర్ దయాళు, రవీంద్ర జయస్వాల్, శృంగేరీపీఠ కార్య నిర్వహణాధికారి మురళీ, శ్రీ సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం కులపతి ఆచార్య వెలుదండ నిత్యానందరావు, 'సహస్రావధాన భాస్కర' కోట వేంకట లక్ష్మీ నరసింహం, గురు సహస్రావధాని డా. కడిమిళ్ళ వరప్రసాద్, బెనారస్ హిందూ విశ్వ విద్యాలయ ఆచార్యులు చల్లా శ్రీరామచంద్రమూర్తి, బూదాటి వేంకటేశ్వర్లు, అవధాన వికాస పరిషత్ అధ్యక్షులు మరుమాముల దత్తాత్రేయ శర్మ, భోజన సదుపాయం కల్పించి 'నిరతాన్నదాన విభూషణ' బిరుదు పొందిన వైష్ణవీ ప్రసాద్(కాటరర్స్), రాష్ట్రపతి



పురస్కార గ్రహీత డా. పి.జి.టి.వి. రంగాచార్యులు, కాశీలో శృంగేరీపీఠం నిర్వహిస్తున్న చల్లా అన్నపూర్ణప్రసాద్, చింతామణి గణపతి దేవాలయ నిర్వాహకులు చల్లా సుబ్బారావు, హైదరాబాద్ వాస్తవ్యులు దువ్వాడ శివప్రసాద్, లలిత్ కుమార్, శివశక్తి చానల్ నిర్వహించే కరుణాకర్, చట్లపల్లి కల్యాణ్, కాశీ విశ్వనాథ ఆలయ ప్రధాన అర్చకులు శ్రీకాంత్ మిశ్రా, ఆచార్య దోర్బల ప్రభాకర శర్మ, ఆచార్య చిర్రావూరి సుబ్రహ్మణ్య శర్మ, కాశీ దేవాలయాల ప్రత్యేక ప్రధానాధికారి ఓమేశ్, వారణాసి శాసనసభ్యులు సౌరభ్ శ్రీవత్స, ప్రసిద్ధ ప్రవచనకర్త బాలవ్యాస్, సప్తర్షి హారతి అర్చకులు రామానంద్ దూబే, గీతాప్రెస్ – తెలుగుశాఖ అధ్యక్షులు ఎం.వెంకటరామ శర్మ, పద్మాకర్ గారి అభిమానులు, శిష్యులు– అమెరికా నుంచి శ్రీమతి కృష్ణపద్మ, చిమటా శ్రీనివాస్, దుబాయి నుంచి శిష్టా పవన్ ప్రభృతులు పాల్గొని కాశీ తెలుగు సంగమ జయకేతనం ఎగుర వేశారు.

గ్రంథావిష్కరణ శోభ

ఈ మహోత్సవంలో భాగంగా ఎందరో సాహితీవేత్తల రచనలను శ్రీ పద్మాకర్ ఆవిష్కరించి ఆనందం కలిగించారు. శ్రీమతి దిట్టకవి శ్యామలాదేవి రచన– రాజహంస– నవల, మాచవోలు శ్రీధరశర్మ రచన– శ్రీధర రామాయణం, మామిళ్ళ లోకనాథం రచన– శివ శతక ద్వయం, ఉప్పలధడియం భరత్





శర్మ– 50 అవధానాల సంకలనం– అవధాన బాల భాస్కరం, శ్రీమతి మాతా గంగా భవానీ శాంకరీదేవి రచన– కాశీ యాత్ర... గ్రంథాలు ఈ వేదికపై ఆవిష్కరణ భాగ్యాన్ని పొందగలిగాయి.

'అవధాన గంగాధర'

మూడు రోజుల శతావధానంలో అద్భుతమైన ధారా ధోరణులతో, అసాధారణ ధారణతో, సంస్కృత ఆంధ్ర హిందీ భాషలలో అపార పాండిత్య పటిమతో వద్దిపర్తి పద్మాకర్ అఖండ విజయం సాధించారు. విజయోత్సవ సభలో ప్రముఖుల సమక్షంలో పద్మాకర్‌ను 'అవధాన గంగాధర' బిరుదంతో ఘనంగా సత్కరించింది 'దర్శనమ్'.

ప్రత్యేక ప్రశంస

ప్రవచన సార్వభౌములు చాగంటి కోటేశ్వరరావు ఈ సన్నివేశానికి తమ ఆనందం వ్యక్తం చేస్తూ సందేశం పంపించారు. పద్మాకర్ ప్రతిభా పాండిత్యాలనూ, ప్రవచన ప్రాభవాన్నీ, అవధాన పాటవాన్నీ ప్రశంసిస్తూ, శుభాకాంక్షలు అందించారు.

గురు కటాక్షం

శృంగేరీ పీఠాధీశ్వరులు శ్రీశ్రీశ్రీ విధుశేఖర భారతీస్వామివారు ఈ సందర్భంగా అనుగ్రహభాషణం చేస్తూ, శతావధాని పద్మాకర్‌నూ, మిగిలిన కవి పండితులనూ, చేదోడు వాదోడుగా నిలిచిన వివిధ రంగాల ప్రముఖులనూ ఆశీర్వదించారు.

కాశీ తెలుగు సంగమం అనే ఈ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా అనుభూతిప్రదంగా ప్రణాళికా బద్ధంగా నిర్వహించిన 'దర్శనమ్' సంపాదకులు మరుమాముల వేంకట రమణ శర్మను అందరూ వేనోళ్ళ కీర్తించారు. ఈ కార్యక్రమ విజయం వారి కృషి ఫలితం. ఏది చేపట్టినా అకుంఠిత దీక్షతో అఖండ విజయం సాధించే 'దర్శనమ్' సంపాదకుల బహుముఖ ప్రతిభ ఎంతైనా ప్రశంసనీయం. జగద్గురువుల కటాక్షంతో విజయవంతంగా సాగిన 'కాశీ తెలుగు సంగమం' అందరి హృదయాలలోనూ చెరగని ముద్ర వేసింది.

కృషి, దీక్ష, అంకితభావం, చిత్తశుద్ధి, లక్ష్యశుద్ధి ఉంటే సాధించలేనిది లేదని 'అక్షరాలా' నిరూపిస్తోంది దర్శనమ్. ఆధ్యాత్మిక వార్తా మాసపత్రికను సమున్నత ఆదర్శాలతో నడిపిస్తూనే, మన జాతి సర్వతోముఖాభి వృద్ధికి బంగారు బాటలు వేసే కార్యక్రమాలను సముదాత్త స్థాయిలో నిర్వహించటంలో అఖండ విజయం సాధించింది.

ఆకాశమార్గాన విహరించే ఆదర్శాలను ఆచరణలోకి తీసుకురావటం అసాధ్యం కాదనీ, సంకల్ప బలం ఉన్న చోట జగద్గురువుల ఆశీరమృత వర్షం కురుస్తుందనీ, త్రికరణశుద్ధిగా ధర్మాన్ని నమ్మిన వ్యవస్థకు ఓటమి లేదనీ శత శాత సమగ్రంగా నిరూపించింది 'దర్శనమ్'. నిఖార్పైన ధర్మానికి నిలువెత్తు నిదర్శనంగా నిలిచింది. ఆధ్యాత్మిక భారతికి నిత్యమూ అక్షర హారతిని సమర్పిస్తున్న 'దర్శనమ్' మహోద్యమానికి ఐదు పదిచేస్తూ.


కాశీ తెలుగు సంగమం


కాశీ తెలుగు సంగమం


కాశీ తెలుగు సంగమం


కాశీ తెలుగు సంగమం







బ్రహ్మశ్రీ డా. మాడుగుల నాగఫణిశర్మగారికి

గురుసత్కారం



పల్లకీ సేవ
స్వర్ణకంకణ ప్రదానం
పుష్పాభిషేకం
'ధార్మికవరేణ్య' బిరుదు ప్రదానం
జీవన సాఫల్య పురస్కారం

డిసెంబరు 21 వతేదీ, 2025
ఆదివారం, సా. 5 గం.లకు

వేదిక: రవీంద్రభారతి, భాగ్యనగరం

ఆస్తిక మహాశయులందరికీ సాదర ఆహ్వానం

మరుమాముల వెంకటరమణ శర్మ, సంపాదకులు, దర్శనమ్



బ్రహ్మస్వభవనం ట్రస్టు,వారణాసి

సోనార్‌పురా,క్షీర్‌సాగర్ స్వీట్‌హౌజ్ పక్కన,కేదారఖండం



కాశీలో సదాచారసంపన్నులకు సకల వసతులతో
రూ.ఐదు కోట్ల వ్యయంతో ఐదు అంతస్తుల
ధార్మిక బ్రహ్మస్వ భవనం నిర్మాణం

BRAHMASWA BHAVANAM TRUST VARANASI

SBI

Merchant Name : BRAHMASWA BHAVANAM TRUST

UPI ID : brahmaswabhavanam@sbi

BHIM UPI

G20

ONE EARTH • ONE FAMILY • ONE FUTURE

కాశీలోని కేదారఖండం సోనార్‌పురాలో
శ్రీశ్రీశ్రీ బ్రహ్మానందతీర్థస్వామివారి సంకల్పంతో
ఏర్పాటుచేసిన బ్రహ్మస్వభవనం ట్రస్టులో సదాచారసంపన్నులు,
కాశీలో నిష్ఠగా దీక్షతో వాసంచేసేవారికి శుచిగా అన్నప్రసాదం,
వసతి అందించటం, ధార్మిక సేవాకార్యక్రమాలు నిర్వహించుకోటానికి
తగిన వ్యవస్థను అందించే సమున్నత లక్ష్యంతో బ్రహ్మస్వభవనం ట్రస్టు
ఏర్పాటయింది. ఈ లక్ష్యంతో గత రెండున్నర సంవత్సరాలుగా
తాత్కాలిక భవనంలో లక్ష మందికి మడితో భోజనం,వసతి అందించి
ఎన్నో ధార్మిక కార్యక్రమాలు, సత్కంగాలను నిర్వహించింది.
ప్రస్తుతం ఐదుకోట్ల రూపాయల వ్యయంతో ఐదు అంతస్తుల
ధార్మిక భవనాన్ని నిర్మాణం చేస్తోంది. శృంగేరీ జగద్గురువులు
శ్రీశ్రీశ్రీ విధుశేఖరభారతీస్వామివారు తమ కరకమలములచే
ఈ భవననిర్మాణానికి శిలాన్యాసం చేసి అనుగ్రహించారు.
ఈ మహత్తర కార్యాచరణలో ఆస్తికమహాజనులందరూ భాగస్వాములై
బ్రహ్మస్వ భవనం నిర్మాణానికి తమ శక్తిమేర విరాళాలు అందించి
అన్నపూర్ణా,విశాలాక్షీ సమేత కాశీ విశ్వనాథుని
అనుగ్రహానికి పాత్రులు కాగలరని కోరుతున్నాము.

BRAHMASWA BHAVANAM TRUST
SBI A/C NO 43207617077 SARASWATHI NAGAR BRANCH
IFSC CODE SBIN0021461 SAIDABAD, HYDERABAD
SWIFT CODE SBININBB

వివరాలకు 9441015469, 9866351972, 9440507716, 9440734105 నెంబర్లకు సంప్రదించగలరు

బ్రహ్మస్వభవనం నిర్మాణంలో భాగస్వాములయ్యే వదాన్యులకు సూచనలు... విన్నపం

లక్ష రూపాయలు విరాళం ఇచ్చే
వదాన్యులకు, వారి కుటుంబసభ్యులకు
ప్రతిసంవత్సరం మూడు రోజుల ఉచిత వసతి

ఐదు లక్షల రూపాయల విరాళం ఇచ్చే
వదాన్యులకు, వారి కుటుంబసభ్యులకు
ప్రతిసంవత్సరం 15 రోజుల ఉచిత వసతి

పది లక్షల రూపాయలు విరాళం ఇచ్చే
వదాన్యులకు, వారి కుటుంబసభ్యులకు
ప్రతిసంవత్సరం 30 రోజుల ఉచిత వసతి

ఇరవై ఐదు లక్షల రూపాయలు విరాళం ఇచ్చే
వదాన్యులకు,వారి కుటుంబసభ్యులకు
ప్రతిసంవత్సరం 60 రోజుల ఉచిత వసతి

కోటి రూపాయలు విరాళం ఇచ్చే
వదాన్యులకు,వారి కుటుంబసభ్యులకు
శాశ్వత వసతిగా ఒక గది కేటాయింపు
(ఒక అంతస్తుకు వారిపేర శిలాఫలకం)





రక్షణామ్నాయ శృంగేరీ శ్రీశారదాపీఠం జగద్గురువుల విద్యాశీరస్సుగ్రహంతో



దర్శనమ్ ఆధ్యాత్మిక వార్తామాసపత్రిక నిర్వహణలో

బృహద్ద్విసహస్రావధాని , మహాకవి, పద్మశ్రీ పురస్కృతులు

బ్రహ్మశ్రీ డా. మాడుగుల నాగఫణి శర్మ గారికి

గురుసత్కారమ్

ధార్మిక వరేణ్య బిరుద ప్రదానమ్



వేదిక: రవీంద్ర భారతి, భాగ్యనగరం

డిసెంబరు 21వ తేదీ, 2025, ఆదివారం

తెలుగు వారి అవధానసామ్రాజ్యాన్ని విశ్వవ్యాప్తం చేసిన అవధానసరస్వతీ సముపాసకులు, మృదుమధుర రాగాలాపనతో శ్రోతలను మంత్రముగ్ధులను గావించే కవిశేఖరులు, పుణ్యదంపతులు 'మాడుగుల సుశీలాంబా నాగభూషణుల' గర్భశుక్తిముక్తాఫలము. సకల విద్వద్వంద వందిత పాదపద్ములు. విశ్వభారత కావ్య రచనా 'మహాకవి', పద్మశ్రీ పురస్కృతులు బృహద్ద్విసహస్రావధాని బ్రహ్మశ్రీ మాడుగుల నాగఫణి శర్మ గారికి దర్శనమ్ ఆధ్యాత్మిక వార్తా మాస పత్రిక సభక్తికముగా సమర్పించు గురుసత్కారమ్ - ధార్మిక వరేణ్యబిరుదప్రదానమ్.

అక్షర గురుసత్కృతి

శా. శ్రీమన్మాడుగులాన్వయామరధరిత్రీజప్రసూనా! త్రిలిం
గామర్త్యోక్తి కవిత్వ గావ! మృదు వాగ్వ్యక్తావధానా! ఘనా!
సామత్రుత్యనికూల గీత కవితా సంధాన! చిత్రాధనా!
వ్యోమ ప్రాంగణ లాస్య కీర్తిలలనా! ఓ నాగఫణ్యాహ్వయా!

సీ. అవధానకేళిఁ బద్యము లల్లుటా? కాదు,
శ్రీసరస్వతిని నర్చించుటయియె
భాగవతంబును ప్రవచించుటా? కాదు,
కృష్ణుఁడు మురళి మ్రోగించుటయియె
'విశ్వ'కావ్యమ్మును విరచించుటా? కాదు,
లోక మంగళము వాక్రుచ్చుటయియె
ఆశుగీతమ్ముల నాలపించుట? కాదు,
వని వాణి నుడి వినిపించుటయియె

తే.గీ. పృథు సహస్రావధాన సంహితయె? కాదు,
క్షితి సహస్రవక్త్రుఁడు మోయు కేళి యటియె
ఇట్టి మిము నాగఫణిశర్మ! యెన్నుటన్న
నిత్యగంగాధరున కిడు నీరమటియె.

శా. ఏమా శేషుని గొప్ప? వేయి తలలం దీ యొక్క భూమిన్ గొనన్?
స్థేమమ్మొప్పఁగ వేయి పద్యముల నెంతే సొక్క శీర్షమ్ముసం
దామంత్రించిన మీరు గొప్ప! ద్విసహస్రాఖ్యావధాంబులన్
సామంజస్యవిలాసవైభరుల సాక్షాద్వాణియై చేసిరో!

ఉ. దర్శనమయ్యె మీ బృహదుదార సహస్రవధానరీతి, సం
దర్శనమయ్యె మీదు కవితావనితా ఘనతావిభూతి, యా
దర్శము నయ్యె మీ యశ ఉదంచిత 'సత్కృతి పద్మదీప్తి', మా
'దర్శన వందనమ్ము' గొని ధన్యులఁ జేయుడు మమ్ము ప్రీతిమై.
(సత్కృతి పద్మదీప్తి = పద్మశ్రీ)

బిరుదు పద్యము

ఉ. సద్యముఁ జేసి 'ధర్ముఁ'గ వాచికబాణములన్ ఘటించి, దౌ
ష్ట్యద్యుతులన్ హరించి, విలసన్నిజపద్యము నట్లె భూరి నై
వేద్యము చేసి భారతికి వెల్లడి మాడుగులాన్వయా! ఓ
హృద్యవచస్వి! 'ధార్మిక వరేణ్య' కళా బిరుదమ్ము గాంచుడీ!
(ధర్ముఁ= ధనుస్సు)

మ. జయహో నాగఫణీ! గురూత్తమఘృణీ! సంలబ్ధ భాషామణీ!
జయహో సత్కవిరాజ! సాంబశివ తేజా! వాగ్వధూటీ ప్రజా!
జయహో! పండిత "నాగభూషణ" సుతా! "సౌశీల్య" విద్యా యుతా!
జయహో! దర్శిత "దర్శనో"చిత పదా! సాహిత్యసమ్రాట్పదా!

ఇట్లు

దర్శనమ్ ఆధ్యాత్మిక మాసపత్రిక

సన్మానపత్రరచన: శతావధాని ఉప్పలధడియం భరత్ శర్మ, తిరుపతి


భక్తి TV
భక్తిటీవీ వీక్షణం సకలదేవతా దర్శనం
ALL INDIA
www.youtube.com/@bhakthitv
www.instagram.com/bhakthitv
www.facebook.com/bhakthitv
x.com/BhakthiTVorg
Bhakthi TV
NO. 1
DEVOTIONAL CHANNEL
NCCS22+ RATINGS (2024 WEEK-44)